# Crime News ది క్రైమ్ న్యూస్

తెలుగు దినపత్రిక

శుక్రవారం, నవంబర్ 22, 2024 | సంపుటి - 20 | సంచిక 54 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.



విలేకరులు కావలెను

అనతికాలంలోనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విశేష ప్రజాదరణ పొందుతున్న ది క్రైమ్ న్యూస్ దిన పత్రికకు ఉమ్మడి జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకర్గాల వారిగా ఆర్‌సీ ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఇవ్వబడును

రాజకీయ అవగాహన కలిగిన కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.

వివరాలకు సంప్రదించండి 6305584064


## డిసెంబర్ 9వ తేదీ నుంచి శాసనసభ సమావేశాలు

### పలు బిల్లుల ఆమోదం కోసం ప్రభుత్వం కసరత్తు



హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ సమావేశాలపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. డిసెంబర్ 9వ తేదీ నుంచి శాసనసభ సమావేశాలు ప్రారంభం కానున్నాయని ప్రభుత్వం వెల్లడించింది. 2లో

## మరో వివాదంలో ఆదానీ గ్రూపు

### లంచం ఇవ్వచూపారని అమెరికాలో కేసు

### ఆరోపణలను తోసిపుచ్చిన ఆదానీ గ్రూపు

### భారీగా పడిపోయిన ఆదానీ గ్రూప్ షేర్లు

న్యూయార్క్ : ఆదానీ గ్రూపు మరో వివాదంలో ఇరుక్కుంది. అదికూడా లంచం కేసు కావడం విశేషం. భారత బిలియనీర్, అదానీ గ్రూప్ సంస్థ ఛైర్మన్ గౌతమ్ అదానీపై లంచం కేసు నమోద య్యింది. ఈ మేరకు అమెరికాలో అభియోగాలు నమోదయ్యాయి. ఈ కంపెనీ అధికారులకు లంచాలు ఇవ్వ జూపడమే గాక.. దాని గురించి ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి వారి నుంచి నిధుల సేకర ణకు పాల్పడినట్లు న్యూయార్క్ ఫెడరల్ ప్రాసి క్యూటర్లు ఆరోపించారు. మిగతా 2లో



## మూసీ పునరుజ్జీవం నుంచి వెనక్కి తగ్గం

### ఎన్ని శక్తులు అడ్డుపడినా పూర్తి చేస్తాం

### హైదరాబాద్‌ను ప్రపంచస్థాయికి తీసుకు వెళతాం

### ఎక్స్ వేదికగా స్పష్టం చేసిన సిఎం రేవంత్



హైదరాబాద్ : మూసీ నదిని ప్రక్షాళన చేసి హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తుందని, ఎన్ని శక్తులు అడ్డుపడినా పక్రియ పూర్తి చేసే బాధ్యతను కాంగ్రెస్ ప్రభత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. 'నదుల వెంట నాగరికత వర్ధిల్లాలి..నదులను కబళిస్తే.. మనిషి మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. ప్రజా ఆరోగ్యం పటిష్ఠ ఆర్థికం పర్యావరణ కోణాల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చెందాల్సిన హైదరాబాద్‌కు మూసీ ఒక వరం కావాలి. కానీ, శాపంగా మిగిలిపోకూడదు. మూసీ ప్రక్షాళన చేయాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పం. ఈ తరానికే కాదు.. తరతరాలకు మేలు చేసే నిర్ణయం. ఈ నిర్ణయానికి అండగా నిలవాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ఎక్స్‌లో సీఎం రేవంత్ ఓ పోస్ట్ చేశారు. కాగా.. మూసీ పరీవాహక ప్రాంతం మురికి కూపంగా మారి.. హైదరాబా దీలకు విష వాయువులు అందిస్తుందని, దుర్భరంగా మారిన వారి జీవన విధానం మార్చేందుకు మూసీని ప్రక్షాళన చేసి, పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. 2లో

## ఇది మీ ప్రభుత్వం..

### కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

### గత ప్రభుత్వానిది ఎప్పుడూ గడీల పాలన

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



ప్రజా ప్రభుత్వం ప్రజలతో మమేకం అవుతూ ప్రజల సమస్యలు తెలుసుంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అందుకోసమే ముఖాముఖీ కార్యక్రమంకి వచ్చామని తెలిపారు. ప్రలజావాణితో పాటు.. పార్టీ భావజాలం నమ్మి.. ఓటేసిన ప్రజల అభిప్రాయాలను, ఇబ్బందులను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం తీసుకువచ్చామని చెప్పారు.

హైదరాబాద్ : గత ప్రభుత్వం ఎప్పుడూ గడీల మధ్య ఉండి పాలన చేసిందని విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుందని అన్నారు. విద్య, వైద్యం మీద ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మి స్తోందని చెప్పారు. పెరిగిన ధరలకు అను గుణంగా డైట్ చార్జీలు 40 శాతం పెంచి అందిస్తున్నామని వెల్లడించారు. అనేక పథకాలతో ప్రభుత్వం ముందుకు వెళు తుందని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యో గాలు కల్పించేందుకు ప్రభుత్వం రాగానే ప్రక్షాళన చేసి 50వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు.పదేళ్లలో గ్రూప్ 1 పరీక్షలు సరిగ్గా నిర్వహించాలేక గాలికి వదిలేశారని విమర్శించారు. కుటిల ప్రయత్నాలను తట్టుకొని ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘా లకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ.. ఆ వడ్డీని ప్రభుత్వం కట్టనుందని చెప్పారు. మిగతా 2లో

## తెలంగాణ ఉద్యమంలో దీక్షా దివస్ కీలకం

### 29న రాష్ట్రవ్యాప్తంగా దీక్షాదివస్ నిర్వహణ

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ వెల్లడి



తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర సాధనలో అత్యంత కీలకమైన ఘట్టంగా దీక్ష దివాస్ నిలుస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ నెల 29వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో దీక్ష దివాస్‌ను ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు.

హైదరాబాద్ : కరీంనగర్‌లో జరిగే దీక్షా దివాస్ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొననున్నారు. 2009, నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరా హార దీక్షతో మలి దశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి స్వరాష్ట్ర సాధనకు బలమైన పునాదలు వేసిందని కేటీఆర్ తెలిపారు. దీక్షకు వెళ్లే ముందు తెలంగాణ వచ్చుడో ? కేసీఆర్ సచ్చుడో అనే తెగింపుతో చేపట్టిన ఈ దీక్ష సబ్బండవర్ణాల తెలంగాణ ప్రజలను ఏకం చేసిందని పేర్కొన్నారు. 2లో

## ఆడబిడ్డకో న్యాయం.. ఆదానీకో న్యాయమా

### మోడీని విమర్శిస్తూ... ఎమ్మెల్సీ కవిత సంచలన ట్వీట్

హైదరాబాద్ : అదానీ వ్యవహారంపై బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కవిత సంచలన ట్వీట్ చేశారు. బీజేపీ, ప్రధాని మోదీపై కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. జైలు నుంచి విడుదల అయ్యాక తొలిసారి కవిత రాజకీయ వ్యాఖ్యలు చేశారు. ఎన్నిసార్లు ఎన్ని ఆరోపణలు వచ్చినా ప్రధాని అదానీ వైపేనా..? అని కవిత ప్రశ్నించారు.అఖండ భారతంలో అదానికో న్యాయం.. 2లో



## పోలీస్ ఉద్యోగం అంటే టెస్ట్ క్రికెట్ మ్యాచ్ లాంటిది

### పోలీసులు తాగుడుకు దూరంగా ఉండండి

### లంచాలకు మరిగితే అంతే సంగతులు

### ఎప్పుడూ ఫిట్‌గా ఉండేలా చూసుకోవాలి

### పోలీసులకు కీలక సూచనలు చేసిన కమిషనర్ సివి ఆనంద్




హైదరాబాద్ : పోలీసులు తాగుడుకు దూరంగా ఉండాలని సీపీ సీవీ ఆనంద్ విజ్ఞప్తి చేశారు. యువ పోలీసులు ఫిజికల్ ఫిట్‌నెస్‌గా ఉండాలని.. దేనికి ఏ వ్యసనానికి కూడా లొంగకూడదని.. బానిస కాకూడదని తెలిపారు. 'నా 33 ఏళ్ల పోలీస్ సర్వీస్‌లో 75 కేజీల మధ్యలో ఉన్నాను. నేను చాలా ఫిట్‌గా ఉన్నాను. 30 ఏళ్ల క్రితం నా ఐపీఎస్ పాసింగ్ అవుట్ పరేడ్‌లో వేసుకున్న పోలీస్ డ్రెస్ ఇప్పుడు కూడా వేసుకోగలను. మీరు శిక్షణ పొందిన పేట్లబురుజు ఆర్మ్ రిజర్వ్ ఇన్చార్జ్ డీసీపీ దక్షిణామూర్తిని చూడండి ఎంత ఫిట్‌గా ఉన్నారో. ఫిట్‌గా ఉన్న వారిని ఆదర్శంగా తీసుకోండి అని సూచించారు.. మిగతా 2లో

## ఆదానీని తక్షణమే అరెస్ట్ చేయాలి

### సెబీ చీఫ్ మాధభి పురీ బచ్‌పైనా విచారణ జరిపించాలి

### ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్



న్యూఢిల్లీ : లంచం ఆరోపణలపై అమెరికాలో కేసు నమోదైన అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీని తక్షణమే అరెస్ట్ చేయాలని కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. సెబీ చీఫ్ మాధభి పురీ బచ్‌పైనా విచారణ జరిపించాలన్నారు.

## రేవంత్ రెడ్డివి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు

### గుంట భూమిని కబ్జా చేసినట్లు రుజువు చేయగలవా

### కబ్జాల చరిత్ర మీదే అంటూ హరీష్ రావు ఘాటు విమర్శలు



సంగారెడ్డి : బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు సీఎం రేవంత్ రెడ్డితెరలేపుతున్నాడని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. భూ కబ్జాలకు పాల్పడుతున్నాడని సీఎం చేసిన తప్పుడు ఆరోపణలపై ఘాటుగా స్పందించారు.గురువారం అందోల్ మండలం మాసాన్‌పల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంగనాయక సాగర్ దగ్గర ఇరిగేషన్ భూములను కబ్జా చేశానని నాపై రేవంత్ రెడ్డి తప్పుడు ఆరోపణ చేశాడు.పచ్చకామెర్ల రోగికి లోకమంతా పచ్చగా కనిపిస్తుంది అన్నట్లు కబ్జాలు చేసే చరిత్ర నీదని ధ్వజమెత్తారు. రైతుల పట్టా భూము లను ధరణి ద్వారా13 ఎకరాలు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు వివరించారు. ఒక గుంట కానీ, ఒక ఎకరా కానీ ఇరిగేషన్ భూమి కానీ, ప్రభుత్వ భూమి కానీ తీసుకున్నట్టు 2లో

# డిసెంబర్ 9వ తేదీ నుంచి శాసనసభ సమావేశాలు

సమావేశాల్లో పలు కీలక చట్టాల ఆమోదానికి రేవంత్ సర్కారు సన్నద్ధం చేస్తోంది. ఆర్ఓఆర్ చట్టాన్ని ఆమోదించాలని చూస్తోంది. రైతు, కులగణన సర్వేపై కూడా సమావేశాల్లో చర్చించే అవకాశం కనిపిస్తోంది. అసెంబ్లీ సమావేశాలతో పాటు మంత్రివర్గ విస్తరణ మీద కూడా ప్రభుత్వం ఫోకస్ పెట్టిందని తెలుస్తోంది. డిసెంబర్ 7వ తేదీతో రేవంత్ సర్కార్ ఏడాది కాలం పూర్తి చేసుకోనుంది. దీంతో మంత్రివర్గ విస్తరణ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిసింది. అయితే మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల తర్వాతే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని వినిపిస్తోంది. కానీ ఆలోపే మంత్రివర్గాన్ని విస్తరించేందుకు కసరత్తు జరుగుతోందని కూడా సమాచారం అందుతోంది. మరోవైపు పంచాయతీ ఎన్నికలపై కూడా ప్రభుత్వం కసరత్తు చేస్తోందని తెలుస్తోంది. త్వరలో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. పంచాయతీ ఎన్నికలకు ముందే ఆసరా పెన్షన్, రైతు భరోసా పథకం కింద ఇచ్చే మొత్తాన్ని పెంచేందుకు రేవంత్ సర్కారు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఎలక్షన్స్‌కు ముందు పెన్షన్, రైతు భరోసాను పెంచితే ప్రభుత్వానికి మంచి పేరుతో పాటు పార్టీకి మైలేజీ వస్తుందని భావిస్తున్నారట. అసెంబ్లీ సమావేశాలు, పంచాయతీ ఎన్నికల మీద ఫోకస్ పెట్టిన సీఎం రేవంత్.. అందుకు అనుగుణంగా కులగణను చేపట్టారు. మరోవైపు కొండపోచమ్మ సాగర్ దగ్గరలోని మాజీ మంత్రి హరీష్ రావు ఫామ్‌హౌస్‌పై విచారణ జరిపించాలని నిర్ణయించారు. గత పదేళ్లలో కెసిఆర్ ప్రభుత్వం చేసిన అవినీతికి సంబంధించి అసెంబ్లీలో వాడీవేడీ చర్చకు ప్రభుత్వం సిద్దం అవుతున్నట్లు తెలుస్తోంది.

# ఆదానీని తక్షణమే అరెస్ట్ చేయాలి

ఈ మేరకు గురువారం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈసందర్భంగా ప్రధాని మోదీపై మరోసారి విమర్శలు ఎక్కుపెట్టారు. అమెరికా, భారత చట్టాలను అదానీ ఉల్లంఘించారనే విషయంపై ఇప్పుడు స్పష్టత వచ్చిందని రాహుల్ గాంధీ అన్నారు. మోదీ, అదానీల బంధం భారత్‌లో ఉన్నంత వరకే సురక్షితమన్నారు. తాజా ఆరోపణలపై తక్షణమే జేపీసీతో విచారణ జరిపించాలన్నారు. శీతకాల సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతామన్నారు. తన అవినీతి ద్వారా దేశ ఆస్తులన్నీ అదానీ కొల్లగొట్టారని ఆరోపించారు. ఆయనను వెంటనే అరెస్ట్ చేసి విచారిస్తే విషయాలన్నీ బయట పడతాయని అన్నారు. ఆయనను రక్షిస్తున్న సెబీ చీఫ్‌ను ఆ పదవి నుంచి తొలగించి ఆమె పైనా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. లంచం ఆరోపణలు ఎదుర్కొంటున్న రాష్ట్రాల్లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా సంబంధం లేకుండా విచారణ జరిపించాలని రాహుల్ గాంధీ కోరారు. 'అదానీ అరెస్టు కాదని, ఆయనపై విచారణ జరగదని నేను గ్యారంటీ ఇస్తాను. ఎందుకంటే ఆయన్ను మోదీ కాపాడుతున్నారు' అని రాహుల్ గాంధీ ఆరోపించారు.

# 25న బిఆర్ఎస్ గిరిజన రైతు ధర్నా

## అనుమతించిన రాష్ట్ర హైకోర్టు

హైదరాబాద్ : మానుకోటలో నిర్వహించ తలపెట్టిన బీఆర్ఎస్ గిరిజన రైతు ధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నెల 25వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ధర్నా చేసుకునేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. వెయ్యి మంది రైతులతో ధర్నాకు అనుమతి లభించింది. అయితే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గిరిజన రైతు ధర్నా వాస్తవానికి గురువారం చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. కానీ పోలీసులు అనుమతించలేదు. దీంతో గిరిజన రైతు ధర్నాకు అనుమతి ఇవ్వాలని బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించింది. ధర్నాకు అనుమతి ఇవ్వకపోగా.. మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో అన్ని వీధుల్లో జిల్లా ఎస్పీ సుదీర్ రామనాథ్ కేకన్ ఆధ్వర్యంలో పోలీసుల బలగాలు కవాతు నిర్వహించాయి. ప్రజా పాలనలో కనీసం ధర్నా చేయడానికి కూడా అనుమతించని ప్రభుత్వ తీరుపై బిఆర్ఎస్ భగ్గుమన్నది. ఇలాంటి ధోరణులు ప్రజాస్వామ్యానికి మంచివి కాదని ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో ధర్నా కోసం హైకోర్టును బిఆర్ఎస్ ఆశ్రయించింది.

# హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము..

## స్వాగతం పలికిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు

హైదరాబాద్ : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండు రోజుల పర్యటన నిమిత్తం హైదరాబాద్ కు చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో రాష్ట్రపతి బేగంపేట విమానాశ్రయానికి వస్తున్న సందర్భంగా ముందుగానే.. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి సీతక్క పలువురు విమానాశ్రయానికి చేరుకున్నారు. ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో రాష్ట్రపతి రాగానే.. గవర్నర్, సీఎం రేవంత్ రెడ్డి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్రపతికి పుష్పగుచ్చాన్ని అందించి, పలువురు అధికారులు కూడా స్వాగతం పలికారు. అనంతరం ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే కోటి దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్రపతి కాన్వాయ్ బయలుదేరి వెళ్ళింది. రాష్ట్రపతి కాన్వాయ్ ప్రయాణించే మార్గాల్లో, పోలీసులు అడుగడుగునా నిఘా ఉంచారు. రెండు రోజుల పాటు రాష్ట్రపతి పర్యటన సాగుతున్న సందర్భంగా, హైదరాబాద్ పోలీసులు పలు ప్రాంతాలలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. శుక్రవారం మాదాపూర్ శిల్పకళా వేదికగా నిర్వహించే లోక్ మంతన్ కార్యక్రమంలో రాష్ట్రపతి పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో సుమారు 120 దేశాలకు చెందిన 1500 మంది ప్రతినిధులు పాల్గొంటారని సమాచారం. రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము పర్యటన సందర్భంగా పోలీసులు హైదరాబాద్ లో భారీ బందోబస్తు చేపట్టారు.

# చట్టాలకు లోబడే నడుచుకుంటాం..

## ఆరోపణలపై అదానీ గ్రూప్ వివరణ

న్యూఢిల్లీ : సోలార్ పవర్ కాంట్రాక్టుల కోసం లంచం ఇవ్వడానికి చూశారంటూ అమెరికా ప్రాసిక్యూటర్స్ చేసిన ఆరోపణలను అదానీ గ్రూప్స్ ఖండించింది. ఆ ఆరోపణలు నిరాధారమైనవని అభిప్రాయపడింది. చట్టాలకు లోబడే తమ గ్రూప్ నడుచుకుంటుందని పేర్కొంది. న్యాయపరంగా ముందుకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్టు ప్రకటించింది. దోషులుగా తేలే వరకు నిర్ధోషులుగానే భావించాల్సి ఉంటుందని పేర్కొంది. పాలనా వ్యవహారాల్లో, పారదర్శకత విషయంలో అదానీ గ్రూప్స్ ఎప్పుడూ అత్యున్నత ప్రమాణాలను పాటిస్తోందని తెలిపారు. తాము కార్యకలాపాలు నిర్వహించే ప్రతిచోటా దీనిని పాటిస్తామని పేర్కొన్నారు. చట్టాలకు లోబడి వ్యవహరిస్తూ వాటిని గౌరవిస్తామని, పెట్టుబడిదారులు, వాటాదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. ఇదిలా ఉంటే సోలార్ పవర్ ప్రాజెక్టులు దక్కించుకోవడంలో భాగంగా అదానీ గ్రూప్ రూ.2.100 కోట్లు లంచం ఇవ్వాలనుకున్నారని, దీని గురించి తప్పుడు సమాచారం ఇచ్చారని అమెరికా ప్రాసిక్యూటర్స్ ఆరోపణలు చేశారు. దీంతో గౌతమ్ అదానీ సహా మరో ఏడుగురిపై కేసులు నమోదయ్యాయని అమెరికా అధికారులు పేర్కొన్నారు. ఈ దెబ్బతో అదానీ స్టాక్స్ భారీగా పతనం అయ్యాయి. రాజకీయాల్లోనూ ఈ వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. అదానీ గ్రూప్స్ కంపెనీలతో ఒప్పందం చేసుకున్న ప్రభుత్వాలపై విమర్శలు వస్తున్నాయి.

# మూసీ పునరుజ్జీవం నుంచివెనక్కి తగ్గం

మూసీ వెంట నరకం అనుభవిస్తోన్న పేదవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. రాబోయే రోజుల్లో యాదవులకు అత్యధికంగా సీట్లు ఇస్తామని, కార్పొరేటర్లు, ఎమ్మెల్యే, ఎంపీ, ప్రజాప్రతినిధులుగా అవకాశాలు పెంచి నాయకులుగా తీర్చిదిద్దే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును అడ్డుకోవాలని చూసేవారు కుక్కచావు చస్తారని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. బుల్డోజర్లు ఎక్కించి అయినా ప్రాజెక్టును చేపట్టి తీరతామని ప్రకటించారు. మూసీ కాలుష్యం వల్ల ఆ నది పరీవాహక ప్రాంత ప్రజలు అణుబాంబుతో కలిగే ప్రమాదం కంటే ఎక్కువ దుష్పరిణామాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. వరంగా ఉండాల్సిన మూసీ.. శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ పునరుజ్జీవంతోనే వారికి ఆ సమస్య నుంచి విముక్తి కలుగుతుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ గంగా, సబర్మతి నదులను రూ.40 వేల కోట్లతో సుందరీకరణ చేసుకుంటే, తాను తెలంగాణ ముఖ్యమంత్రిగా మూసీ పునరుజ్జీవం చేయొద్దా? అని ప్రశ్నించారు. ప్రధాని చేసిన పనిని మెచ్చుకుంటూ.. మూసీ ప్రక్షాళనపై నకిలీ బీజేపీ నేతలు అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. కమిషన్ల కోసమే మూసీ ప్రాజెక్టు చేపట్టానని బీఆర్ఎస్ అంటోందని, ఈ మూసీ ప్రక్షాళన చేయకపోతే తన జన్మ దండగ అని భావోద్వేగానికి లోనయ్యారు. 'రూ.1.50 లక్షల కోట్లతో మూసీ ప్రక్షాళన చేపట్టి.. రూ.25 వేల కోట్లు దోచుకునే ప్రయత్నం చేస్తున్నామంటున్నారని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మరో వివాదంలో ఆదానీ గ్రూపు

దీంతో గౌతమ్ అదానీ, ఆయన బంధువు సాగర్ అదానీ సహా మరో ఏడుగురిపై కేసులు నమోదు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.అదానీ, దాని అనుబంధ సంస్థలు 20 ఏళ్లలో 2 బిలియన్ డాలర్ల లాభం పొందగల సౌరశక్తి సరఫరా ఒప్పందాలను పొందేందుకు భారత ప్రభుత్వ అధికారులకు సుమారు 265 మిలియన్ డాలర్లు లంచాలు ఆఫర్ చేసినట్లు ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. అనంతరం అమెరికా, అంతర్జాతీయ మదుపర్లకు తప్పుడు సమాచారం తెలియజేసి నిధులు సమీకరించేందుకు కంపెనీ ప్రయత్నించినట్లు పేర్కొంది. అదానీ గ్రీన్ ఎనర్జీలో అక్రమ మార్గాల ద్వారా.. ఆ కంపెనీ రుణ దాతలు, పెట్టుబడిదారుల నుంచి 3 బిలియన్ డాలర్లకు పైగా రుణాలు, బాండ్లను సేకరించిందని ఆరోపిస్తూ న్యూయార్క్ ప్రాసిక్యూటర్లు అభియోగాలు మోపారు. ఇదే సమయంలో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ మరో సివిల్ కేసు నమోదు చేసింది. యూఎస్ సెక్యూరిటీ చట్టాలను ఉల్లంఘించి అదానీ గ్రీన్ ఎనర్జీ అమెరికా ఇన్వెస్టర్ల నుంచి 175 మిలియన్ డాలర్లకు పైగా సమీకరించిందని అందులో ఆరోపించింది. దీనిపై దర్యాప్తు జరిపి జరిమానాతో పాటు కంపెనీపై ఆంక్షలు విధించాలని రెగ్యులేటర్ కోరింది. అయితే తమపై వచ్చిన ఆరోపణలపై అదానీ గ్రూప్ స్పందించింది. సోలార్ పవర్ కాంట్రాక్టులు దక్కించుకోవడానికి లంచం ఇవ్వజూపారంటూ వచ్చిన అభియోగాలను తోసిపుచ్చింది. అదానీ గ్రూపుపై అమెరికా ప్రాసిక్యూటర్లు చేస్తున్న ఆరోపణలు నిరాధారమని కొట్టి పారేసింది. చట్టాలకు లోబడి తమ గ్రూపు నడుచుకుంటోందని వివరణ ఇచ్చింది. న్యాయపరంగా ముందుకెళ్లే అంశాన్ని పరిశీలిస్తున్నా మని పేర్కొంది. సోలార్ పవర్ ప్రాజెక్టులు దక్కించుకోవడంలో భాగంగా అదానీ గ్రూపు రూ.2,100 కోట్లు భారత అధికారులకు లంచం ఇవ్వజూపిందన్న ఆరోపణలతో పాటు, దాని గురించి ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చారంటూ అమెరికాలో అభియోగాలు నమోదయ్యాయి. గౌతమ్ అదానీ సహా మరో ఏడుగురిపై కేసులు నమోదైనట్లు అక్కడి అధికారులు పేర్కొన్నారు. ఈనేపథ్యంలో అదానీ గ్రూపు స్టాక్స్ భారీగా పడ్డాయి. ఈ వ్యవహారం రాజకీయంగానూ దుమారం రేపింది. దీంతో కాంగ్రెస్, భాజపాల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. అదానీ గ్రూపుపై పెద్దఎత్తున ఆరోపణలు రావడంపై ఆ గ్రూపు స్పందించింది. అవి కేవలం నేరారోపణలు మాత్రమేనని అదానీ గ్రూపు ప్రతినిధి పేర్కొన్నారు. దోషులుగా రుజువయ్యే వరకు నిందితులను నిర్దోషులుగానే భావించాల్సి ఉంటుందన్నారు. పాలనా వ్యవహారాల్లో, పారదర్శకత విషయంలో అదానీ గ్రూపు ఎప్పుడూ అత్యున్నత ప్రమాణాలు పాటిస్తుందన్నారు. తాము కార్యకలాపాలు నిర్వహించే ప్రతిచోటా వీటిని పాటిస్తూ వస్తున్నామన్నారు. చట్టాలను గౌరవిస్తూ, వాటికి లోబడి నడుచుకుంటున్నందున వాటాదారులు, భాగస్వాములు, ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అదానీ గ్రూపు ఓ ప్రకటనలో పేర్కొంది.

# రేవంత్ రెడ్డివి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు

నా చరిత్రలో లేదని స్పష్టం చేశారు. ఏ భూమిని అయితే నేను రిజిస్ట్రేషన్ చేసుకున్నానో ఆ భూమిలోనే ఉన్నాను. నువ్వు ఎప్పుడు వస్తావో చెప్పు రేవంత్ రెడ్డి.. నీ సమక్షంలోనే సర్వే చేద్దాం. నువ్వు ఎన్ని బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేసినా భయపడేది లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున రైతుల పక్షాన నిన్ను ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రేవంత్ రెడ్డి రైతులకు తొమ్మిది హామీలను అమలు చేస్తామని ప్రకటించారు. ఇందులో ఏ ఒక్క హామీనైనా నెరవేర్చగలిగాడా అని ప్రశ్నించారు. ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం వడ్ల కొనుగోళ్లలో సైతం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రైతులకు మద్దతు ధర కల్పించడంలో, పెట్టుబడి సాయం అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందన్నారు. రాష్ట్రంలో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మరోపక్క సివిల్ సప్లై కమిషనర్ 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొంటామని ప్రకటించారు. దీని ఆంతర్యమేమిటని నిలదీశారు. మధ్యలో 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఎక్కడికి పోయిందో చెప్పాలన్నారు. రైతులు పండించిన ధాన్యంలో సగం దళారుల పాలయింది. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు..దళిత, గిరిజన, అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని చెప్పి ఆ భూములను రాష్ట్ర ప్రభుత్వం కొల్లగొడుతున్నది. కంపెనీ నిర్మాణాల కోసం ఆ భూములను తన ఆప్తులకు కట్టబెట్టే ప్రయత్నం సీఎం చేస్తున్నాడు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న కేటీఆర్ పై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని విమర్శించారు.

# పోలీస్ ఉద్యోగం అంటే టెస్ట్ క్రికెట్ మ్యాచ్ లాంటిది

పోలీసుల జీతాల విషయంలో ప్రభుత్వం ఎక్కువగా పెంచదు. పోలీసులు అవినీతికి పాల్పడకూడదు. ఐపీఎస్ లాంటి ఉద్యోగంలో కూడా జీతాలు అంతంత మాత్రమే. పోలీస్ శాఖలో మెల్లమెల్లగా జీతాలు పెరుగుతూనే ఉంటాయి. పోలీస్ ఉద్యోగం అంటే టెస్ట్ క్రికెట్ మ్యాచ్ లాంటిది. ఒక పరిస్థితిలో నేను కూడా రాజీనామా చేసి వెళ్ళలనుకున్నా. శిక్షణ తీసుకున్నవారు మీ సేవల ద్వారా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురండి' అంటూ సీపీ ఆనంద్ పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 8,047 మంది పోలీస్ కానిస్టేబుల్స్ శిక్షణ పొందారని.. ఇందులో 4,100 సివిల్, 3,685 మంది ఏఆర్ 2,028 కమ్యూనికేషన్స్, 18 మంది పోలీస్ ట్రాన్స్ పోర్ట్ ఉన్నారని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఇందులో నుంచి హైదరాబాద్ పోలీస్ శాఖకు 1,128 మందిని ట్రైనింగ్ కోసం కేటాయించినట్లు చెప్పారు. ఇప్పుడు 747 మంది దీక్షత్ పాసింగ్ అవుట్ పరేడ్ చేశారన్నారు. 3,081 మంది మహిళల కానిస్టేబుల్స్ పోలీస్ శిక్షణ పొందారన్నారు. 1992లో తాను ఐపీఎస్ శిక్షణ పొందాను పాసింగ్ అవుట్ పరేడ్ జరిగింది. అప్పుడు 80 మంది ట్రైనీ ఐపీఎస్‌లు పాల్గొన్నాం. వర్షం పడుతున్నా పరేడ్ పూర్తి చేశాం' అంటూ ఆనాటి విషయాలను గుర్తుచేశారు సీపీ. శిక్షణ పొంది పోలీస్ శాఖలో 35 ఏళ్లు గడపబోతున్నారని... శిక్షణ పొందిన వారు అకుంటిత దీక్షతో పని చేయాలని సూచించారు. పోలీసులు రాజ్యాంగానికి విధేయత చూపాలన్నారు. పోలీసులు నిజాయితీగా, న్యాయంగా పనిచేయాలని తెలిపారు. ప్రజల మాన, ప్రాణాలు కాపాడడంలో కర్తవ్యం నెరవేర్చాలని స్పష్టం చేశారు. పోలీస్ డ్యూటీ అంటే ఒత్తిడితో కూడుకున్నదని ఆయన తెలిపారు. అలాగే పోలీసులకు సీపీ ముఖ్య సూచన చేశారు. కాగా.. తెలంగాణా పోలీస్ అకాడమీలో కానిస్టేబుల్స్ నాలుగవ పాసింగ్ ఔట్ పరేడ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీజీపీ జితేందర్, పోలీసులు ఉన్నతాధికారులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏఆర్, సివిల్, ఎస్ఏఆర్‌సీపీఎల్, ఐటీ, సీఏఎన్‌పీటీఓ విభాగాలకు చెందిన 8,047 మంది స్టైపెండరీ ట్రైనీ కానిస్టేబుల్స్ శిక్షణ విజయవంతమైంది. ఫిబ్రవరి21, 2024లో స్టైపెండరీ ట్రైనీ కానిస్టేబుల్స్ శిక్షణ మొదలైంది. రాష్ట్రంలో మొత్తం 19 ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్‌లో శిక్షణ జరిగింది. కానిస్టేబుల్ శిక్షణ పొందిన వారిలో 5709 పురుషులు, 2338 మహిళ అభ్యర్థులు ఉన్నారు. ట్రైనీ కానిస్టేబుల్స్‌కు సమగ్రంగా అన్ని అంశాలపై శిక్షణ పూర్తి అయ్యింది. సివిల్, క్రిమినల్, సైబర్ కేసులు, ఎన్‌డీపీఎస్ యాక్ట్, క్రైమ్, సెల్ఫ్ డిఫెన్స్ ఇలా చాలా అంశాలపై ట్రైనింగ్ జరిగింది. కానిస్టేబుల్స్‌లో గ్రాడ్యుయేషన్ 5470 , పోస్ట్ గ్రాడ్యుయేషన్ 1361 చదివిన వారు ఉన్నారు. ఇందులో టెక్నికల్1755, నాన్ టెక్నికల్ 5505, లా పూర్తి చేసుకున్న వారు 15 మంది ఉన్నారు. నేడు పాసింగ్ ఔట్ పరేడ్ తరువాత తెలంగాణ పౌరుల సేవలో 8,047 మంది కానిస్టేబుల్స్ పాల్గొననున్నారు.

# మూడో ప్రపంచ యుద్ధం తప్పదా..?

## పలు దేశాల మధ్య రోజురోజుకూ పెరుగుతున్న ఉద్రిక్తతలు

న్యూఢిల్లీ : పలు దేశాల మధ్య నెలకొన్న వివాదాల నేపథ్యంలో యుద్ధ మేఘాలు బలంగా కమ్ముకున్నాయి. ఇప్పటికే /ఉక్రెయిన్ %-% రష్యా, ఇజ్రాయెల్- ఇరాన్ దేశాల మధ్య యుద్ధం కొనసాగుతున్నది. రెండు వైపులా ప్రాణ, ఆస్తి నష్టం విపరీతంగా జరిగింది. అయినా ఆయా దేశాలు వెనక్కి తగ్గడం లేదు. ఏ క్షణాన ఏ బాంబు వచ్చి తమపై పడుతుందోనని ఆయా దేశాల్లో సామాన్యులు భిక్కు భిక్కుమంటూ గడపాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రజల కష్టాలు మాములుగా లేవు. పిల్లలు, పెద్దలు, మహిళలు ఇలా మరణాల రేటు విపరీతంగా ఉంది. యుద్ధోన్మాదం కారణంగా ఆయా దేశాల్లో ఆహార నిల్వలు భారీగా తగ్గిపోయాయి. ఇక అగ్రదేశాలు కూడా ఇరువర్గాల పక్షాన నిలబడ్డాయి. రష్యాలి- ఉక్రెయిన్ మధ్య యుద్ధం ప్రారంభమై ఇప్పటికే ఏడాది దాటింది. చిన్న దేశమైన ఉక్రెయిన్ ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. తాజాగా అమెరికా అందించిన మిస్సైళ్లను రష్యా పై ప్రయోగించింది. దీంతో రష్యాకు కలుక్కుమంది. వెంటనే తమ అణు విధానాన్ని మార్చుకుంటున్నట్లు ప్రకటించింది. దీంతో అప్రమత్తమైన అమెరికా హెచ్చరికలు జారీ చేసింది. అమెరికా గనుక రంగంలోకి దిగితే ఇక నాటో దేశాల దళాలు కూడా ఈ యుద్ధంలో పాల్గొనే అవకాశం ఉంది. రష్యాకు గట్టి బుద్ధి చెప్పాలని అమెరికా కూడా భావిస్తున్నట్లు కనిపిస్తున్నది. ఇక హమాస్, ఇరాన్, ఇజ్రాయెల్ ల మధ్య ఉద్రిక్తతలు ఇప్పట్లో తగ్గేలా లేవు. ఇజ్రాయెల్ వరుస దాడులతో ఇరాన్ లో విధ్వంసం కొనసాగుతున్నది. ఇప్పటికే హమాస్ నేతలను మట్టుబెట్టిన ఇజ్రాయెల్ ఇక ఇరాన్ కు గట్టి బుద్ధి చెప్పాలని భావిస్తున్నది. ఇజ్రాయెల్ దళాల దూకుడుకు ఇరాన్ అడ్డుకట్ట వేయలేకపోతున్నదనే వార్తలు బయటకు వస్తున్నాయి. ఏ క్షణమైన ఈ యుద్ధం మరింత పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తున్నది. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకోవడమే దీనికి కారణంగా కనిపిస్తున్నది.మరోవైపు ప్రపంచంలోని పలు దేశాల్లో పరిస్థితులు కూడా ఇలాగే ఉన్నాయి. ఇక ఇండియా విషయానికి వస్తే శత్రువు చుట్టు పక్కలా పాగా వేసేందుకు ప్రణాళిక లు వేస్తున్నాడు. ఇప్పటికే పలు మార్లు కవ్వింపు చర్యలకు దిగాడు. అటు పాకిస్థాన్‌తో కలిసి కుట్రలు చేస్తున్నట్టు సమాచారమందుతున్నది. అటు తైవాన్ పై దురాక్రమణకు సిద్ధమవుతున్నట్లుగా నే చైనా దళాలు పలు చర్యలు చేపట్టారు. మిలటరీ ఆపరేషన్లు, వైమానిక కవాతులు ఇటీవల నిర్వహించారు. భారత్ చుట్టూ ఉన్న సముద్ర జలాలతో పాటు ఈశాన్య రాష్ట్రాలపై తమ అధిపత్యం కొనసాగాలని చైనా పాలకులు భావిస్తున్నారు.అందుకే సరిహద్దు వెంట కొన్ని కవ్వింపు చర్యలకు దిగుతున్నారు. ఇది ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో భారత్. కు ప్రమాదం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఏదేమైనా ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్త వాతావరణం ఎటు దారి తీస్తుందోననే ఉత్కంఠ నెలకొంది.

# ఆడబిడ్డకో న్యాయం.. ఆదానీకో న్యాయమా

ఆడబిడ్డకో న్యాయమా అని ప్రశ్నించారు. ఆధారాలు లేకున్నా ఆడబిడ్డను కాబట్టి అరెస్ట్ చేయడం ఈజీ. ఆధారాలు ఉన్నా అదానీని అరెస్ట్ చేయడం మాత్రం కష్టమా అని కవిత ప్రధానిని ప్రశ్నించారు. ఎన్ని సార్లు ఆరోపణలు వచ్చినా ప్రధాని అదానీ వైపేనా అని సూటిగా ప్రశ్నించారు కవిత.

# ఇది మీ ప్రభుత్వం..



మహిళా సంఘాలతో వెయ్యి మెగా ఓల్ట్ ల విద్యుత్ ఉత్పత్తికి ఒప్పందం చేసుకున్నామన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని స్పష్టం చేశారు. 60 లను అడ్వాన్స్ టెక్నాలజీ తో ముందుకు వెళ్లేలా ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని చెప్పారు. ఇది పేద బడుగు బలహీన వర్గాల ప్రభుత్వమని, కుల గణన చారిత్రాత్మక విజయమని అన్నారు. దేశానికి తెలంగాణ మోడల్ గా కుల గణన నడుస్తుందని తెలిపారు. కుల గణనను అడ్డుకోవాలని దోపిడీ దారులు ప్రయత్నం చేస్తున్నారని, వనరులు ప్రజలకు సమానం చేస్తామని హామీ ఇచ్చారు.

# తెలంగాణ ఉద్యమంలో దీక్షా దివస్ కీలకం

ఈ దీక్ష యావత్ భారత దేశ రాజకీయ వ్యవస్థను కదిలించి, చరిత్రలో తొలిసారి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం స్వయంగా ప్రకటన చేసేలా చేసి దశాబ్దాల తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చిందని కేటీఆర్ పేర్కొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేతో నాకు ప్రాణహాని..

## బీఆర్ఎస్ నేతపై ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ఆరోపణ

హైదరాబాద్ : తమ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని, తమ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యేతో ప్రాణహాని ఉందంటూ.. ఓ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దాంతో.. మాజీ ఎమ్మెల్యే పై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. వరంగల్ జిల్లా మానుకోటలోని సుబేదారి పోలీస్ స్టేషన్ లో మానుకోట మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పై భూ ఆక్రమణ కేసు నమోద కావడం.. జిల్లాలో సంచలనంగా మారింది. అధికారాన్ని అడ్డంపెట్టుకుని నాయకులు చేసిన దందాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఇప్పటికే.. తెలంగాణ వ్యాప్తంగా అనేక నగరాలు, పట్టణాల్లో గత ప్రభుత్వంలో పలుకుబడి ఉన్న నాయకుల అక్రమాలు, కబ్జాలు వెలుగు చూస్తున్నాయి. ఆ కోవలోనే మానుకోట బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే శంకర నాయక్ పై భూ ఆక్రమ కేసు నమోదైంది. కష్టపడి సంపాదించుకున్న ఆస్తుల్ని శంకర్ నాయక్ బలవంతంగా లాక్కోవాలని చూస్తున్నాడంటూ ఓ బాధితుడు పోలీసులకు విన్నవించుకోగా, అతనితో తన కుటుంబానికి ప్రాణహాని ఉందని భయపడిపోతున్నాడు. పైడిపల్లిలోని ప్రశాంతి నగర్ కు చెందిన ప్రభుత్వం ఉపాధ్యాయురాలు రుద్రోజు పద్మావతి అనే మహిళకు న్యూ శాయంపేటలోని, దుర్గాదేవీ కాలనీలో 497 గజాల స్థలం ఉంది. ఈ స్థలం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించుకున్నారు. ఆ స్థలంలోనే కంటైనర్ ను ఏర్పాటు చేసుకుని అందులో కొన్ని సామాన్లు సైతం ఉంచుకున్నారు. ఆ స్థలంపై కన్నేసిన మాజీ ఎమ్మెల్యే.. అక్కడికి తన మనుషుల్ని పంపించి.. స్థలాన్ని కబ్జా చేశాడు. తన స్థలం చుట్టూ ప్రహరీ గోడను కూల్చి మరీ వేరే వాళ్లు ప్రవేశించడంతో.. అదేమని అడిగిన పద్మావతిపై తన అనుచరులతో దాడి చేశాడని.. బాధితురాలు పోలీసుల వద్ద వాపోయింది. తనకు పెళ్లి కానుకగా తల్లిదండ్రులు ఇచ్చిన ఆస్తిని.. ఇలా ఓ మాజీ ఎమ్మెల్యే కబ్జా చేయడంతో ఆ కుటుంబం లబోదిబోమంటోంది. ఈ స్థలాన్ని ఎలాగైనా తమనుంచి లాక్కోవాలని చూస్తున్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గతేడాది సైతం తన మనుషుల్ని పంపించి.. తమపై దౌర్జన్యం చేయించాడని బాధితురాలు చెబుతోంది. అప్పట్లో సైతం స్థానిక పోలీస్ స్టేషన్ లో క్రైమ్.నంబర్ 789/2023 న కేసు నమోదైందని, అయినా.. ఇప్పుడు మళ్లీ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నాడని విలపిస్తున్నారు.శంకర్ నాయక్, అతని అనుచరుల నుంచి తమకు ప్రాణహాని ఉందని భయపడుతున్న బాధితురాలు పద్మావతి.. ప్రభుత్వం స్పందించి తన భూమిని తనకు ఇప్పించాలని ప్రాధేయపడుతోంది. ఈ మేరకు సుబేదారి పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వగా%ౌ% కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.గతంలోనూ ఈ బీఆర్ఎస్ నేతపై అనేక ఆరోపణలున్నాయి. ఓసారి బహిరంగ వేదికపై నుంచి జర్నలిస్టులకు వార్నింగ్ ఇచ్చిన శంకర్ నాయక్.. ఇష్టంవచ్చినట్లు వార్తలు రాస్తే ఊరుకునేది లేదని వ్యాఖ్యానించారు. తన గురించి ఏం రాయాలన్నా తనను అడిగి రాయాలని హుకుం జారీ చేశారు. అలాగే.. మరో సందర్భంలో హరితహారం కార్యక్రమంలో మహిళా కలెక్టర్ పట్ల అనుచితంగా ప్రవర్తించి వార్తల్లో నిలిచారు. వేదికపైనే మహిళా కలెక్టర్ ని ఇబ్బందికరంగా తాకడంతో.. తీవ్ర చర్చనీయాంశమైంది. అప్పట్లో ఈ విషయంలో ఏకంగా కేసీఆర్ సైతం కలగజేసుకోవాల్సి వచ్చింది.

## కరీంనగర్ సిటీ ట్రైనింగ్ సెంటర్‌లో రాచకొండ కమీషనరేట్‌కి చెందిన 248 మంది

# ఏ ఆర్ కానిస్టేబుల్స్ 09 నెలల శిక్షణ పూర్తి...

### - కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి




**కరీంనగర్ టౌన్, 21నవంబర్(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్‌లోని సిటీ ట్రైనింగ్ సెంటర్ లో రాచకొండ కమీషనరేట్ కి చెందిన 248 మంది ఏ ఆర్ కానిస్టేబుల్స్ 09 నెలల బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ ని పూర్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వి. బి. కమలాసన్ రెడ్డి ఐ.పి.ఎస్. (డైరెక్టర్ జనరల్, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్, తెలంగాణ) హాజరయ్యారు. వారితో పాటు ఈ కార్యక్రమానికి కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి కూడా హాజరయ్యారు.ఈ కార్యక్రమినికి విచ్చేసిన ముఖ్య అతిథికి కరీంనగర్ సీపీ అభిషేక్ మొహంతి, సీటీసీ ప్రిన్సిపాల్ అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ ఏసీపీ వేణుగోపాల్ పూల మొక్కలతో స్వాగతం పలికారు. ముఖ్య అతిథికి పరేడ్ కమాండర్ గౌరవ వందనం అందజేశారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. పరేడ్ లో పాల్గొన్న ట్రైనీ కాన్స్టేబుళ్లను ముఖ్యఅతిధి పర్యవేక్షించారు.సీటీసీ ప్రినిసిపాల్ శిక్షణ పూర్తి చేసిన ట్రైనీ కానిస్టేబుళ్ళచే పోలీస్ శాఖలో ఎంతో నిజాయితీ తో, అంకిత భావంతో ప్రజలకు సేవలందిస్తామని ప్రమాణం చేయించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు అద్భుతమైన దీక్షంత్ పరేడ్ చేసారు. పరేడ్ అనంతరం సీటీసీ ప్రిన్సిపాల్ ట్రైనింగ్ సెంటర్ మరియు శిక్షణ గురించి వివరించారు.శిక్షణ పొందిన వారిలో ఇంటర్ - 52, గ్రాడ్యుయేట్-134 , పోస్ట్ గ్రాడ్యుయేట్- 22, ఎం బి ఏ-05 , బి టెక్ -32 , ఎం టెక్ - 02 , ఫార్మసీ -01 చదువుకున్నవారున్నారన్నారు.వీరికి శిక్షణ రెండు సెమిస్టర్లుగా అందించామని అందులో భాగంగా ఇండోర్ లో నూతన చట్టాలైనా భారత న్యాయ సంహిత, భారత నాగరిక సురక్ష సంహిత , భారతీయ సాక్ష్య అదినియం, స్పెషల్ లోకల్ చట్టాలు, పర్సనాలిటీ డెవలప్మెంట్, శాంతి భద్రతలు, భద్రత, పోలీస్ అడ్మినిస్ట్రేషన్ మరియు అవుట్ డోర్ లో భాగంగా డ్రిల్, ఫైరింగ్ , బేస్ క్యాంపు , అర్మ్స్ ట్రైనింగ్,యోగ , ఫిసికల్ ట్రైనింగ్ , కరాటేలపై శిక్షణ అందించామన్నారు. ఈ శిక్షణ సజావుగా సాగేలా కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి గారు ఎంతో అన్ని విధాలుగా సహాయపడ్డారని ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శిక్షణలో అద్భుత ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన వారికి ముఖ్య అతిధి చేతుల మీదుగా జ్ఞాపికలు ప్రదానం చేసారు. విజేతలుగా నిలిచిన ట్రైనీ కానిస్టేబుల్స్ వివరాలు:బెస్ట్ ఇన్ ఫైరింగ్ - ఆర్. రాకేష్, బెస్ట్ ఇన్ ఔట్ డోర్ - ఎన్. రాకేష్, బెస్ట్ ఇన్ ఇండోర్ - మహమ్మద్ అహ్మద్ పాషా , బెస్ట్ ఆల్ రౌండర్ - ఏ సురేష్ , బెస్ట్ ఇన్ పరేడ్ కమాండర్ - ఎం. మహేష్ ఈ సందర్భంగా ముఖ్య అతిధి వి బి కమలాసన్ రెడ్డి




మాట్లాడుతూ శిలలుగా ట్రైనింగ్ లో చేరిన 248 మంది ట్రైనీ కానిస్టేబల్స్ ని శిల్పాలుగా తీర్చిదిద్దిన సీటీసీ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. 09 నెలల బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ ఎంతో కష్టపడి విజయవంతంగా పూర్తి చేసినందుకు వారందిరిని అభినందించారు. శిక్షణలో చాలా వరకు ఉన్నత చదువులు అభ్యసించినవారే ఉండడం సంతోషం కలిగించిందన్నారు. పోలీస్ శాఖలో చేరినందుకు వారిని ప్రత్యేకంగా అభినందించారు. పోలీస్ ఉద్యోగం అంటేనే త్యాగానికి ప్రతీక అన్నారు. ఉద్యోగంలో నిత్యం అనేక సవాళ్లు ఎదురవుతాయని , వాటిని ఎదుర్కొని పరిష్కరించేందుకు ఎల్లపుడు సిద్ధంగా ఉండాలన్నారు. నిత్యం నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించడం గొప్ప అవకాశంగా భావించాలన్నారు. నిష్పక్షపాతంగా నిజాయితితో పనిచేసి పోలీస్ శాఖ గౌరవాన్నిపెంచాలన్నారు. ఫిసికల్ ఫిట్ నెస్ ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సీటీసీ లో 2019 - 2020 లో మీయావాకి పద్దతిలో ఏర్పాటు చేసిన చిట్టడవిని సంరక్షిస్తున్నందుకు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సీటీసీ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ ఏసీపీ వేణుగోపాల్ తో పాటు కమీషనరేట్ చెందిన అధికారులు సీటీసీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## భగత్ నగర్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

# ఉచిత షుగర్ పరీక్షలు...





**కరీంనగర్ టౌన్, నవంబర్21(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ భగత్ నగర్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రామచంద్రాపూర్ కాలనీ లో ఉచిత షుగర్ పరీక్షలు భగత్ నగర్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది సుమారు 100 మంది కి షుగర్ పరీక్ష చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భగత్ నగర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు సిరిపురం ప్రసాద్, సెక్రటరీ డాక్టర్ బి బి రత్నం, ట్రెజరర్ రామచంద్రం, డయాబెటిక్ కోఆర్డినేటర్ చింతపువ్వు రవీందర్, కోఆర్డినేటర్ రాజిరెడ్డి, రమణ, జయానంద్, వీరస్వామి, రవి కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా సాగుతున్న ప్రజా పాలన కళాయాత్ర

**- రెండు బృందాలుగా ఏర్పడి కార్యక్రమాల నిర్వహణ**

**- ప్రతి బృందం రోజుకు 3 గ్రామాల్లో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే ప్రజా పాలన కళా యాత్ర జోరుగా సాగుతుంది. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు నవంబర్ 19 నుంచి డిసెంబర్ 7 వరకు ప్రతి రోజు 3 గ్రామాలలో పర్యటిస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి, రైతు భరోసా, రైతు రుణమాఫీ యువతకు ఉపాధి అవకాశాలు, స్కిల్ యూనివర్సిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, ఇందిరా మహిళా శక్తి , 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, 500 రూపాయల బోనస్ వంటి వివిధ ప్రభుత్వ కార్యక్రమాలను వివరిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జిల్లాలోని ప్రతి మండల కేంద్రం మేజర్ గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ లను కవర్ చేసేలా జిల్లాలో ఉన్న 20 తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులను రెండు బృందాలుగా విభజించి ప్రతి బృందం రోజుకు మూడు ప్రాంతాల్లో కళా ప్రదర్శనలు చేసేలా కార్యాచరణ రూపొందించడం జరిగింది.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నవంబర్ 19న ప్రారంభమైన ప్రజాపాలన కళా యాత్ర కార్యక్రమం డిసెంబర్ 7 వరకు జరుగుతుంది. జిల్లాలో ఇప్పటి వరకు ఎలిగేడు ,రామగిరి మండలాల్లో ప్రజా పాలన కళా యాత్ర పూర్తి చేసుకుని, ప్రస్తుతం జూలపల్లి,కమాన్ పూర్ మండలాలో జరుగుతుంది.

## ఎస్ జి ఎఫ్ జాతీయ చదరంగ పోటీలకు జీనియస్ చెస్ అకాడమీ శ్లోక యుక్తి ఎంపిక...




**కరీంనగర్ టౌన్, నవంబర్21(ది క్రైమ్ న్యూస్):** 68వ ఎస్ జి ఎఫ్ యు-19 చదరంగం పోటీలో కరీంనగర్ జీనియస్ చెస్ అకాడమీ కి చెందిన శ్లోక యుక్తీ ఎంపికైనట్లు జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య తెలిపారు. ఈ సందర్భంగా శ్లోక యుక్తీ తల్లిదండ్రులను జీనియస్ చెస్ అకాడమీ బాధ్యులు ఘనంగా సన్మానించారు. కొల్ కత్త లో జరిగే జాతీయస్థాయి చదరంగం పోటీలో తెలంగాణ టీంలో ఆమె ఆడనున్నారు. ఈ కార్యక్రమంలో జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్ కంకటి అనూప్ కుమార్, డాక్టర్ వంశీకృష్ణ, శ్రవంతీ, కోచ్ లు విగోలుపు అనూష్, సుజన్ కుమార్, తరుణ్ అభిరామ్ రేవిక్ అరుణ్, నితిన్ శ్రీనిజ తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి పోటీల్లో విజయం సాధించిన అడవిశ్రీరాంపూర్ విద్యార్థులు



**ముత్తారం.నవంబర్.21.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని ఎంఈఓ కార్యాలయంలో గురువారం మండల స్థాయి చెకుముకి పోటీలను నిర్వహించారు.ఈ పోటీల్లో మండలంలోని ముత్తారం, ఓడేడు, పోతారం, అడవిశ్రీరాంపూర్ జడ్పీ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. 40 మార్కులకు గాను నిర్వహించిన ఈ పోటీల్లో అడవిశ్రీరాంపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన సాయికిరణ్, సాత్విక్, శ్రీహర్షలు మొదటి స్థానాన్ని సాదించారు. పోటీల్లో పాల్గొన్న, గెలిచిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో ఈ. ఓదేలు, నారాయణరావు, బద్రి, శ్రీనివాస్, సునీల్ పాల్గొన్నారు.

# తెలంగాణ ఎన్పీడీసీఎల్ ఎస్ఈ బొంకూరి సుదర్శనం బదిలీ

### - నూతన ఎస్ ఈగా బాధ్యతలు చేపట్టిన కంకటి మాధవరావు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా టి జి ఎన్ పి డి సి ఎల్, ఎస్ ఈ గా పని చేసిన బొంకూరి సుదర్శనం నిర్మల్ జిల్లాకు బదిలి అయ్యారు.వారి స్థానం లో హన్మకొండ కార్పొరేట్ ఆఫీస్ లో క్వాలిటీ కంట్రోల్ విభాగంలో పనిచేస్తున్న కంకటి మాధవ రావు పెద్దపల్లి కి బదిలీ అయ్యారు. గురువారం కంకటి మాధవ రావు సూపరింటెండింగ్ ఇంజనీర్ ,పెద్దపల్లి జిల్లా పదవి బాధ్యతలు చేపట్టారు. వీరు పెద్దపల్లి మండలం హనుమంతునిపేట వాస్తవ్యులు ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులు వారిని సన్మానించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ ఇంజనీర్ మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులు అందరు సంస్థ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# జగన్ రెడ్డీ.. నోరు అదుపులో పెట్టుకో..

### నీలా కుసంస్కారంతో నేను మాట్లాడను

### తెర వెనుక భాగోతాలు నడపను

### రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ ఏబీ వెంకటేశ్వరరావు విమర్శలు

**అమరావతి,(ది క్రైమ్ న్యూస్):** ఏపీకి చెందిన రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ ఏబీ వెంకటేశ్వరరావు అంటే తెలియని వారే ఉండరు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తన ఉద్యోగంకై న్యాయస్థానాల్లో పోరాటం చేసి, చివరగా రిటైర్డ్ అయ్యే రోజు బాధ్యతలు చేపట్టి, సాయంత్రం పదవీ విరమణ పొందిన అధికారిగా ఏబీ వెంకటేశ్వరరావు సంచలనం సృష్టించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే, తనను కక్షపూరితంగా వేధించిందన్నది ఏబీ వెంకటేశ్వరరావు ఆరోపణ. అయితే నాటి వైసీపీ ప్రభుత్వం పైనే ధిక్కార స్వరం వినిపించి, చివరకు న్యాయస్థానం ద్వారా ఉద్యోగ బాధ్యతలు చేపట్టి, అదే రోజు ఏబి వెంకటేశ్వరరావు పదవీ విరమణ పొందారు. తాజాగా రిటైర్డ్ పోలీస్ అధికారి ఏబి వెంకటేశ్వరరావును ఉద్దేశించి మాజీ సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో జగన్ మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు కక్షపూరితంగా వ్యవహరిస్తూ.. వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులను అరెస్టు చేసేలా పోలీస్ శాఖను ప్రయోగిస్తున్నారన్నారు.ఈ అరెస్టులపై సీఎం చంద్రబాబుకు సలహాలు ఇచ్చేందుకు ముగ్గురు రిటైర్డ్ ఐపీఎస్ అధికారులు, నిరంతరం సీఎం సచివాలయంలో తిష్ట వేసి ఉంటున్నారని ఆరోపించారు. అలాగే ఏబీ వెంకటేశ్వరరావు, ఆర్పీ ఠాకూర్, యోగానంద్ పేర్లను ఉచ్చరించి ఏక వచనంతో జగన్ సంభోదించారు. ఈ ముగ్గురు రిటైర్డ్ అధికారులు అన్ని జిల్లాలలో, వైసీపీ నేతల చిట్టాను ఇంటెలిజెన్స్ విభాగం ద్వారా తెప్పించుకుని పక్కా ప్రణాళికతో అరెస్టుల పర్వం సాగిస్తున్నట్లు ఆరోపించారు. జగన్ చేసిన ఆరోపణలపై రిటైర్డ్ పోలీస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు స్పందించారు. తన ట్విట్టర్ ఖాతా ద్వారా.. మిస్టర్ జగన్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో.. మాట సరి చేసుకో.. భాష సరిచూసుకో అంటూ కౌంటర్ ఇచ్చారు. ఒకసారి ప్రజలు విశ్వాసం కోల్పోయినా.. ఒకసారి నోరు జారినా.. తిరిగి వాటిని ఎన్నటికీ పొందలేరని, నీలా కుసంస్కారంతో నేను మాట్లాడను అంటూ.. అలాగే తెర వెనుక భాగోతాలు నడపను అంటూ రిప్లై ఇచ్చారు. అలాగే నేనేంటో.. తలవంచని నా నైజం ఏమిటో గడిచిన ఐదేళ్లలో నువ్వే చూశావ్.. బి కేర్ ఫుల్ అంటూ ఆయన హెచ్చరించారు. ఏబీ వెంకటేశ్వరరావు ఇచ్చిన హెచ్చరికలపై మాజీ సీఎం జగన్ ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

# మూడు నెలల పింఛన్ ఒకేసారి తీసుకోవచ్చు

### పింఛన్ పంపిణీలో ఏపీ ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలు విడుదల

**అమరావతి,(ది క్రైమ్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పింఛన్ పంపిణీలో కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. ఒకరకంగా ఇది పింఛను అందుకుంట్నున్న వారికి గుడ్ న్యూస్ అని చెప్పాలి. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కొత్తగా ఏపీ ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం వరసగా రెండు నెలలు పింఛను తీసుకోకున్నా మూడో నెల అంతా కలిపి చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఏదైనా కారణాల వల్ల రెండు నెలలు పింఛను మొత్తాన్ని తీసుకోకపోతే.. ఒకేసారి మూడు నెలలకు కలిపి పింఛను మొత్తాన్ని తీసుకునే వీలు కల్పిస్తూ చంద్రబాబు సర్కార్ ఈ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే వరసగా మూడు నెలలు వరసగా పింఛను తీసుకోకుంటే మాత్రం వారు వలస వెళ్లినట్లుగా భావించి పింఛను రద్దు చేస్తామని తెలిపింది. కొత్తగా విడుదలయిన ఈ మార్గదర్శకాలు ఈ నెల నుంచే వర్తిస్తాయని తెలిపింది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ లో కొత్తగా ఏర్పాటయిన కూటమి ప్రభుత్వం వృద్ధులు, వితంతువులకు నాలుగు వేల రూపాయలకు పెంచింది. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పెంచిన మొత్తాన్ని అమలు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా అరవై ఐదు లక్షల మంది ప్రతి నెల నాలుగు వేల రూపాయల చొప్పున పింఛను మొత్తాన్ని అందుకుంటున్నారు. అదే సమయంలో దివ్యాంగులకు నెలకు ఆరు వేల రూపాయలు ప్రకటించింది. ఏదైనా కారణంతో ఒక నెలలో పింఛను తీసుకోకపోతే రెండో నెలలో రెండు నెలలకు కలిపి పింఛనును అందించనున్నారు. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు పర్చిన తొలి హామీ పింఛను మాత్రమే. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పింఛను పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. గత ప్రభుత్వం వాలంటీర్ల చేత ఇంటింటికి వెళ్లి పింఛను మొత్తాన్ని పంపిణీ చేయించేవారు. అయితే కూటమి ప్రభుత్వం మాత్రం గ్రామ, వార్డు సచివాలయం, రెవెన్యూ సిబ్బందితో పింఛను పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి నెల ఒకటోతేదీన ఉదయం ఆరు గంటల నుంచే పింఛను పంపిణీ చేసేలా ఏపీ సర్కార్ చర్యలు తీసుకుంది. దేశంలోనే అత్యధికంగా పింఛను మొత్తం పంపిణీ చేసే రాష్ట్రంగా ఏపీ ఖ్యాతి గడిరచింది. ఏ రాష్ట్రంలోనూ నెలకు పింఛను నాలుగు వేల రూపాయలు ఇచ్చే పరిస్థితి లేదు. ఒక్క ఏపీలోనే నెలకు నాలుగు వేల రూపాయలు పింఛను మొత్తాన్ని పంపిణీ చేయడంతో దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకుని పలు మార్పులు చేస్తుంది.

# పిఏం అజయ్ పథకానికి ఆసక్తి గల ఎస్సీ రైతులు దరఖాస్తు చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పీఎం అజయ్ పథకానికి ఆసక్తి గల ఎపి రైతులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ప్రభుత్వం ద్వారా వ్యవసాయ భూమి (కొనుగోలు లేదా అసైన్ భూములు) పొందిన షెడ్యూలు కులాల లబ్ధిదారులు ప్రధానమంత్రి అను సుచిత్ జాతి అభ్యుదయ యోజన పథకం కింద అట్టి భూములలో బోర్ వెల్స్ టూ గర్ల్స్ డ్రిల్లింగ్ చేసి నీటి వసతి కల్పించుటకు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం నందు దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు. ఆసక్తిగల ఎస్సీ రైతులు తమ దరఖాస్తు లతో పాటు పట్టాదారు పాసు పుస్తకం కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు ,రేషన్ కార్డ్ పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలను జత చేయాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# సంపాదకీయం

## ఎగ్జిట్ పోల్స్ ఫలితాల పట్ల ప్రజల్లో పెరుగుతోన్న అనాసక్తత

దేశంలోనే కాదు ఎక్కడ ఎన్నికలు జరిగినా సర్వే సంస్థల ద్వారా ప్రజాభిప్రాయంపై ముందే ఒక అంచనా వస్తుంది. అయితే గత కొన్నేళ్లుగా ఈ సర్వే అంచనాలు తలకిందులవుతున్నాయి. వాటిలో ఖచ్చితత్వం లోపించింది. దాంతో ప్రజలు సర్వే ఫలితాల పట్ల ఆసక్తిని కోల్పోతున్నారు. ఇటీవల ముగిసిన అమెరికా అధ్యక్ష ఎన్నికలతో పాటు .. మన దేశంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలు.. ఇటీవలి హర్యానా, జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు అందుకు తాజా ఉదాహరణలు. అమెరికా అధ్యక్ష ఎన్నికలలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్, డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థి కమలా హ్యారిస్ మధ్య హోరా హోరీ తప్పదని దాదపు అన్ని సర్వేలు చెప్పాయి. కానీ ఫలితం అందుకు భిన్నంగా వచ్చిం ది. ట్రంప్ బంపర్ మెజార్టీతో గెలిచారు. అలాగే, ఈ ఏడాది జరిగిన మన దేశ సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ గెలుపు నల్లేరు మీద నడక అన్నారు. గత రెండు ఎన్నికల్లో కంటే ఈ సారి ఇంకా ఎక్కువ సీట్లు వస్తాయని దాదాపు అన్ని సర్వేలు, ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. చివరకు ఏమి జరిగిందో తెలుసు. ఏపీ ఎన్నికల్లో కూడా అన్ని అంచనాలు తప్పి టీడీపీ దాని మిత్రపక్షాలు కనివిని ఎరుగని గెలుపును సొంతం చేసుకున్నాయి. అలాగే అత్యంత తాజాగా హర్యానా అసెంబ్లీ ఎన్నికలలో కాం గ్రెస్ విజయం తథ్యమని దాదాపు అన్ని సర్వే సంస్థలు ముక్తకంఠంతో ఘోషించాయి. చివరకు ఏమి జరిగింది? బీజేపీ అఖండ విజయం సాధించింది. సాధారణ సర్వేలు లెక్కతప్పితే అనుకోవచ్చు ..కానీ ఎన్నికలు ముగిసిన వెంటనే జరిపే ఎగ్జిట్ పోల్స్ లెక్కలు కూడా ఘోరంగా తప్పుతున్నాయి. అందువల్ల ప్రజలు మునపటిలా ఇప్పుడు ఎగ్జిట్ పోల్ ఫలితాల పట్ల ఆసక్తి ప్రదర్శించటం లేదు. తాజాగా వెల్లడైన మహారాష్ట్ర, ఝార్ఖండ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ పట్లను ఎవరూ పెద్దగా పట్టించుకోవట్లేదు. ఇటు రాజకీయ నేతలు, అటు ప్రజల్లో కూడా దీనిపై పెద్ద చర్చ లేదు. చర్చలు కేవలం మీడియా సంస్థలకే పరిమితమయ్యాయి. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ ఎగ్జిట్ పోల్స్ పై టీవీ డిబేట్లకు దూరంగా ఉంది. కాగా, మహారాష్ట్రలో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే అవకాశముందని ఎక్కువ సర్వేలు అంచనా వేశాయి. 288 స్థానాలు కలిగిన మహారాష్ట్ర అసెంబ్లీలో కనీస మెజార్టీ సాధించాలంటే 145 సీట్లు గెలవాలి. బీజేపీ నేతృత్వంలోని కూటమి 150 నుంచి 170 స్థానాలు గెలుచుకునే అవకాశముందని మాట్రిజ్ సర్వే అంచనా వేసింది. కాంగ్రెస్ కూటమి 110 నుంచి130 స్థానాలు సాధించవచ్చని అంచనా వేసింది. ఇతరులు 8 - 10 సీట్లు గెలుచుకోవచ్చని తెలిపింది. పీపుల్స్ పల్స్ అంచనా ప్రకారం, మహాయుతి 182 స్థానాల్లోనూ, మహా వికాస్ అఘాడీ 97 స్థానాల్లోనూ గెలిచే అవకాశముంది. బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి 152 - 160 స్థానాలను సాధించే అవకాశముందని, కాంగ్రెస్ నేతృత్వంలోని మహా వికాస్ అఘాడీ 130 - 138 స్థానాల్లో గెలిచే అవకాశముందని చాణక్య స్ట్రాటజీస్ అంచనా వేసింది. మహాయుతి 137- 157 సీట్లు, మహా వికాస్ అఘాడీ 126-146 స్థానాలు గెలుచుకునే అవకాశముందని పీ? మార్క్ సర్వే పేర్కొంది. లోక్‌షాహి-మరాఠి-రుద్ర సర్వే అంచనాల ప్రకారం, మహాయుతి 128 - 142 స్థానాల్లో, ఎంవీఏ 125 ? 140 సీట్లలో గెలుపొందే అవకాశముంది. టైమ్స్ నౌ-జేవీసీ అంచనా ప్రకారం, మహాయుతి 150-167 సీట్లు, ఎంవీఏ 107- 125 స్థానాలు, ఇతరులు 13 నుంచి 14 సీట్లు గెలుచుకునే అవకాశముంది. ఇక, ఝార్ఖండ్‌లోని 81 అసెంబ్లీ స్థానాలకు రెండు విడతల్లో పోలింగ్ జరిగింది. ఝార్ఖండ్‌లో దాదాపు అన్ని ఎగ్జిట్ పోల్ సర్వేలూ.. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి విజయం సాధిస్తుందన్న అంచనాలను వెలువరించాయి. ఎన్డీఏకు 42-47 సీట్లు రావొచ్చని మాట్రిజ్ సర్వే అంచనా వేసింది. జేఎంఎం నేతృత్వంలోని ఆల్ ఇండియా కూటమికి 25-0 సీట్లు, ఇతరులకు 1-4సీట్లు వచ్చే అవకాశం ఉందని చెప్పింది. పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్స్ అంచనా ప్రకారం, ఎన్డీఏకు 42-48 సీట్లు, ఇండియా కూటమికి 16-23 సీట్లు వచ్చే అవకాశం ఉంది. ÷ఖటికి భిన్నంగా ఝార్ఖండ్‌లో ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉందని యాక్సిస్ మై ఇండియా అంచనా వేసింది. ఇండియా కూటమి 53 స్థానాలు, ఎన్డీఏ 25 స్థానాలు గెలుచుకోవచ్చని ఈ సర్వే తెలిపింది. ఝార్ఖండ్‌లో ఎన్డీఏ 45 నుంచి 50 సీట్లు సాధించే అవకాశం ఉందని చాణక్య స్ట్రాటజీస్ అంచనా వేసింది. ఇండియా కూటమి 35-38 సీట్లు, ఇతరలు 3-5 సీట్లు గెలుచుకునే అవకాశం ఉందని తెలిపింది. టైమ్స్ నౌ-జేవీసీ సర్వే, ఎన్డీఏ 40-44 స్థానాలతో ముందంజలో ఉంటుందని, ఇండియా కూట మి 30-40 స్థానాలు గెలుచుకునే అవకాశముందని, ఇతరులు ఒక చోట గెలుపొందుతారని అంచనావేసింది. ఈ నెల 23న ఎన్నికల ఫలితాలు వెల్లడవుతాయి. ఈసారైనా ఎగ్జిట్ పోల్స్ అంచనాలు నిజమవుతాయో లేదో చూడాల్సివుంది.

# మహిళల భద్రతకు కఠిన చర్యలు



### భూకబ్జా చేస్తే ఊచలు లెక్కించాల్సిందే

### తప్పు చేసిన వారిని ఎవ్వరినీ వదలబోం

### ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్, పీడీ యాక్ట్,పోలీసు వ్యవస్థ బలోపేతం

### వైకాపా హయాంలో చట్టాల దుర్వినియోగం

### అసెంబ్లీ సిఎం చంద్రబాబు వెల్లడి

అమరావతి : భవిష్యత్తులో ఎవరైనా ఆడబిడ్డల జోలికొస్తే ఏం చేయాలో చేసి చూపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దేశమంతా అధ్యయనం చేసి మహిళల భద్రతకు చట్టాలు చేశామన్నారు. గురువారం శాసనసభలో సీఎం మాట్లాడుతూ.. నేరస్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తేలా లా అండ్ ఆర్డర్ ఉంటుందని స్పష్టం చేశారు. శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్, పీడీ యాక్ట్‌తో పాటు పోలీసు వ్యవస్థ బలోపేతం, మహిళా భద్రత గురించి ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తప్పు చేసిన వారిని వదలబోమని హెచ్చరించారు. గత సర్కారు రాజ్యాంగ విరుద్ధంగా ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తీసుకొచ్చిందన్నారు. ఈ చట్టంతో మోసాలు, అక్రమాలకు తెరదీశారని ఆరోపించారు. ఈ నల్ల చట్టాన్ని కాల్చి ప్రజల్లో చైతన్యం కల్పించామన్నారు. ఈ యాక్ట్‌లో జ్యుడీషియరీ పవర్ అంతా తీసేశారని తెలిపారు. సివిల్ జడ్జిల అధికారాలను రెవెన్యూ అధికారులకు ఇచ్చారని.. ఎవరినైనా ల్యాండ్ టైట్లింగ్ ఆఫీసర్లుగా పెట్టుకునేలా చట్టాన్ని తెచ్చారని పేర్కొన్నారు. నోటీసు ఇవ్వకుండా భూ యజమాని పేరు మార్చేలా చట్టం తీసుకొచ్చారని.. కింది స్థాయి కోర్టుల్లో ఫిర్యాదులకు తావు లేకుండా నేరుగా హైకోర్టుకు వెళ్లే పరిస్థితి కల్పించారని సీరియస్ అయ్యారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేశామన్నారు. గ్రామాలు, పట్టణాలు సహా ఎక్కడైనా సరే భూమి కబ్జా చేస్తే ఈ చట్టం వర్తిస్తుందని వ్యాఖ్యానించారు. కొత్త చట్టం ప్రకారం భూ కబ్జా చేసినా, కబ్జాకు ప్రయత్నించినా, బెదిరించినా శిక్షకు గురవుతారని హెచ్చరించారు. ఎవరైనా కేసు పెడితే భూ కబ్జాదారుడే నిరూపణ చేసుకోవాలని స్పష్టం చేశారు. భూ కబ్జా చేస్తే 10 నుంచి 14 ఏళ్లు జైలు శిక్ష విధించేలా చట్టం తెచ్చామని అన్నారు. భూకబ్జా కేసుల విచారణ కోసం పబ్లిక్ ప్రాసిక్యూటర్లను పెడుతున్నామన్నారు చంద్రబాబు. ఎక్కడికక్కడ ప్రత్యేక కోర్టులు పెట్టి 6 నెలల్లో విచారణ పూర్తి చేసి కబ్జాదారులపై శిక్ష విధించేలా చట్టం తీసుకొచ్చామని వివరించారు. పోలీసు వ్యవస్థ గురించి కూడా ముఖ్యమంత్రి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కొంతమంది సీనియర్ అధికారులు ఇష్టానుసారం వ్యవహరిస్తూ పోలీసు వ్యవస్థకు మచ్చ తెచ్చారని మండిపడ్డారు. ఇలాంటి వారిని సస్పెండ్ చేశామని చెప్పుకొచ్చారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని ఇష్టానుసారం ప్రవర్తిస్తే ఎవ్వరినీ ప్రభుత్వం ఉపేక్షించదని వార్నింగ్ ఇచ్చారు. 'తల్లిని, చెల్లిని దూషించినా గత సీఎం పట్టించుకోలేదు. షర్మిలపై వర్రా రవీందర్‌రెడ్డి చేసిన పోస్టులు నా నోటితో నేను చెప్పలేను. అసెంబ్లీలో ఉచ్చరించడానికి కూడా వీల్లేని విధంగా పోస్టులు పెట్టారు. వర్రా రవీందర్‌రెడ్డి పేరుతో వేరేవాళ్లు పోస్టులు పెట్టారని జగన్ అంటున్నారు. జగన్ ఇంకా అతన్ని ఎందుకు వెనకేసుకొస్తున్నారు. అవినాష్‌రెడ్డిపై కూడా కేసు పెట్టాలని షర్మిల చెబుతున్నారు. డిప్యూటీ సీఎం, హోం మంత్రిపై కూడా అసభ్య పోస్టులు పెట్టారు. ఆడబిడ్డలపై ఇష్టానుసారంగా పోస్టులు పెట్టిస్తున్నారు. గత ప్రభుత్వం ఏపీ డిజిటల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. అందులో వైకాపా వాళ్లనే ఉద్యోగులుగా నియమించారు. వారిచేత అసభ్యంగా పోస్టులు పెట్టించారు. గత ఐదేళ్లలో దేశంలో ఎక్కడ గంజాయి దొరికినా దాని మూలాలు ఏపీలోనే. గతంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడితే.. తెదేపా కార్యాలయంపై దాడి చేశారు. గతంలో గంజాయి నియంత్రణకు చర్యలు తీసుకోలేదు. రాష్ట్రంలో ఏ నేరం జరిగినా.. దాని వెనుక గంజాయి బ్యాచ్ ఉంటుంది. గతంలో నాసిరకం మద్యం విక్రయించడం వల్ల గంజాయికి అలవాటుపడ్డారు. విద్యాసంస్థల ప్రాంగణాల్లోకి కూడా గంజాయి, డ్రగ్స్ చేరాయి. అన్ని వ్యవస్థలను కంట్రోలు చేస్తాం కానీ, గంజాయి కట్టడి చేసేందుకు సమయం పడుతుందని ఎన్నికల ముందే చెప్పాను' అని చంద్రబాబు అన్నారు. 'ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా.. రాజ్యాంగ విరుద్ధంగా ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తెచ్చారు. సివిల్ జడ్జి అధికారాలన్నీ రెవెన్యూ ఉద్యోగులకు ఇచ్చారు. సీఎం అయ్యాక తొలి సంతకం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుపైనే పెట్టాను. రాజకీయ ముసుగులో నేరాలు చేసే వాళ్లను చట్టం ముందు దోషులుగా నిలబెడతాం. ఇష్టానుసారం చేయాలనుకుంటే మీ ఆటలు సాగవు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పరిరక్షించడమే ఈ ప్రభుత్వ లక్ష్యం' అని సీఎం స్పష్టం చేశారు. పోలీసులు ప్రజాహితం కోసం పనిచేయాలని చంద్రబాబు సూచించారు. పోలీసు వ్యవస్థను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 6,100 మంది పోలీసు కానిస్టేబుళ్లను నియామకం చేస్తామన్నారు. పోలీసు ఫోర్స్ ఆధునికీకరణ కోసం రూ.61 కోట్లను రిలీజ్ చేశామన్నారు. రూ.99 కోట్లు కేంద్రం నుంచి తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. గతంలో సీఎం టూర్లకు ప్రైవేటు వావానాలను బలవంతంగా కబ్జా చేసి అప్రతిష్ట తెచ్చారని దుయ్యబట్టారు చంద్రబాబు. తమ సర్కారు పోలీసులకు 2,812 కొత్త వాహనాల కోసం రూ.280 కోట్లు నిధులు మంజూరు చేసిందన్నారు. పోలీసు సంక్షేమం కోసం రూ.20 కోట్లను విడుదల చేశామన్నారు. పోలీసు అమరవీరులను స్మరించుకు నేందుకు రాజధానిలో 5 ఎకరాల భూమి కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఫోరెన్సిక్ ల్యాబ్‌లను కూడా ఏర్పాటు చేసి పటిష్టపరుస్తామని వివరించారు చంద్రబాబు. ఎంతటి వారైనా సరే తప్పు చేయాలంటే భయపడేలా పోలీసు వ్యవస్థను తీర్చిదిద్దుతామని వ్యాఖ్యానించారు.

# అంతర్జాతీయ ప్రభావం.. ఆదానీపై కేసు వ్యవహారం

### భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి నేలచూపులు చూశాయి. భారీ నష్టాల్లో ముగిశాయి. వరుస నష్టాలకు బ్రేక్ వేస్తూ గత ట్రేడింగ్ సెషన్‌లో లాభాలు చవిచూసిన సూచీలు.. మరోసారి తన నష్టాల పరంపరను కొనసాగించాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, అదానీ గ్రూప్ ఛైర్మన్‌పై అమెరికాలో అభియోగాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలతో సూచీలు ఒత్తిడికి లోనయ్యాయి. దీంతో బీఎస్‌ఈ దాదాపు రూ.6 లక్షల కోట్లు క్షీణించి నష్టాలను మూటగట్టుకుంది. సెన్సెక్స్ ఉదయం 77,711.11 పాయింట్ల (క్రితం ముగింపు 77,578.38) వద్ద లాభాల్లో ప్రారంభమయ్యాయి. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 76,802.73 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 422 పాయింట్ల నష్టంతో 77,155.79 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 168.60 పాయింట్ల నష్టంతో 23,349.90 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ మరో 7 పైసలు క్షీణించి జీవనకాల కనిష్ఠమైన 84.49కు చేరింది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, ఎన్టీపీసీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐటీసీ, ఏషియన్ పెయింట్స్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టాటా స్టీల్, టీసీఎస్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 73 డాలర్లకు చేరగా.. బంగారం ఔన్సు 2671 వద్ద ట్రేడవుతోంది. సోలార్ ఎనర్జీ ప్రాజెక్టుల కోసం అదానీ గ్రూపు భారత్‌లో లంచాలు ఇవ్వజూపిందన్న ఆరోపణలపై గౌతమ్ అదానీ సహా పలువురిపై అమెరికాలో కేసు నమోదైంది. దీని ప్రభావంతో అదానీ గ్రూపు స్టాక్స్ అన్నీ నష్టపోయాయి. దీని ప్రభావం సూచీలపై పడింది. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం తీవ్ర రూపం దాలుస్తుండడం కూడా మదుపర్ల భయాలకు కారణమైంది. దీర్ఘ శ్రేణి క్షిపణులను రష్యా భూభాగంపైకి ప్రయోగించేందుకు ఉక్రెయిన్‌కు అమెరికా అనుమతులు ఇచ్చిన నేపథ్యంలో పుతిన్ తమ అణువిధానాలను సవరించడం యుద్ధ భయాలను పెంచింది. మరోవైపు దేశీయ మార్కెట్‌లో విదేశీ మదుపర్ల అమ్మకాలు, బలహీన త్రైమాసిక ఫలితాలు కూడా మార్కెట్ వరుస నష్టాలకు కారణంగా నిలుస్తున్నాయి.

# అప్పుల బాధతో కుటుంబం ఆత్మహత్య

### ఉరేసుకుని భార్యాభర్తలు మృతి

అనంతపురం : అప్పుల బాధలు ఓ కుటుంబాన్ని బలి తీసుకున్నాయి. అప్పుల బాధ భరించలేక ఆత్మహత్యకు పాల్పడ్డారు. అనంతపురం జిల్లా నార్పల మండల కేంద్రంలో దారుణం చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. స్థానికులు తెలిపిన సమాచారం ప్రకారం... కృష్ణ కిషోర్ (45), భార్య శిరీష (35) తమ ఐదు నెలల చిన్నారితో కలిసి పోలీస్‌స్టేషన్ సమీపంలోని సంతబజారులో నివాసం ఉంటున్నారు. ఐదు రోజుల నుంచి వారెవరూ బయటకు రాలేదు. ఇంట్లో నుంచి దుర్వాసన వస్తుండటంతో అనుమానం వచ్చిన కొందరు పక్క ఇంటి మి÷-దదెపై నుంచి ఇంట్లోకి చూశారు. తీవ్రమైన దుర్వాసన రావడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అక్కడికి చేరుకొని తలుపులు బద్దలుకొట్టి చూడగా.. భార్యాభర్తలిద్దరూ ఉరివేసుకొని ఉన్నారు. ఉయ్యాలలో చిన్నారి విగతజీవిగా పడి ఉన్నాడు. ఆర్థిక సమస్యల వల్లే ఉత్మహత్యకు పాల్పడినట్లు స్థానికులు భావిస్తున్నారు. కిషోర్ మెడికల్ స్టోర్ నిర్వహించేవాడని ఈ క్రమంలో అప్పులు ఎక్కువయ్యాని అంటున్నారు. ఆత్మహత్య చేసుకొని నాలుగైదు రోజులు కావడంతో మృతదేహాలు కుళ్లిపోయే దశకు చేరుకున్నాయి. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


# వైద్య విద్యార్థులకు తీరని నష్టం

### వైకాపా ప్రభుత్వ తీరుపై మండిపడ్డ మంత్రి సత్యకుమార్

అమరావతి : వైద్య విద్య చదవాలనుకునే పేద పిల్లల కలను వైకాపా ప్రభుత్వం ఛిద్రం చేసిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. కేంద్రం అందించిన సాయాన్ని కూడా సరిగా ఉపయోగించుకోలేదని మండి పడ్డారు. రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన మెడికల్ కళాశాలల నిర్మాణంపై వైకాపా ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శించారు.

# ఈజీవితం బుద్భుతప్రాయం !

తిరుమల : మానవ జన్మ ఎక్కువ కాలం ఉండదు. ఈజీవితం బుద్బుతప్రాయం. ఇలాంటి జీవితాన్ని ఆనందమయం చేసుకోవాలి. ఆదర్శంగా జీవితం గడపాలి. ఉన్న కాలాన్ని సక్రమంగా వాడుకోవాలి. 'దుర్లభో మానుషోదేహః' శరీరం లభించడమే చాలా కష్టం, 'దేహినాం క్షణ భంగురః' లభించినది ఒక క్షణమంత కూడా ఉండదు. 'మిన్నిన్ నిలయిల మన్ను ఇఊక్కెగళ్' అని చెబుతారు నమ్మాళ్వార్. ఇది మెరుపు కంటే కూడా ప్రమాదకరమైనది. మెరుపు ఎట్లా ఐతే పోయేదో, ఆ వెలుతురును పట్టించుకోం, అట్లానే శరీరం పోయేది అని తెలిసి కూడా దానికోసం ఎన్ని తప్పుడు పనులు చేస్తున్నారే! పోయేదే అయినా ఇది పోయేది అని అనుకోనివ్వటం లేదు. కేవలం శరీరంకోసం బ్రతుకుతున్నాం అంటే ఇది ఎంత ప్రమాదమైనదో గుర్తించాలి. తెలియని శత్రువువంటిది అని చెబుతాడు నమ్మాళ్వార్. మెరుపు పోతుందని తెలుసు మనం వాడుకోం, అందుకే ఆ మెరుపే నయం. ఇట్లాంటి స్థితిలో మనం ఎన్నో జన్మలలో ఒకసారి మనిషి అయినప్పుడు దైవాన్ని గురించి ఆలోచించి, ఆ జ్ఞానాన్ని ఇచ్చే మహానుభావులని విశ్వసించి వారికి తగినట్లు బ్రతికగలిగితే, అట్లాంటి జన్మ కోటికి ఒకటైనా ఉంటుందో లేదో అని చెప్పవచ్చు. 'తత్రాపి దుర్లభం మన్యే వైకుంఠ ప్రియదర్శనం' మానవ జన్మలభించడమే గొప్ప అంటే, అట్లాంటి మానవ జన్మలో దైవాన్ని గుర్తించి బ్రతకడం, వైకుంఠ ప్రియులైన వారి దర్శనం లభించడం, వారి అభిమానం పొందటం ఎంత కష్టమో అనేది ఋషివాక్కు!! పరాశర మహర్షి వంటి వారికే అట్లా అనిపిస్తే ఇక మన గురించి ఆలోచించాలి. ఇవన్నీ మనిషికి చెప్పాల్సొచ్చింది, అది చెప్పడానికే రామావతారం. పురాణాలు, ఇతిహాసాలు అన్నీ మానవుడు సన్మార్గంలో నడవడానికి ఉపయోగపడేవే. వాటిని చదివి ఆ మార్గంలో పయనించినప్పుడే మానవ జన్మకు సార్థకత ఉంటుంది.



ఆధ్యాత్మికం

# నాగార్జున డైరీ సందర్శించిన ఏకశిలా విద్యార్థులు..





**హుజురాబాద్ నవంబర్ 21 (ది క్రైమ్ న్యూస్):** ఏకశిల సీబీఎస్ఈ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు నాగార్జున పాల డైరీ ని సందర్శించారు. డైరీలో విద్యార్థులు పాలశీతలీకరణ యంత్రాలను పరిశీలించి పాలు ఎలా నిల్వ చేస్తారు, మరియు పాల పదార్థాలను ఏ విధంగా తయారు చేస్తారని స్వయంగా పరిశీలించి విద్యార్థులు అనుభూతిని పొందారు. ఈ సైన్స్ ఫీల్డ్ పర్యటన గురించి ఏకశిల విద్యా సంస్థల అధినేత గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలోని విద్యార్థులకు కేవలం పాఠ్యపుస్తకం లోని విషయాలను చదివి "బట్టి " విధానాన్ని ప్రోత్సహించకుండా విద్యార్థులు స్వయంగా జ్ఞానాన్ని పెంపొందించు కొనుటకు క్షేత్రస్థాయి పర్యటనలకు తీసుకు వెళ్తూ ప్రయోగపూర్వకంగా విద్యను అందిస్తామని తెలిపారు.నాగార్జున డైరీలోని పనిచేసే సిబ్బంది విద్యార్థులకు ఒక్కొక్క యంత్రం గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ సైన్స్ ఫీల్డ్ పర్యటనలో పాఠశాల ప్రిన్సిపాల్ చిదురాల దినేష్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ దూడల నరేష్, సైన్స్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాణ్యమైన పాల తయారీ కేంద్రంగా ఉండి తమ విద్యార్థుల పర్యటనకు సహకరించిన డైరీ అధికారులు డైరెక్టర్ గణేష్ రావు, సీఈవో కృష్ణ ప్రసాద్, ఏజీఎం సుధాకర్, ప్లాంట్ మేనేజర్ శ్రీనివాస్ మల్లారెడ్డి లకు పాఠశాల ప్రిన్సిపాల్ చిదురాల దినేష్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# వృత్తి టిఫిన్ సెంటర్ నిర్వహణ, ప్రవృత్తి కళాకారుడిగా కళా రంగంలో రాణించడం..

## - స్వయంకృషితో 45 ఏళ్లుగా కళారంగంలో రాణిస్తూ ఔరా అనిపించుకుంటున్న సత్యనారాయణ..



**హుజూరాబాద్ నవంబర్ 21 (ది క్రైమ్ న్యూస్):** వృత్తిరీత్యా చిన్నబండికొట్టు (హోటల్) పెట్టుకొని జీవనం పొందుతున్నప్పటికీ.. ప్రవృత్తి మాత్రం గత 45 ఏళ్లుగా కళా రంగంపై తన కున్న మక్కువను ప్రదర్శిస్తూ పలువురిచే హౌరా (శభాష్) అనిపించుకుంటున్న హోటల్ సత్తెన్న(సత్యనారాయణ)పై ప్రత్యేక కథనం. తన కుటుంబంలో కళాకారులంటూ ఎవరూ లేకపోయినప్పటికీ ప్రతి వ్యక్తి తన జీవితంలో ఏదో ఒక కళలో ప్రావీణ్యం సంపాదించినట్లయితే సంఘంలో ప్రత్యేకమైన గుర్తింపు, గౌరవం దానంతట అవే లభిస్తుందనే నమ్మకంతో ఓ చిరు(హోటల్) వ్యాపారి స్వయం కృషితో 45 ఏళ్లుగా కళారంగంలో రాణిస్తూ అనేక అవార్డులు, రివార్డులు అందుకోవడమే కాక అధికారులు ప్రజాప్రతినిధుల చేత సత్కారాలు పొందుతూ అభిమానుల చేత ప్రశంసలు అందుకుంటు ఔరా అనిపించుకుంటున్నాడు. వివరాలలోకెళితే.. మానకొండూర్ మండలం చెంజర్ల గ్రామానికి చెందిన శ్రీమతి తెల్లోజు వజ్రమ్మ, శ్రీ లక్ష్మి నర్సయ్యల ఏకైక కుమారుడైన తెల్లోజు సత్యనారాయణ చెంజర్లలో ప్రాథమిక విద్య, మానకొండూర్ లో ఉన్నత విద్యను పూర్తి చేసిన తరువాత జీవనోపాధి నిమిత్తం 45 ఏళ్ల క్రితం హుజూరాబాద్ కు వచ్చి వరంగల్ రోడ్డులో ఓ ఇడ్లీ బండి పెట్టుకోవడం ద్వారా స్థానికులందరికి సుపరిచితులయ్యారు. చిన్నతనం నుండి సాంఘీక, పౌరాణిక నాటకాల పట్ల ఎంతో మక్కువ కలిగిన సత్యనారాయణ గత 45 సంవత్సరాల నుండి సాంఘిక పౌరాణిక , పద్య నాటకములు పోషిస్తున్నాడు. శ్రీ కృష్ణరాయబారము పద్య నాటికలో అర్జునుడు, నకులుడు, కృష్ణుడు, విధురుడు నాలుగు పాత్రలను పోషించి తనకు తానే సాటి అని ప్రేక్షకుల మన్ననలను అందుకున్నాడు. శ్రీరామాంజనేయ యుద్ధం పద్య నాటకంలో శ్రీరాముడు పాత్ర పోషించి ప్రజల మరియు పెద్దల మన్ననలు పొందినారు. 2004లో హుజురాబాద్ లోని నటరాజ నాటక కళాకారుల సంక్షేమ సంఘంలో సభ్యత్వం పొంది అనేక చోట్ల సత్యనారాయణ తన కళ ప్రదర్శనలు ఇవ్వడం జరిగింది. హుజూరాబాద్ మనవతా కల్చరల్ అసోసియేషన్ లో ఉపాధ్యక్షుడైన తుపాకుల మొగిలయ్య దర్శకత్వంలో రూపొందించబడిన జంగపిల్లి నాటికలో సమ్మయ్య పాత్ర పోషించి అనేక మందిచే ప్రశంసలు అందుకున్నారు. 2006 డిసెంబర్ లో బ్రహ్మంగారి జీవితచరిత్ర నాటికలో పరిపూర్ణయాచారిగా, రైతు –గోపయ్యగా, గోవిందయ్యగా పలు పాత్రలు పోషించి తన నటనాచాతుర్యాన్ని చాటుకున్నారు. కాగా ఆంధ్రప్రదేశ్ సాంస్కృతికశాఖ 2007 సెప్టెంబర్లో 150 సంవత్సరాల ప్ర ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం సిపాయిల తిరుగుబాటుపై నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో నానా సాహెబ్ పాత్ర పోషించి నిజామాబాద్ జిల్లా అప్పటి కలెక్టర్ రామాంజనేయులచే ప్రశంసలను, ప్రశంసాపత్రాన్ని పొందారు. కరీంనగర్, నిజామాబాద్ లో జరిగిన శాతవాహన ఉత్సవాలలో పాల్గొని కలెక్టర్లచే ప్రశంసలు పొంది ప్రశంస పత్రాలు అందుకున్నారు. 2019లో కళాకారుల సభ, ఈ 69 న్యూస్ వారి ఆధ్వర్యంలో సన్మానం, ప్రశంస పత్రాలు పొందినారు. కళా రవళి సోషియో కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో 2021లో ప్రశంసా పత్రం, సన్మానం పొందినారు. అదే సంవత్సరంలో తెలుగు నాటక రంగ పురస్కారం అందుకున్నారు. 2023 ఫిబ్రవరిలో హుజురాబాద్ మండలం పెద్దపాపయ్యపల్లి గ్రామంలో ప్రదర్శించిన తన కళకు ప్రశంసా పత్రం, సన్మానం అందుకున్నారు. 2023 సెప్టెంబర్ లో తెలుగు వెలుగు సాహితీ వేదిక శ్రీ త్యాగరాయ గాన సభ హైదరాబాదు లో సత్యనారాయణ తెలుగు వెలుగు జాతీయ అవార్డు అందుకున్నారు. అదే నెలలో మహానంది జాతీయ పురస్కారం, ప్రశంసా పత్రంతో పాటు సన్మానం పొందినారు. 2014లో అప్పటి కలెక్టర్ ఇతర ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా గ్రామీణ కళామీదుగా అవార్డు అందుకున్నారు. 2008 ఫిబ్రవరిలో శ్రీ కృష్ణరాయబారము, పద్మ నాటికలో నకులుని పాత్రను పోషించడం తనకు మంచి గుర్తింపును తెచ్చిందని సత్యనారాయణ తెలిపారు. కళారంగంలో నన్ను ప్రోత్సహించిన వారికి, సహకరించిన వారికి, ప్రశంసలు, అవార్డులు అందజేసిన కళా సంస్థలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని కళాకారుడు తెల్లోజు సత్యనారాయణ తెలిపారు. గత 45 సంవత్సరాలుగా నాటక కళా రంగంలో రాణిస్తూ ఇప్పటికీ ఔరా అనిపించుకుంటున్న సత్యనారాయణ హుజూరాబాద్ ప్రాంతంతో పాటు జిల్లాలోనే కాక, రాష్ట్రంలోని కళా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు పొందడం ఎంతో గర్వకారణం.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఆర్టీసీ బస్సు - ఒకరు మృతి



**మానకొండూర్(ది క్రైం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం శంషాబాద్ స్టేజి వద్ద గురువారం జాతీయ రహదారిపై వరంగల్ నుండి కరీంనగర్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో కర్క మల్లారెడ్డి(68) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.మల్లారెడ్డి స్వగ్రామంకేశవపట్నంమండలంచింతగట్టుకాగా విషయం విన్న మానకొండూర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మృతుడి భార్య కర్క విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బస్సు డ్రైవర్ కడారి బుచ్చయ్య పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ లక్ష్మీనారాయణ తెలిపారు.

# నవంబర్ 24న మంథనిలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహణ

- జిల్లా ఇంఛార్జి పౌర సంబంధాల అధికారి బి.జగన్
- ప్రజా ప్రభుత్వం పిలిచింది కళా బృందంచే ప్రత్యేక కార్యక్రమం
- మంథని శివ కిరణ్ గార్డెన్స్ లో ఏర్పాట్లు
- ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మంథని ప్రాంతంలో నవంబర్ 24న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఇంఛార్జి పౌర సంబంధాల అధికారి బి.జగన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలనురాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా నవంబర్ 24న రాష్ట్రం నుంచి ప్రజా ప్రభుత్వం పిలిచింది అనే కళా బృందం అంత డప్పుల నాగ రాజు సారథ్యంలో మంథని ప్రాంతానికి విచ్చేసి వివిధ కళా రూపాలలో ప్రభుత్వ కార్యక్రమాలు, గత సంవత్సర కాలంలో సాధించిన విజయాలను తెలుపుతూ కళా ప్రదర్శనలు చేయడం జరుగుతుందని అన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నవంబర్ 24న మంథని శివ కిరణ్ గార్డెన్స్ లో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు ప్రజా ప్రతినిధులు హాజరవుతారని, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ఇంఛార్జి పౌర సంబంధాల అధికారి బి.జగన్ ప్రకటనలో పేర్కొన్నారు.

# డిసెంబర్ 5 లోపు జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీలో ఖాళీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

## - జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ హేమంత్ కుమార్

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపెల్లి జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీలో ఖాళీగా ఉన్న 3 పోస్టుల భర్తీ కొరకు డిసెంబర్ 5 లోపు ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తులు సమర్పించాలని జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ హేమంత్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపెల్లి జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీలో 1 స్టెనో/టైపిస్టు, 1 టైపిస్ట్ కం అసిస్టెంట్, 1 రికార్డు అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వీటి భర్తీకి సంబంధించి నవంబర్ 19న నోటిఫికేషన్ విడుదల చేశామని, నవంబర్ 20 నుంచి డిసెంబర్ 5 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని, డిసెంబర్ 7 లోపు దరఖాస్తులను స్క్రుటిని చేసి, డిసెంబర్ 10 నాడు హాల్ టికెట్లు జారీ చేస్తామని, డిసెంబర్ 14న ఓఎంఆర్ పరీక్ష ఉంటుందని, డిసెంబర్ 16న స్కిల్ టెస్ట్, డిసెంబర్ 20న ఇంటర్వ్యూ ఉంటాయని తెలిపారు. స్టెనో/టైపిస్ట్, టైపిస్ట్ కం అసిస్టెంట్ పోస్టుకు డిగ్రీ, టైప్ రైటింగ్, షార్ట్ హ్యాండ్ హయ్యర్ గ్రేడ్ ఉత్తీర్ణత సాధించాలని, రికార్డ్ అసిస్టెంట్ పోస్టుకు పదవ తరగతి పాసైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, అభ్యర్థులకు తెలుగు భాష పై పట్టు ఉండాలని, సెప్టెంబర్ 1, 2024 నాటికి నాలుగు సంవత్సరాలు పూర్తికాని అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని, ఎస్సీ ఎస్టీ బీసీ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు ఐదు సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాల సడలింపు ఉందని అన్నారు.ఆసక్తిగల అభ్యర్థులు డిసెంబర్ 5 ,2024 సాయంత్రం ఐదు గంటల లోపు చేరేలా తమ దరఖాస్తులను రిజిస్టర్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా మాత్రమే పంపాలని, నేరుగా దరఖాస్తులు తీసుకోవడం జరగదని లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ ప్రకటనలో పేర్కొన్నారు.

# మత్స్యశాఖ దినోత్సవం సందర్బంగా జెండా ఆవిష్కరణ



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో జాతీయ మత్స్యశాఖ దినోత్సవం సందర్భంగా గ్రామంలో ముదిరాజ్ కులస్తులతో స్థానిక నాయకులతో కలిసి మత్స్యకార సంఘం గ్రామ అధ్యక్షుడు కలవెన రాజయ్య మత్స్యశాఖ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మత్స్యకార సంఘం గ్రామ అధ్యక్షుడు కలవేన రాజయ్య, మత్స్యకార కుల పెద్దమనిషి కలవేన సంపత్ మాట్లాడుతూ కుంటలు చెరువులు కబ్జాకు గురి అవుతున్నాయని కలెక్టర్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, కబ్జాకు గురైన చెరువులను, కుంటలను సర్వే చేయించి ముదిరాజ్ కులస్తులను ఆదుకోవాలని చాపలు పట్టుకుని జీవిస్తున్నామని మా కులవృత్తిని కాపాడాలని కోరారు. జెండా ఆవిష్కరణలో ముదిరాజ్ సంఘ నాయకులు కలవేన శ్రీనివాస్, చాట్ల సదయ్య, కలవేన శ్రీనివాస్, కలవేన రాజు, శానవేన నాగరాజు, కలవేన రాము, కలవేన ఓదెలు, కలవేన మల్లయ్య, చొప్పరి శంకర్, కలవేనా శంకర్,సుతారికలవేన శ్రీనివాస్,కుమారస్వామి, సంతోష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# టీ డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా భూపతి సంతోష్ ఎన్నిక..



**జమ్మికుంట నవంబర్ 21 (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా భూపతి సంతోష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా అధ్యక్షులు తిరుపతిరెడ్డి, కార్యదర్శి కుడుతాడి బాబురావు ల ఆధ్వర్యంలో ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి సంతోష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా రానున్న రోజులలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టు ఏరుకుంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, యూనియన్ అభివృద్ధికి సహకరిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తిరుపతి రెడ్డి,కార్యదర్శి కుడుతాడి బాపురావు, ఉపాధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య, వెంకట్రాజ్యం సహాయ కార్యదర్శి దొడ్డ రాజేంద్రప్రసాద్, సౌడమల్ల యోహాన్, ఏబుషి సంపత్, ఖాజా ఖాన్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి స్కూల్‌లో శ్రీకాంత్ డెంటల్ వారి ఉచిత వైద్య శిబిరం

- కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి
- ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 21:** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో బుధవారం రోజున కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో శ్రీకాంత్ డెంటల్ హాస్పిటల్, గోదావరి ఖని వారిచే ఉచిత డెంటల్ వైద్య శిబిరాన్ని డా.రేణుక (బి.డి.ఏ స్),డా. సిరి చందన, డా.శివ కృష్ణ (బి .డి .ఏస్) లచే ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరం ద్వారా సుమారు 950 మంది విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఈ సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమం లో విద్యార్థిని విధ్యార్థులకు నోటి ఆరోగ్యం, సంపూర్ణ ఆరోగ్యంకు రక్ష అని తెలిపారు. దంత సమస్యలు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపి, ప్రతి ఒక్కరూ రోజుకు రెండు సార్లు బ్రష్ చేయాలని సూచించారు. అలాగే ప్రతి ఆరు నెలల కొకసారి దంత వైద్యుని కలవాలని సూచించారు. దంత సంభందిత వ్యాధులతో బాధపడుతున్న పిల్లలకు ఉచితంగా టూత్ పేస్ట్ మరియు మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి మరియు ఉపాధ్యాయిని, ఉపాద్యాయులు, విద్యార్తిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

## - పండుగ సాయన్న స్ఫూర్తితో హక్కుల కోసం పోరాడుదాం
## - ముదిరాజ్ సంఘం అంబాల గ్రామ శాఖ అధ్యక్షుడు బోయిని రవీందర్



**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ ):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం అంబాల గ్రామంలో నవంబర్ 21 ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ కులస్తులందరూ జై ముదిరాజ్ జై జై ముదిరాజ్, పండగ సాయన్న అమర్ రహే అను నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ తీశారు. ముదిరాజ్ మహిళలు కోలాటం ఆడుతూ నృత్యం చేస్తూ ఆడి పాడి ఉత్సాహంగా ఆవిర్భావ దినోత్సవాన్ని ఒక పండుగలాగా సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ముదిరాజ్ సంఘ భవనం వద్ద ముదిరాజ్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు బోయిని రవీందర్ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ లలో అత్యధిక జనాభా కలిగిన కులం ముదిరాజ్ కులం అని, కానీ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, సాంస్కృతిక, క్రీడా తదితర రంగాలలో నేటికీ ముదిరాజులకు తగిన ప్రాధాన్యం లభించట్లేదని ముదిరాజులకు అవకాశం కల్పిస్తే ఎక్కడ తమను అధిగమించి రాజ్యాధికారం చేజిక్కించుకుంటారేమో అన్న భయంతో పాలకులు ముదిరాజ్ కులం పై వివక్ష చూపి వారిని ఎదగనివ్వకుండా కుట్రలు పన్నుతున్నారని, అలాంటి కుట్రలు అన్నిటిని చేదించాలంటే ముదిరాజులంతా ఐకమత్యంగా ఉండి మన హక్కుల కోసం పోరాటం చేయాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపుగా 60 లక్షల పైచిలుకు జనాభా ఉన్న ముదిరాజ్ కులస్తులకు రాజకీయంగా అవకాశాలు కల్పించక వారిని కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుని పాలకులంతా దగా చేస్తున్నారని, బీసీ రిజర్వేషన్ ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలలో కూడా జనాభాపరంగా మొదటి స్థానంలో ఉన్నా, సీటు మాత్రం తమకు కేటాయించకుండా, మంత్రి పదవుల్లో కూడా తమ కులానికి ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వకుండా తమను, తమ కులాన్ని అణిచివేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఈ పాలకుల మోసాలను, కుట్రలను తిప్పి కొట్టాలంటే ఒక్కటే మార్గం అని అది ముదిరాజులంతా ఐక్యమవ్వటం అని పేర్కొంటూ, ఒకసారి చరిత్ర తిరగేసి చూస్తే పండుగ సాయన్న అనే పోరాటయోధుడు ముదిరాజుల కోసం వారికి సామాజిక, రాజకీయ, విద్యా, ఉపాధి తదితర రంగాలలో తగిన ప్రాధాన్యత కల్పించాలని మన హక్కుల కోసం పోరాడాడని అందు కారణంగానే ముదిరాజులందరూ ఏకమయితే రాజకీయంగా తమకు మనుగడ ఉండదు అనే అక్కసుతో ఆనాటి పాలకులు కుట్ర చేసి పండుగ





సాయన్నను అంతమొందించారని, అటువంటి వీరున్ని స్ఫూర్తిగా తీసుకొని ముదిరాజులంతా తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు బోయిని రవీందర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు సంగిని జనార్ధన్, కుల పెద్ద మనుషులు బోయిని సారయ్య, బోయిని సారంగపాణి, గుండ్ర రాజు, గంధసిరి శ్రీకాంత్, ముదిరాజ్ కులానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 50 పడకల భవన నిర్మాణానికి ప్రణాళికలు తయారు చేయాలి

## - టి.జి.ఎం.ఎస్.ఐ.డి.సి పనులపై సంబంధిత అధికారులతో రివ్యూ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి, నవంబర్ -21: ( ది క్రైమ్ న్యూస్ ):** పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి వద్ద మరో 50 పడకల భవన నిర్మాణానికి సంబంధించి ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో జరుగుతున్న భవన నిర్మాణాల పురోగతి , టి.జి.ఎం.ఎస్.ఐ.డి.సి పనుల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ గోదావరిఖని జనరల్ ఆసుపత్రి, మంథని, పెద్దపల్లి, నంది మేడారం పరిధిలో జరుగుతున్న ఆసుపత్రి నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రి నిర్మాణ పనుల స్థితిగతుల పై సమీక్షించిన కలెక్టర్ వేగవంతంగా వాటిని పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు జారీ చేశారు. అనంతరం పెద్దపెల్లి జిల్లా ఆసుపత్రి ను తనిఖీ చేసిన కలెక్టర్ స్థలం అందుబాటులో ఉన్నందున మరో 50 పడకల భవన నిర్మాణానికి అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టి.జి.ఎం.ఎస్.ఐ.డి.సి ..ఎస్ ఇ దేవేందర్, డీఈ రవీందర్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# గత ఏపీ సర్కార్‌కు చుట్టుకుంటోన్న అదాని వ్యవహారం

## - సోలార్ విద్యుత్ కొనుగోలుకు భారీ డీల్ కు యత్నం!!
## - ప్రభుత్వ అధికారులకు పెద్ద మొత్తంలో లంచం ఇచ్చేందుకు ప్రయత్నం
## - అమెరికా విచారణ సంస్థ ఎఫ్ బీఐ వెల్లడి

**అమరావతి,(ది క్రైమ్ న్యూస్):** దేశంలోని ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీకి సంబంధించిన ఓ వ్యవహారం దేశవ్యాప్తంగా దుమారం రేపుతోంది. సోలార్ విద్యుత్ కొనుగోలుకు సంబంధించిన ఓ భారీ డీల్ కుదుర్చుకునేందుకు.. ప్రభుత్వ అధికారులకు పెద్ద మొత్తంలో లంచం ఇచ్చేందుకు ప్రయత్నించారంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై అమెరికాకు చెందిన ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్- ఎఫ్‌బీఐ విచారణ చేపట్టింది. ఈ వివాదాస్పద వ్యవహారం క్రమంగా.. ఆంధ్రప్రదేశ్ గత సర్కార్ కు చుట్టుకుంటోంది. 2019- 2024 మధ్య అధికారంలోని ప్రభుత్వంతో గౌతమ్ అదానీ.. ఈ చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు నడిపినట్లు అమెరికా విచారణ సంస్థ ఎఫ్‌బీఐ పరిశోధనలో వెల్లడైంది. ఇందుకోసం.. దాదాపు రూ.1,750 కోట్లు చేతులు మారినట్లు అమెరికా విచారణ సంస్థ.. ఆ దేశ కోర్టుకు సమర్పించిన ఫైలింగ్ లో వెల్లడిరచింది. లాభదాయకమైన సౌరశక్తి సరఫరా ఒప్పందాలను పొందేందుకు భారత ప్రభుత్వ అధికారులకు రూ. 2.029 కోట్లు లంచం ఇచ్చినందుకు అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ, అతని మేనల్లుడు సాగర్ అదానీ, మరో ఆరుగురు వ్యక్తుల ప్రయత్నించినట్లు ఎఫ్‌బీఐ ఆరోపించింది. ఈ వ్యవహారంలో మరింత లోతైన దర్యాప్తు చేపడతామని ప్రకటించిన అమెరికా విచారణ సంస్థ.. ప్రాథమిక నివేదికను కోర్టుకు అందించింది. ఈ కుట్రలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని కీలక వ్యక్తి సహకారం ఎక్కువగా ఉందన్న ఎఫ్‌బీఐ.. తేదీలతో సహా వారి మధ్య భేటీలను వెల్లడిరచి, ఆశ్చర్యపరిచింది. భారత్ లో అతిపెద్ద సోలార్ ఎనర్జీ ప్రాజెక్టును దక్కించుకునేందుకు గౌతమ్ అదానీ, అతని మేనల్లుడు సహా మరో ఆరుగురు.. ప్రభుత్వ అధికారులకు లంచాలు ఇవ్వజూశారని అమెరికాకు చెందిన ఎఫ్‌బీఐ ఆరోపిస్తోంది. అయితే.. ఈ ఒప్పందాలను చూపించి బ్యాంకులు, ఇన్వెస్టర్లను తప్పుడు సమాచారంతో మోసం చేసి నిధులు సమీకరించేందుకు ప్రయత్నించారనేది ప్రధాన ఆరోపణ. ఇందులో అమెరికా ఇన్వెస్టరు సైతం ఉండడంతో.. తమ దేశ పెట్టుబడిదారుల్ని మోసం చేస్తున్నారన్న కారణంతో అమెరికా దర్యాప్తు ప్రారంభించింది. ఈ దర్యాప్తునకు సంబంధించిన అంశాలను తెలుపుతూ.. కోర్టులో ఎఫ్‌బీఐ ఫైలింగ్ చేసింది. రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలు.. అదానీ గ్రీన్ ఎనర్జీ గ్రూప్ నుంచి విద్యుత్ కొనుగోలు చేసేలా ఒప్పందాలు చేసుకోవాలి. ఇందుకోసం ప్రభుత్వంలోని కీలక వ్యక్తుల సహకారం కోరిన అదానీ, ఇతర నిందితులు.. ప్రతిగా భారీగా లంచాలు ఆఫర్ చేసినట్లు చెబుతున్నారు. ఇందులో భాగంగా.. భారత ప్రభుత్వంలోని వ్యక్తులకు రూ.2,029 కోట్లు లంచంగా ఇచ్చేందుకు ప్రయత్నించారని ఎఫ్‌బీఐ నివేదికలో పేర్కొంది. విద్యుత్ పంపిణీ సంస్థలు కుదుర్చుకునే ఒప్పందాలతో అదానీ గ్రీన్ ఎనర్జీ, దాని అనుబంధ సంస్థలకు పెద్ద మొత్తంలో లాభం చేకూరుతుందని పేర్కొంది. అలాగే.. సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థల మధ్య విద్యుత్ విక్రయ ఒప్పందం ( కుదుర్చేందుకు అదానీ స్వయంగా ప్రయత్నించారు. ఇందుకోసం.. అతను ఆంధ్రప్రదేశ్ లోని అత్యున్నత స్థాయి కార్యనిర్వహాక వ్యక్తిని కలిశారు అని అమెరికా విచారణ సంస్థ ఎఫ్ బీఐ స్పష్టంగా వెల్లడిరచింది. ఇక్కడే అసలు విషయం పూర్తిగా వెల్లడైంది. అమెరికా విచారణ సంస్థ తేదీలతో సహా తెలిపినట్లుగా..2021లో గౌతమ్ అదానీ వ్యక్తిగతంగా నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిశారు. నాడు విద్యుత్ సరఫరా ఒప్పందాలపై చర్చలు జరిగినట్లు ప్రభుత్వం తెలపగా.. దాదాపు ఏడు మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలుకు ముఖ్యమంత్రి జగన్ అంగీకారం తెలుపారు. ఇది.. భారత్ లోని మరే ఇతర రాష్ట్రాలు చేసుకోలేనంత భారీ ఒప్పందంగా.. అమెరికా ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ వెల్లడిరచింది.

# మన్ కీ బాత్ తరహాలోనే ఏపీలో వినూత్న కార్యక్రమం

### ప్రజలతో నేరుగా మాట్లాడనున్న ముఖ్యమంత్రి
### సంక్రాంతి నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమయ్యే అవకాశం

**అమరావతి,(ది క్రైమ్ న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్వహిస్తున్న మన్ కీ బాత్ తరహాలోనే ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ప్రజలతో నేరుగా మాట్లాడనున్నారు. సంక్రాంతి నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం దీనిపై చర్చలు జరుగుతున్నాయి. ఆయన హయాంలోనే 1995 నుంచి 2004 మధ్య డయల్ యువర్ సీఎం నిర్వహించారు. ఇప్పుడు మన్ కీ బాత్, డయల్ యువర్ సీఎం కార్యక్రమాల కలయిక ద్వారా ప్రజలతో మమేకం అయ్యేందుకు ఆయన సిద్ధమవుతున్నారు. త్వరలోనే ప్రజలతో ముఖా ముఖి సమావేశాలు నిర్వహించనున్నట్లు అసెంబ్లీ వేదికగా సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆడియో గానీ వీడియో విధానంలో గానీ ఈ కార్యక్రమం నిర్వహించే అవకాశం ఉంది.

# పదో తరగతి పబ్లిక్ పరీక్షలు తెలుగులోనూ రాసుకోవచ్చు

### కీలక నిర్ణయం తీసుకున్న ఏపీ విద్యాశాఖ

**అమరావతి,(ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు విద్యాశాఖ తీపికబురు చెప్పింది. వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు వారి సౌలభ్యాన్ని అనుసరించి తెలుగు లేదా ఆంగ్ల మాధ్యమాల్లో పరీక్షలు రాసుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ఈ మేరకు తెలియజేస్తూ విద్యాశాఖ ప్రకటన జారీ చేసింది. టెన్త్ పబ్లిక్ పరీక్షలకు ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసే సమయంలో విద్యార్థులు మాధ్యమాన్ని ఎంపిక చేసుకోవచ్చని, ఇప్పటికే దరఖాస్తులు సమర్పించిన వారు కావాలంటే ఐచ్ఛికాన్ని మార్చుకోవచ్చని సూచించింది. గత ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 1 నుంచి 6 తరగతుల విద్యార్థులను ఒకేసారి ఆంగ్ల మాధ్యమంలోకి మార్చుతూ 2020-21లో ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే.అయితే ఆంగ్ల మాధ్యమం అమలుపై సుప్రీంకోర్టులో కేసు దాఖలైనందున 'ఇంగ్లిష్ మీడియం' అని వాడకుండా 'ఒకే మాధ్యమం' ఉండాలని కోర్టు ఆదేశించారు. అనధికారికంగా ఆంగ్ల మాధ్యమమే అన్నట్లు వ్యవహరించారు. దీంతో ఒక్కో తరగతి ఆంగ్ల మాధ్యమంలోకి మార్చుతున్నట్లు ప్రకటిస్తూ, పదో తరగతిలోకి వచ్చిన విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంలోనే పరీక్షలు రాయాలనే నిబంధన పెట్టారు. ఒకే మాధ్యమం అమలు చేయాలని చెప్పడం మినహా ఏ మాధ్యమం అనేది కోర్టు స్పష్టంగా చెప్పకపోవడంతో గందరగోళం నెలకొంది. దీంతో చాలా పాఠశాలల్లో తెలుగు, ఆంగ్ల మాధ్యమాలను కొనసాగించారు. ఇలా తెలుగు మాధ్యమంలో చదివిన విద్యార్థులు తెలుగులో పరీక్షలు రాసేందుకు అవకాశం ఇవ్వాలంటూ ప్రధానోపాధ్యాయులు కోరడంతో కూటమి సర్కార్ ఈ ఒక్క ఏడాదికి అనుమతివ్వాలని నిర్ణయం తీసుకుంది.ప్రస్తుత విద్యా సంవత్సరానికి రాష్ట్రవ్యాప్తంగా పదోతరగతి చదువుతున్న విద్యార్థులు 6.20 లక్షల మంది ఉన్నారు. ఇప్పటి వరకు ఆన్‌లైన్ నామినల్ రోల్స్‌లో 4.94 లక్షల మంది విద్యార్థుల వివరాలను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు నమోదు చేశారు. ఇందులో 39 వేలకుపైగా విద్యార్థులు తెలుగు మాధ్యమంలో పరీక్షలు రాస్తారని తెలిపారు. గత ప్రభుత్వం అన్ని పాఠశాలల్లోనూ ఆంగ్ల మాధ్యమం అమలవుతున్నట్లు రికార్డుల్లో నమోదు చేసింది. క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి వేరేగా ఉంది. విద్యార్థులకు ద్విభాష పాఠ్యపుస్తకాలు ఇస్తున్నందున చాలాచోట్ల తెలుగులోనే పాఠాలు చెబుతున్నారు. ఇక విద్యార్థులు కూడా మాతృభాషలోనే చదువుతున్నారు. ఒకేసారి తెలుగు మాధ్యమం నుంచి ఆంగ్ల మాధ్యమంలోకి మార్పు చేయడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక పదో తరగతికి వచ్చిన తెలుగు మీడియం పిల్లలు ఇంగ్లిష్ మీడియంలో పరీక్షలు రాయాలంటే ఇబ్బంది పడుతున్నారు. దీనిని గుర్తించిన విద్యాశాఖ ఈ ఏడాదికి తెలుగు మీడియంలో పబ్లిక్ పరీక్షలు రాసేందుకు అవకాశం ఇచ్చింది. పబ్లిక్ పరీక్షల ఫీజును నంబరు 26 వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా చెల్లించేందుకు అవకాశం ఉంది.

# రాజకీయాలకు పోసాని గుడ్ బై..

### చచ్చే వరకు ఎవ్వరి గురించి మాట్లాడనని వ్యాఖ్యలు

**అమరావతి,(ది క్రైమ్ న్యూస్):** సినీ నటుడు, వైసీపీ నేత పోసాని కృష్ణ మురళి సంచలన ప్రకటన చేశారు. ఇకపై తాను రాజకీయాల గురించి మాట్లాడనని చెప్పారు. తన జీవితాంతం రాజకీయాల జోలికి వెళ్లనని అన్నారు. ఇన్నేళ్ల జీవితంలో తాను ఎవరికీ తల వంచలేదని ఆడవాళ్లనే ఇష్టం వచ్చినట్టు తిడుతున్నారు నన్ను తిట్టరా అని ఆవేదన వ్యక్తం చేశారు. అవేవీ తాను పట్టించుకోనని చెప్పారు. తనను అందరికంటే ఎక్కువగా పొగిడిరది చంద్రబాబే అని అన్నారు. చంద్రబాబును ఎంతో గౌరవించానని అన్నారు. ఆయన చేసేవి చాలా మంచి పనులు అని ఓ లిస్టు కూడా రాసుకున్నానని తెలిపారు. ఆయన పొరపాట్లు చేసినప్పుడు విమర్శలు చేశానని అన్నారు. ఇన్ని సంవత్సరాల పాటు తనను ఆదరించారని కానీ ఈ రోజు నుండి తాను చనిపోయేవరకు తన కుటుంబం కోసమే మాట్లాడతానని స్పష్టం చేశారు. ఏరాజకీయ నాయకుని గురించి మాట్లాడనని చెప్పారు. తనకు మోడీ అంటే చాలా ఇష్టమని అవసరమైతే ఆయనను పొగుడుతానని అన్నారు. వైఎస్ జగన్ అంటే తనకు చచ్చేంత అభిమానం అని ఆయన తనకు ఎంతో గౌరవం ఇచ్చారని అన్నారు. అయినప్పటికీ ఇకపై జగన్ గురించి కానీ చంద్రబాబు గురించి కూడా మాట్లాడనని తెలిపారు. తాను ఎప్పుడూ డబ్బులు తీసుకుని రాజకీయ పార్టీలకు సపోర్ట్ చేయలేదని అన్నారు.

# ఏపీలో బిచ్చగాళ్ల మాఫియా..!

### బెగ్గింగ్ ముఠాల్లో పిల్లలే సమిధలు
### నారా లోకేష్ ఆదేశాలతో గుట్టు రట్టు

**అమరావతి,(ది క్రైమ్ న్యూస్):** ఏపీలో పిల్లలను భిక్షాటన చేయిస్తున్న మాఫియా ఆట కట్టించేందుకు అధికారులు రంగంలోకి దిగారు.వ్యవస్థీకృత మాఫియా ఉన్నట్లుగా పోలీసులు భావిస్తున్నారు.చిన్న పిల్లలను కిడ్నాప్ చేసి వారితో బిచ్చమెత్తించి ఆ డబ్బులు తాము వాడుకునే రాక్షసుల గురించి సినిమాల్లోనే చూసి ఉంటాం. కానీ నిజంగానే అలాంటి మాఫియా ఉంది. ఏపీలో ఇలాంటి మాఫియాను గుర్తించారు. వారిని పట్టుకునేందుకు అధికారులు రంగంలోకి దిగారు. చిన్న పిల్లవాడు ఒంటి నిండా రంగు పూసుకుని గాంధీ అవతారంలో రోడ్డుపై కునికి పాట్లు పడుతున్న వీడియోను ఓ వ్యక్తి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఆ వీడియో చూసి నారా లోకేష్ చలించిపోయారు. వెంటనే ఎవరో ఏంటో తెలుసుకోవాలని.. ఎందుకు అలా భిక్షాటన చేయాల్సి వస్తుందో గుర్తించాలని ఆదేశించారు. కర్నూలులో ఆ పిల్లవాడి కోసం వెదుకుతున్న పోలీసులకు అలాంటి వారు చాలా చోట్ల కనిపించారు. శరీరానికి రంగు పూసుకుని భిక్షాటన చేస్తున్న మరి కొందరు చిన్నారులను గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకుని, వివరాలు సేకరించారు. అంతా వ్యవస్థీకృతంగా జరుగుతున్న మాఫియాగా గుర్తించారు. ఆ పిల్లల తల్లిదండ్రులను గుర్తించి వారికి అప్పగించారు. అయితే ఈ బిచ్చగాళ్ల మాఫియా వెనుక ఉన్నది ఎవరో బయటకు లాగేందుకు ఆపరేషన్ ప్రారంభించారు. నిజానికి ఒక్క కర్నూలులోనే కాదు రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి బిచ్చగాళ్ల మాఫియాలు ఉంటాయి. అన్ని రకాల వయసుల వాళ్లు ఇందులో ఉంటారు. చంటి బిడ్డలను వేసుకుని కొంత మంది మహిళలు రోడ్డు మీదకు వస్తారు. నిండు గర్భిణి వేషంతో మరికొంత మంది వస్తారు. రూపాయి చేయని పెన్నును పది రూపాయలు పెట్టి కొనాలని దీనంగా అడిగేవారూ ఉంటారు. ఇదంతా ఓ బెగ్గింగ్ మాఫియా అని చాలా మందికి తెలుసు. అయినా కొంత మంది డబ్బులు ఇస్తూంటారు. పోలీసులు పట్టించుకోరు. ఈ మాఫియాను నడిపే వ్యక్తులు లక్షలు వెనకేసుకుంటూ ఉంటారు. పిల్లల్ని పావులుగా పెట్టుకుంటూ ఉంటారు. బెగ్గర్లు లక్షాధికారులుగా ఉన్నారని అనేక చోట్ల నుంచి వార్తలు వస్తున్నాయి. ముంబైలో ఒక్కో బెగ్గర్ లక్షలు సంపాదిస్తారు. లక్నోలో బెగ్గర్లకు ఐ ఫోన్లు కూడ ఆంటాయి. అక్కడ ఓ మాఫియాలాగా వ్యవస్థీకృతంగా ఉందో లేదో ఏపీలో మాత్రం పిల్లల జీవితాలను నాశనం చేస్తూ.. ఏమీ తెలియని వయసులో కూడా వారి ఒంటికి రంగులేసి భిక్షాటనకు పంపుతున్నారు. ఈ మాఫియాపై ఉక్కుపాదం మోపేందుకు రాష్ట్ర వ్యాప్తంగా దాడులు చేసే అవకాశాలు ఉన్నాయి.

## సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి

# ప్రాతినిధ్య సంఘం ప్రతినిధులతో సమావేశం

- కార్పొరేట్ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం
- ప్రాతినిధ్య సంఘం ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం
- రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 21:** రామగుండం-త్రీ , అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో ప్రాతినిధ్య సంఘం ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు తో ప్రాతినిధ్య సంఘం ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో వివిధ హొదాలలో ఉన్న ఖాళీలను అడ్రియాల ప్రాజెక్ట్ ఉద్యోగులతో భర్తీ చేయడం, ఓ.సి.-టు లోని దంపర్లు, డోజర్లలో ఎయిర్ కండిషనర్ మరమ్మత్తులు చేయడం, సెంటినరీ కాలనీ నుండి గోదావరి ఖని వరకు ప్రస్తుతం ఉన్న రహదారిని 4 లైన్ల రహదారిగా విస్తరించడం, సెంటినరీ కాలనీలో ఎదుర్కొంటున్న నీటి సరఫరా సమస్యను అధిగమించడం, సి.హెచ్.పి. ఉద్యోగులకు 2023-24 సంవత్సరానికి సంబంధించిన స్పెషల్ ఇన్సెంటివ్ చెల్లించడం, నెలవారి ఇన్సెంటివ్ చెల్లించడం, ఉత్పత్తి నెలలలో ఉద్యోగులను ప్రోత్సహించడం కోసం స్పెషల్ ఇన్సెంటివ్, అడ్రియాల గనిలో త్రాగునీటి సరఫరా కోసం అదనంగా ఇంకొక ఆర్.ఓ. ప్లాంట్ ఏర్పాటు చేయడం, జి.యం. కార్యాలయంలోని వివిధ విభాగాల ఉద్యోగుల కోసం నూతన ఫర్నిచర్, ప్రత్యేక క్యాబిన్లు ఏర్పాటు చేయడం, ప్రధాన రహదారి నుండి సి.హెచ్.పి. మ్యాన్ వే వరకు ఉద్యోగుల రాకపోకల కోసం ప్రత్యేక దారి ఏర్పాటు చేయడం, ప్రస్తుత ప్రధాన రహదారి ఎత్తుకు అనుగుణంగా వివిధ కాలనీల అంతర్గత రోడ్లు నిర్మించడం, ఇ.పి.ఆపరేటర్లకు గ్రేడ్ పదోన్నతి కల్పించడం లాంటి పది అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జి.యం.లు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పొరేట్ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు గడ్డం తిరుపతి, ఎ.రామారావు, సాయికృష్ణ, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర బాబు, ఎస్వోటు జిఎంలు జి.రఘుపతి, బి.సత్యనారాయణ, ప్రాజెక్ట్ అధికారులు కొలిపాక నాగేశ్వరరావు, సీహెచ్. వెంకటరమణ, డిజిఎం కె.చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, వివిధ గనుల, విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రత్యేకమైన చొరవ తీసుకోవాలి

- జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ పోతరవేని క్రాంతి






**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 21:** ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకొని మత్స్యశాఖ పెద్దపెల్లి జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి ఆధ్వర్యంలో మంథని లోని బోయినపేట నుండి అంబేద్కర్ చౌక్ వరకు ర్యాలీగా వచ్చి పలు విన్యాసాలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సవాలు జరుపుకోవడం జరిగింది.. ఈ సందర్భంగా మత్స్యశాఖ పెద్దపెల్లి జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి మాట్లాడుతూ ప్రస్తుత రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంలో మత్స్య కార్మికుల సహకారం ఎంతో ఉందని సరైన రీతిలో ప్రభుత్వ పథకాలను ఏర్పాటు చేసి మత్స్య కార్మికులను ఆదుకోవాలని అంతేకాకుండా ప్రతి సంవత్సరం నాసిరకం చేప పిల్లలతో మత్స్యకారులు ఎన్నో రకాలుగా నష్టపోతున్నారు దీనికి బదులుగా నగదు పంపిణీ కార్యక్రమం చేపట్టాలి లేనియెడల ఉత్తమమైన చాప పిల్లను సకాలంలో మత్స్యకారులకు అందించాలని తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా మత్స్యకారులకు సంబంధించి ఇన్సూరెన్స్ లో మరియు చేయూత కోసం ప్రభుత్వం ఆలోచన చేసి వీరి ఉన్నతికి కావలసిన ప్రణాళికను ఏర్పాటు చేయవలసిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో సబ్బని సమ్మయ్య, పోలు కనుక రాజ్,అంకరి కుమార్, గంధం వెంకట స్వామి, బయ్యా రాజేష్, కుంట బద్రి, సబ్బనీ సంతు, బొజ్జ శ్రీనివాస్, డిష్ రాజ్, పోలు శివ, మబ్బు నాగరాజ్, గుండా సాగర్, పొలు కృష్ణా, బయ్య జగదీష్, నడిపిరాజ్, జడిగల లక్ష్మణ్,అంకరి శివ పెద్ద ఎత్తున మత్స్య కారులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారికి కెనరా బ్యాంక్

# భారీ విరాళం

**అమరావతి,(ది క్రైమ్ న్యూస్):** తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు విరాళం ఇచ్చేందుకు తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో కియోస్క్ మెషిన్ ను టీటీడీ ఏర్పాటు చేసింది. ఈ మిషన్ను టీటీడీ అడిషనల్ ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి బుధవారం దాన్ని ప్రారంభించారు. ఈ మెషిన్ను కెనరా బ్యాంకు టీటీడీకి విరాళంగా అందజేసింది. ఈ మిషన్ల ద్వారా భక్తులు ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు సులభతరంగా విరాళం అందించవచ్చని టీటీడీ పేర్కొంది. రూ. 1 నుంచి రూ. 99,999 వరకు తమ తోచినంత మొత్తాన్ని భక్తులు కియోస్క్ మెషన్ లో క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి యూపిఐ ద్వారా విరాళంగా ఇవ్వవచ్చు. టీటీడీని పూర్తిగా డిజటల్కైజేషన్ చేయడంలో భాగంగా ఈ మిషన్ ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కియోస్క్ మిషన్లను ఏర్పాటు చేస్తామన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు లోకనాథం, రాజేంద్ర, కెనరా బ్యాంకు డీజీఎం రవీంద్ర అగర్వాల్, ఏజీఎం నాగరాజు రావు, తిరుమల బ్రాంచ్ మేనేజర్ రాఘవన్ పాల్గొన్నారు. ఇక తిరుమలలో బుధవారం ఉదయం శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీ రామచంద్ర మూర్తి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.2021లో శ్రీరాములు వారి విగ్రహానికి సంబంధించిన ఎడమ చేయి మధ్య వేలి భాగంలో చిన్నపాటి భిన్నం ఏర్పడినట్లు గుర్తించారు. అప్పట్లో ఈ వేలుకు బంగారు కవచాన్ని తొడిగి ఏర్పడిన భిన్నాన్ని సవరించారు. ఇలాంటి చిన్నపాటి భిన్నాలు ఉత్సవమూర్తులకు ఏర్పడినప్పుడు 12ఏళ్లకు ఓసారి నిర్వహించే మహా సంప్రోక్షణ కార్యక్రమంలో సవరించడం పరిపాటి.అయితే మహా సంప్రోక్షణ కార్యక్రమం 2018లో టీటీడీ నిర్వహించింది. తర్వాత మహా సంప్రోక్షణ కార్యక్రమం 2030లో జరగనుంది. దీనికి ఐదేళ్లకు పైగా సమయం ఉన్న కారణంగా జీయర్ స్వాములు ఆగమ సలహాదారులు, అర్చకులత కూడిన కమిటీ ఇటీవల బ్రహ్మోత్సవ సమయంలో ప్రస్తుత అధికారుల ద్రుష్టికి తీసుకురాగా..సదరు సంప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులు కోరారు. ఈ కమిటీ నిర్ణయించిన మేరకు చిన్నపాటి భిన్నాలను ఆగమోక్తంగా సవరించేందుకు మంగళ, బుధవారాల్లో శ్రీరాములవారి ఎడమ చేయి అంగులీ సంధాన సంప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రస్తుత టీటీడీ యాజమాన్యం అంగీకరించింది. ఈ కార్యక్రమం ద్వారా ఉత్సవ విగ్రహాలకు ఎలాంటి దోషం ఉండదని కమిటీ తెలిపింది.

# ఏపీపై అల్పపీడన ప్రభావం..

## పలు జిల్లాల్లో భారీ వర్షాలు



**అమరావతి,(ది క్రైమ్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ లో మరోసారి భారీ వర్షాలు కురుస్తాయని చెబుతోంది వాతావరణశాఖ. అండమాన్ సముద్రంలో నేడు ఉపరితల ఆవర్తనం ఏర్పడనున్నట్లు చెప్పింది. ఈ ప్రభావంతో ఈనెల 23న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని అంచనా వేస్తున్నారు. ఆ తర్వాత రెండు రోజుల్లో ఈ అల్పపీడనం వాయుగుండంగా మారుతుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈనెల 24వ తేదీ నుంచి అల్పపీడన ప్రభావంత తమిళనాడు, కేరళలో విస్తారంగా, దక్షిణ కోస్తా, రాయలసీమలో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరశాఖ తెలిపింది. కాగా రైతులను ఇప్పటి నుంచే వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేడు, శుక్రవారం, శనివారం ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో వర్షాలు పడవని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. మరోవైపు రాష్ట్రంలో చలి తీవ్రత మరింత పెరిగింది. అలాగే రాత్రి ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీలు తక్కువగా నమోదయ్యాయి. రాత్రిపూట ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ఉదయం 10గంటల వరకు కూడా చాలా ప్రాంతాల్లో పొగ మంచు కమ్ముకుంటోంది. పగటి సమయంలో ఉష్ణోగ్రతలు కూడా క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తరాంధ్రలో చలి తీవ్రత తీవ్రంగా పెరిగింది. ఉమ్మడి విశాఖ మన్యంలో జనాన్ని చలి వణికిస్తోంది. మంగళవారం డుంబ్రిగుడలో 8.2, జి. మాడుగులలో 8.4, అరకులోయలో 8.5, పాడేరులో 10.9, ముంచంగిపుట్టులో 10.9, చింతపల్లిలో 11.3, గూడెంకొత్తవీధిలో 11.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయ్యింది. ఇక తెలంగాణలో కూడా చలి తీవ్రత భారీగా పెరిగింది. హైదరాబాద్ సహా అన్ని జిల్లాల్లో చలి తీవ్రత పెరిగింది. హైదరాబాద్ తోపాటు నగర శివార్లలో ఉష్ణోగ్రతలు 12 డిగ్రీలకు పడిపోయాయి. చలి తీవ్రతతో నగర వాసులు వణుకుతున్నారు. ఉదయం స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు, ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 10 అయినా జనాలకు బయటకు రాలేపోతున్నారు. తెలంగాణలోని ఏజెన్సీ మండలాల్లో చలి పెరిగింది. గ్రామాల్లో తెల్లవారుజామున కురుస్తున్న మంచుతో బయటకు వెళ్లేందుకు జనాలు భయపడుతున్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట



**ముత్తారం.నవంబర్.21.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల కేంద్రంలోని వెంకటలక్ష్మి గార్డెన్ లో గురువారం సాయికుమార్-శ్రీజ ల వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ముత్తారం పాక్స్ మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,వైస్ ఎంపీపీ సుదాటి రవీందర్రావు, మాజీ సర్పంచ్ నూనె కుమార్,నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణి అధికారుల నిర్లక్ష్యం కార్మిక సమస్యలు తీర్చేందుకు వెనుకడు

- సింగరేణి అధికారులు నిర్లక్ష్యం 25 లక్షల రూపాయలు వృధా - సింగరేణి అధికారులపై కార్మిక కుటుంబాలు ఆగ్రహం - రామగిరి బిజెపి మండల అధ్యక్షులు శ్రీనివాస్







**రామగిరి(ది క్రైమ్ న్యూస్) నవంబర్21:** రామగిరి మండలంలోని సెంటనరీ కాలనీలో సింగరేణి అధికారుల నిర్లక్ష్యం కార్మికులకు శాపంగా మారుతున్నాయని రామగిరి బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. రామగిరి బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ మాట్లాడుతూ రామగిరి మండలం సెంటనరీ కాలనీ కాలనీ బిజెపి ఆధ్వర్యంలో పట్టణ శాఖ ఆధ్వర్యంలో కార్మికుల కోసం మటన్, చికెన్, చాపలు షాపులను ఒకే కాడ ఏర్పాటు చేస్తామని సింగరేణి యజమాన్యం కార్మికుల సంక్షేమం కోసం 25లక్షల తోటి గత ఆరు సంవత్సరాల క్రింద నిర్మాణం చేపట్టారని ఇప్పటివరకు కూడా దానిని ప్రారంభించకపోవడంతో చెత్తాచెదారం, గోడల పగుళ్ళతో కార్మికులకు శాపంగా మారిందన్నారు.లక్షల రూపాయలు వెచ్చించి సింగరేణి అధికారులు నిర్మాణాలు చేపట్టి గాలికి వదిలేసారని, దీంతో కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. కార్మికులు ఎంతో కష్టపడి కంపెనీ లాభాలు చేస్తే అధికారులు మాత్రం ఇలా వృధాగా ఇష్ట రాజ్యాంగ ఖర్చు పెడుతున్నారని శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. వృధాగా ఉన్న మటన్ చికెన్ సెంటర్ను చూసి సింగరేణి అధికారులపై కార్మిక కుటుంబాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని అసాంఘిక కార్యకారపాలకు అడ్డాగా మారిందని వెంటనే ఈ యొక్క మటన్ సెంటర్ ను ప్రారంభించక పోతే బిజెపి ఆధ్వర్యంలో ఆర్జి.త్రీ జిఎం ఆఫీస్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్, పట్టణ శాఖ అధ్యక్షుడు తీగల శ్రీధర్, బిజెపి సీనియర్ నాయకులు మెరుగు శ్రీకాంత్, ఎండి జానీ, సంతు, బాలయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న బంగారాన్ని తిరిగి అప్పజెప్పిన పోలీసులు

**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ ):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని శనిగరంలో పాత చీరలలో పోగొట్టుకున్న బంగారాన్ని కమలాపూర్ పోలీసులు వెతికి అందించిన ఘటన కమలాపూర్ లో చోటుచేసుకుంది. సిఐ హరికృష్ణ తెలిపిన వివరాల ప్రకారం పాత చీరలకు ప్లాస్టిక్ వస్తువులు ఇస్తామని ఓ వ్యాపారి తిరగడంతో శనిగరం గ్రామానికి చెందిన చెరిపల్లి ఉష పాత చీరలను అమ్మేసింది . చీరల తో పాటు తులం పావు బంగారం పోవడంతో పోలీస్ స్టేషన్ ఆశ్రయించారు. అట్టి బంగారంను వెతికి గురువారం ఉషకు అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సీఐ హరికృష్ణ తో పాటు ఎస్సై వీరభద్రరావు మరియు పోలీస్ సిబ్బందికి ఉషధన్యవాదాలు తెరవడం జరిగింది.



# అభివృద్ధి సంక్షేమం దుద్దిల్ల ప్రధాన ధ్యేయం

## - మాటల ప్రభుత్వం కాదు మాది చేతల ప్రభుత్వం
## - రఘువంశీ ఏరోస్పేస్ భారీ విస్తరణతో 1200 కొత్త ఉద్యోగాలు
## - ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 21:** విమాన ఇంజన్ల కీలక విడిభాగాలు, రక్షణరంగ ఉత్పత్తుల తయారీలో గణనీయ వృద్ధిని సాధించిన రఘువంశీ ఏరోస్పేస్ భారీ విస్తరణపనులకు శ్రీకారం చుట్టింది. గురువారం నాడు శంషాబాద్ ఏరోస్పేస్ పార్క్ లో ఈ సంస్థ కొత్త కర్మాగారం నిర్మాణానికి ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు శంకుస్థాపన చేసారు. రూ.300 కోట్ల వ్యయంతో 2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మితమయ్యే ఈ పరిశ్రమ రానున్న మూడేళ్లలో 1200 మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తుందని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు వెల్లడించారు. రఘువంశీ ఏరోస్పేస్ చేతిలో ఉన్న రూ.2 వేల కోట్ల ఆర్డర్లకు సంబంధించిన పరికరాలు ఈ నూతన సదుపాయంలో ఉత్పత్తి అవుతాయని ఆయన తెలిపారు. ఎయిర్ బస్ ఏ320, బోయింగ్ 737 మ్యాక్స్ విమానాల ఇంజన్లకు, జిఇ ఏరోస్పేస్, రోల్స్ రాయిస్, ప్రాట్ అండ్ విట్నీ, సఫ్రన్, హానీవెల్ విమాన ఇంజన్లను తయారు చేసే సంస్థలకు రఘువంశీ కీలకమైన విడిభాగాలను సరఫరా చేస్తుందని శ్రీధర్ బాబు వెల్లడించారు. 2002లో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమగా ప్రారంభమైన రఘువంశీ ప్రస్థానం ప్రపంచ ప్రఖ్యాత విమాన తయారీ సంస్థలకు ఫ్యూయల్ పంపులు, ల్యాండింగ్ గేర్ల లాంటి ముఖ్య పరికరాలను ఉత్పత్తి చేసే స్థాయికి చేరి ఏరోస్పేస్ రంగంలో రాష్ట్ర ప్రతిష్టను ఇనుమడింప చేసిందని శ్రీధర్ బాబు ప్రసంసించారు. డిఆర్ డిఓ, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ , భారత్ డైనమిక్స్ లిమిటెడ్ లాంటి ప్రభుత్వరంగ సంస్థలకు పరికరాలు, విడిభాగాలను అందజేస్తోందని ఆయన వివరించారు. ముడి చమురు, సహజవాయువును వెలికితీసే పరిశ్రమలకు, ఆరోగ్య రంగంలో వినియోగించే పరికరాలను తయారు చేస్తోందని వెల్లడించారు. హైదరాబాద్ ఏరోస్పేస్ ఎస్ ఇ జెడ్ లో టాటా, భారత్ ఫోర్జ్, ఆదానీ లాంటి ప్రఖ్యాత కంపెనీలు కూడీ వైమానిక, రక్షణ, అంతరిక్ష వాహనాల ఉత్పత్తులను తయారు చేస్తున్నాయని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఈ ఏరోస్పేస్ సంస్థలకు రకరకాల విడిభాగాలను అందించే 1500 సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్నాయని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఎంఎస్ ఎమ్ఇ పాలసీ ప్రకారం ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాల్లో ఏర్పాటు చేసే పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందిస్తామని శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రఘువంశీ ఏరోస్పేస్ డైరెక్టర్ వంశీ వికాస్, డిఆర్ డిఓ క్షిపణి, వ్యూహాత్మక వ్యవస్థల డైరెక్టర్ రాజబాబు, సిఐఐ ఛైర్మన్ డా.సాయి ప్రసాద్, టిజిఐఐసి ఎండీ డా. ఇ. విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర ఏరోస్పేస్, డిఫెన్స్ విభాగం డైరెక్టర్ పిపి ప్రవీణ్, టిజిఐఐసి సిఒఓ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు




# విద్యార్థి దశ నుండే శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** విద్యార్థి దశ నుండే పిల్లలు శాస్త్రీయంగా ఆలోచిస్తూ తార్కిక మరియు వివేచన జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ప్రముఖ వైద్యులు, లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు డాక్టర్ రాజేందర్ రెడ్డి,తొర్రూరు ఎస్ఐ ఉపేందర్ లు అన్నారు.జనవిజ్ఞాన వేదిక మండల శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలను గురువారం పట్టణ కేంద్రంలోని హైస్కూల్ లో నిర్వహించారు.ఈ పోటీలలో మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల నుండి 19 టీంలు పాల్గొన్నాయి.ఈ సందర్భంగా జెవివి మండల అధ్యక్షులు తాళ్ల పెల్లి రమేష్ గౌడ్ అధ్యక్షతన జిల్లా ఉపాధ్యక్షులు రాయి పెల్లి యాకయ్య సమన్వయంతో నిర్వహించారు. అనంతరం విజేతులకు బహుమతులు మెమొంటో మరియు ప్రశంస పత్రాలు విద్యార్థులకు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టపడి చదవాలని, ప్రతి ఒక్కరు కూడా చెకుముకి రాయి లాగా తారాజువ్వలను వెదజల్లుతూ చీకటిని తొలగించుకుని అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానం వైపు అడుగులు వేయాలని అందుకు అక్షరమే సరైన ఆయుధమని అన్నారు.ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య మాట్లాడుతూ సైన్స్ లేనిది ఈ సమాజం లేదని విద్యార్థి మీ దశ నుండే వివేచన వివక్షనన్ను పెంపొందించుకోవాలని కోరారు. ప్రభుత్వ విభాగంలో తెలుగు మీడియంలో ప్రథమ స్థానంలో కేజీబీవీ, ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ స్థానంలో జడ్పిహెచ్ఎస్ కంఠాయపాలెం, ద్వితీయ స్థానంలో జడ్పిహెచ్ఎస్ తొర్రూరు, రెసిడెన్షియల్ విభాగంలో ప్రథమ స్థానంలో టీఎస్ ఎంఎస్ మోడల్ స్కూల్ గుర్తూరు, ద్వితీయ స్థానంలో సోషల్ వెల్ఫేర్, ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ స్థానంలో వికాస్ హై స్కూల్, ద్వితీయ స్థానంలో లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ విద్యార్థులు బహుమతులు అందుకున్నారు.ఇందులో ప్రథమ స్థానంలో గెలుపొందిన టీమ్ లు ఈనెల 28న జిల్లా స్థాయి మహబూబాబాద్ లో జరిగే చెకుముకి పోటీలలో పాల్గొననున్నట్లు పాల్గొంటారని తెలిపారు. మెమొంటోలను జెవివి మాజీ మండల అధ్యక్షులు కీ.శే కొల్లవజుల చంద్ర శేఖర్ జ్ఞాపకార్థం వారి తండ్రి రాధాకృష్ణమూర్తి అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లు లక్ష్మీనారాయణ, శనిగరం వీరస్వామి, జెవివి జిల్లా ఉపాధ్యక్షులు కొండం వసుందర్ , చెకుముకి కన్వీనర్ పులి ముత్తిలింగం, కోశాధికారి ఎద్దు వెంకన్న, బాధ్యులు జ్యోతి, రేణుకా దేవి, లింగమూర్తి, బ్రహ్మానందరెడ్డి, కొండం జనార్ధన్, ప్రేమలత, చంద్రమౌళి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో భవనాలకు మేమిచ్చే పేర్లనే పెట్టాలి

## - భవనాలకు సొంత పేర్లను వినియోగించకండి: టిటిడి ఈవో శ్యామల రావు వెల్లడి



**అమరావతి,(ది క్రైమ్ న్యూస్):** తిరుమలలో నిర్మించిన భవనాలకు సొంత పేర్లను వినియోగించడానికి వీలు లేదని టిటిడి ఈవో శ్యామల రావు తెలిపారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ 2019లో తిరుమల అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్ రూపొందించిన అది జరగలేదన్నారు. తిరుమల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు మాస్టర్ ప్లాన్ ను అమలు చేయాలన్నారని తెలిపారు. 2019లో రూపొందించిన మాస్టర్ ప్లాన్ గురించి ఎవరికి తెలియని పరిస్థితి నెలకొందని శ్యామలరావు తెలిపారు. ఒక ప్లాన్ ప్రకారం తిరుమల అభివృద్ధి జరగలేదని ఈవో శ్యామలరావు తెలిపారు. చారిత్రాత్మక చరిత్ర ఉట్టిపడేలా నిర్మాణాలు నగరంలో జరగడం లేదని ఆయన అన్నారు. పవిత్రత అనేది లేకుండా భవన నిర్మాణాలు చేశారన్న శ్యామలరావు తిరుమలలో కట్టిన నిర్మాణాలు సోంత పేర్లు ఉండకూడదన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం నుండి కోన్ని పేర్లు ఇస్తామని, అదే పేర్లు ఆయా గెస్ట్ హౌలకు పెట్టుకోవాలని ఈవో శ్యామలరావు సూచించారు. తిరుమలలో కట్టే టౌన్ ప్లానింగ్ ప్రకారం నిర్మించాలన్నారు. ఎలాంటి ప్లానింగ్ లేకుండా తిరుమలలో నిర్మాణాలు చేపట్టారని, సరైన నిబంధనలు లేకుండా కట్టినవారిపై చర్యలు తీసుకుంటామని శ్యామలరావు హెచ్చరించారు. నూతన టౌన్ ప్లాన్ విభాగాన్ని ఎర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తామన్న శ్యామలరావు, 25 సంవత్సరాలకు సంబంధించిన ఒక విజన్ డాక్యుమెంటరీ తయారు చేస్తామని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలనే ఉద్దేశంతో మాస్టర్ ప్లాన్ రూపొందిస్తామని ఆయన తెలిపారు. తిరుమలలో మల్టిలేవల్, స్మార్ట్ పార్కింగ్, ఫుట్ పాత్ లు నిర్మాణం చేయాల్సిందన్న ఆయన బాలాజీ బస్టాండ్ ను వేరేచోటకు తరలించాల్సిందని అభిప్రాయపడ్డారు.

## ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** తొర్రూరు మండలం గుర్తూర్ లో మత్స్యకారులు నవంబర్ 21న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా గ్రామ ముదిరాజ్ స్థానిక అధ్యక్షులు కొత్తూరి ఐలయ్య బైక్ ర్యాలీ నిర్వహించి జెండా ఎగురవేసి పండుగ జరుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి బోయిన సాంబయ్య సొసైటి డైరెక్టర్ పిట్టల చింటు స్థానిక ఉపాధ్యక్షుడు గుండ్ల రవికుమార్ స్థానిక బొట్టు పెద్దమనిషి సాధుల యాకంబ్రం మాజీ అధ్యక్షుడు బోయినరాజన్న,గంటకుమార్,మాజీఉపాధ్యక్షులు చెట్టబొయినసంపత్, పెరబోయిన వెంకన్న మాజీ కార్యదర్శి గంట దశరథం అలాగే స్థానిక సభ్యులు గుంటుక విరసాయిలు, గుంటుక సోములు, భూముల యాకయ్య, యాకంబ్రం, చెట్టబోయిన సంతు వెంకన్న, రమేష్, రవీందర్, హరీష్, అశోక్ అఖిల్, గంట యాకన్న, పిట్టల కుమార్, రాకేష్, రాజు, కొత్తూరి క్రిష్ణ, బోయిన రజినీ కాంత్, ప్రశాంత్, శేఖర్, గుంటుక సిద్దు, తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలులో హైకోర్టు బెంచ్‌కు గ్రీన్ సిగ్నల్

## బెంచ్ ఏర్పాటుకు అసెంబ్లీలో తీర్మానం ఆమోదం



**అమరావతి,(ది క్రైమ్ న్యూస్):** కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు అసెంబ్లీలో తీర్మానం ఆమోదం పొందింది. హైకోర్టు, కేంద్రానికి పంపుతామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఎన్నికల ముందు కూటమి ఇచ్చిన హామీ మేరకు కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయబోతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఇప్పటికే ఈ అంశంపై కేబినెట్ ఆమోదించిందని, అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని హైకోర్టు, కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని అన్నారు. హైకోర్ట్ బెంచ్ ను కర్నూలులో ఏర్పాటు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిన అనంతరం చంద్రబాబు మాట్లాడారు. 'లోకాయుక్త, రాష్ట్ర మానవ హక్కుల కార్యాలయాల తరలింపు ఉండదు, అవి కర్నూలులోనే ఉంటాయి. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. ఉత్తరాంధ్రలో విశాఖ, సీమలో కర్నూలు, తిరుపతి పట్టణాలను మరింత అభివృద్ధి చేస్తాం. మూడు రాజధానుల పేరుతో గత ప్రభుత్వం మూడు ముక్కలాటలాడి ఏ ప్రాంతం అభివృద్ధి కాకుండా చేశారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో మేము విశాఖ, కర్నూలులో కూడా అమరావతే రాజధాని అని ఆ ప్రాంత ప్రజలను ఒప్పించాం. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం. గతంలో చేశాం... మళ్లీ చేసి చూపిస్తాం. రాయాలసీమగా ఎడారిగా మారుతుందని ఆలోచించి కృష్ణా జలాలను సీమకు తరలించాలని ఆలోచించింది ఎన్టీఆర్. ఇందులో భాగంగానే తెలుగుగంగ, హంద్రీనీవా, నగరి గాలేరు ప్రాజెక్టులను ఎన్టీఆర్ ప్రారంభించారు. వాటిని పూర్తి చేసేది కూడా ఎన్డీయేనే.నదుల అనుసంధానం చేసి, పోలవరం పూర్తి చేసి గోదావరి నీళ్లను బనకచర్లకు తీసుకెళ్తే గేమ్ ఛేంజర్ అవుతుంది. కియా పరిశ్రమను తీసుకొచ్చేందుకు యేడాదిలోనే గొల్లపల్లి రిజర్వాయర్ పూర్తి చేశాం. కియా రాకతో అనంత జిల్లా ముఖచిత్రం మారిపోయింది. హార్టికల్చర్ అభివృద్ధి చేస్తే మహర్ధశ వస్తుంది. అనంతపురానికి బెంగళూరు ఎయిర్ పోర్టు, కర్నూలుకు హైదరాబాద్ ఎయిర్ పోర్టు, చిత్తూరుకు చెన్నై ఎయిర్ పోర్టులు దగ్గరగా ఉన్నాయి...ఈ మూడు అవకాశాలను అభివృద్ధికి ఉపయోగించుకోవచ్చు. సీమలోనూ మంచి రోడ్లు వచ్చాయంటే టీడీపీ హయాంలోనే. ఓర్వకల్లులో ఎయిర్ పోర్టు పెట్టాం. తిరుపతి ఎయిరో పోర్టును విస్తరించి సర్వీసులు పెంచేలా చేశాం. కడప ఎయిర్ పోర్టులో రాత్రి సమయంలోనూ విమానాలు దిగే అవకాశం కల్పించాం. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో నాలుగు ఎయిర్ పోర్టులు ఉన్నాయి. రాయలసీమలో విద్యకు అధిక ప్రాధాన్యం ఇచ్చాం. తిరుపతిని ఎడ్యుకేషన్ హబ్ గా మార్చుతున్నాం. తిరుపతి ఐఐటీ, ఐజర్, కర్నూలులో ట్రిపుల్ ఐటీ, ఉర్దూ యూనివర్సిటీ, అనంతపురంలో సెంట్రల్ వర్సీటీ పెట్టి ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చాం. యువగళంలో ప్రకటించిన విధంగా మిషన్ రాయలసీమ హామీలను నెరవేర్చుతాం. హార్టికల్చర్ హబ్ గా మార్చేందుకు 90 శాతం రాయితీతో డ్రిప్ సబ్సీడీ ఇచ్చాం..కానీ గత ప్రభుత్వం దాన్ని కూడా రద్దు చేసింది. మళ్లీ రాయితీతో డ్రిప్ ను రైతులకు అందిస్తాం. గత ప్రభుత్వం రాయలసీమకు చీమంత మేలు కూడా చేయలేదు. తిరుపతి హార్డ్ వేర్ హబ్ గా మారింది టీడీపీ హయాంలోనే. కేంద్రం రెండు ఇండస్ట్రియల్ పార్కులు ఇస్తే వాటిని కర్నూలు జిల్లా ఓర్వకల్లు, కడప జిల్లా కొప్పర్తిలో ఏర్పాటు చేశాం. వీటి అభివృద్ధికి రూ.5 వేల కోట్లు మంజూరయ్యాయి. ఓర్వకల్లును డ్రోన్ హబ్ గా మార్చేందుకు 300 ఎకరాలు కేటాయించాం. కర్నూలును బెస్ట్ సిటీగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

## పీఏసీ ఛైర్మన్ పదవికి పెద్దిరెడ్డి నామినేషన్



**అమరావతి,(ది క్రైమ్ న్యూస్):** పీఏసీ ఛైర్మన్ గా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఆయన తరుపున వైసీపీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి నామినేషన్ పత్రాన్ని దాఖలు చేశారు. పీఏసీ ఛైర్మన్ ఎన్నిక నేడు జరగాల్సి ఉంది. అయితే పీఏసీ ఛైర్మన్ పదవి ప్రతిపక్షానికి ఇవ్వడం సంప్రదాయంగా వస్తుంది. అయితే వైసీపీకి కేవలం 11 స్థానాలు మాత్రమే ఉన్నాయి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం పీఏసీ ఛైర్మన్ పదవిని వైసీపీకి ఇస్తుందా? లేదా? అన్నది కొంత సందేహంగానే మారింది. టీడీపీ తర్వాత ఎక్కువ స్థానాలను గెలుచుకున్న జనసేనకు పీఏసీ ఛైర్మన్ ఇస్తారా? లేక సంప్రదాయం ప్రకారం వైసీపీకి ఈ పదవిని కేటాయిస్తారా? అన్నది మాత్రం తేలాల్సి ఉంది. వైసీపీ తరుపున అయితే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నామినేషన్ దాఖలు చేశారు.

# వ్యాపారం

## పన్ను ఆదా పథకాలు మేలైనవేనా..? పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్‌తో షాకింగ్ లాభాలు




మార్చి 31కి భారతదేశంలో ఆర్థిక సంవత్సరం ముగింపు అనే విషయం చాలా మందికి తెలుసుకుందాం. ముఖ్యంగా పన్ను చెల్లింపుదారులకు పన్ను ఆదా చేసుకోవడానికి గడువు తేదీ అనే విషయం మాత్రం అతికొద్ది మందికే తెలుసు. అలాగే హామీ ఇచ్చే రివార్డ్‌లు స్థిరంగా ఉంటాయి. కాబట్టి పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయాన్ని తగ్గించాలని కోరుకునే చాలా మందికి పన్ను-పొదుపు ఫిక్స్‌డ్ డిపాజిట్లు ప్రాధాన్యత ఎంపిక. పన్ను ఆదా చేసే ఎఫ్‌డీలు ఆకర్షణీయమైన ప్రత్యామ్నాయంగా ఉంటాయి. అయితే పోస్ట్ ఆఫీస్ టర్మ్ డిపాజిట్లు పెట్టుబడి దారులను ఆకర్షించే మరొక పెట్టుబడి సాధనం. ప్రతి త్రైమాసికంలో ప్రభుత్వం చిన్న పొదుపు పథకాల వడ్డీ రేట్లను అప్‌డేట్ చేస్తుంది. అయితే 5 సంవత్సరాల పోస్ట్ ఆఫీస్ టైమ్ డిపాజిట్ (పీఓటీడీ)తో సహా మొత్తం 10 చిన్న పొదుపు ప్లాన్‌లపై రేట్లు ఏప్రిల్-జూన్ 2024 త్రైమాసికంలో మారలేదు. వారి 5 సంవత్సరాల ఫిక్స్‌డ్ డిపాజిట్ల విషయానికి వస్తే, బహుళ బ్యాంకులు కూడా పన్ను ప్రయోజనాలను అందిస్తాయి. ప్రధాన బ్యాంకుల పన్ను ఆదా ఫిక్స్‌డ్ డిపాజిట్లతో 5 సంవత్సరాల పీఓటీడీల మధ్య ప్రధాన తేడాను ఓ సారి తెలుసుకుందాం పన్ను ఆదా ఫిక్స్‌డ్ డిపాజిట్లు పన్ను ఆదా చేసే ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్‌డీ) ఖాతా అనేది 1961 ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80 సీ కింద పన్నులను ఆదా చేయడానికి మిమ్మల్ని అనుమతించే ఎఫ్‌డీకు సంబంధించిన రూపంగా ఉంది. ఈ ఖాతాలో పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు సంవత్సరానికి గరిష్టంగా రూ. 1.5 లక్షల మినహాయింపు పొందుతారు. ఇది 5 సంవత్సరాల లాక్-ఇన్ వ్యవధితో వస్తుంది. అలాగే అందుకున్న వడ్డీపై 5.5 శాతం నుంచి 7.75 శాతం వరకు పన్ను విధిస్తారు. లాక్-ఇన్ పీరియడ్ మీరు ముందుగానే ఉపసంహరిం చుకోకుండా నిరోధిస్తుంది. పన్ను ఆదా చేసే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై బ్యాంకులు వేర్వేరు వడ్డీ రేట్లను అందిస్తాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పౌరులందరికీ 6.50 శాతం వడ్డీ రేటును అందిస్తుంది. పన్ను ఆదా చేసే ఎఫ్‌డీల కోసం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ 7 శాతం వడ్డీ రేట్లను అందిస్తున్నాయి. డీసీబీ బ్యాంక్ పన్ను ఆదా చేసే ఎఫ్‌డీలపై 7.75 శాతం వడ్డీ రేటును ఇస్తుంది. అయితే ఇండస్ ఇండ్ బ్యాంక్ 7.25 శాతం వడ్డీను అందిస్తుంది. పోస్టాఫీసు టైమ్ డిపాజిట్ ఐదు సంవత్సరాల పోస్ట్ ఆఫీస్ టైమ్ డిపాజిట్‌లో పెట్టుబడి పెట్టడం వల్ల ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 80సీ కింద కూడా పన్ను ప్రయోజనం లభిస్తుంది. ఐదు సంవత్సరాల పీఓటీడీలో పెట్టుబడి పెట్టడం వల్ల మీకు రూ. 1.5 లక్షల వరకు పన్ను మినహాయింపు లభిస్తుంది. ఈ ఫిక్స్‌డ్ డిపాజిట్‌లు ఒకటి, రెండు, మూడు లేదా ఐదు సంవత్సరాల పాటు ఉండవచ్చు, తద్వారా మీ ఆర్థిక లక్ష్యాలకు ఉత్తమంగా సరిపోయే పదాన్ని ఎంచుకోవచ్చు. మీరు ఫిక్స్‌డ్ డిపాజిట్ మెచ్యూర్ అయ్యే ముందు మీ ఫండ్స్‌లో కొన్నింటిని విత్‌డ్రా చేసుకోవచ్చు. కానీ మీరు డిపాజిట్ చేసిన రోజు నుంచి ఆరు నెలల తర్వాత మాత్రమే విత్‌డ్రా చేసుకునే అవకాశం ఉంటుంది. ఏప్రిల్-జూన్ 2024 త్రైమాసికానికి పీఓటీడీపై వడ్డీ రేటు 7.5 శాతంగా ఉంది. పెట్టుబడి పెట్టే కనీస మొత్తం రూ. 1,000గా ఉంటుంది.

## పొదుపుపై యువతలో పెరుగుతున్న ఆసక్తి.. చైనాలో బంగారంపై బంగారంలాంటి పెట్టుబడి మార్గం

ధనం మూలం ఇదం జగత్ అంటే డబ్బు ఉన్న వారికే సమాజంలో విలువ ఉంటుందని అర్థం. అయితే ఇటీవల పెరుగుతున్న ఖర్చులు వయస్సుతో సంబంధం లేకుండా పొదుపుపై ఆసక్తి చూపుతన్నారు. చైనీస్ యువకులు ఆర్థిక అస్థిరత మధ్య సురక్షితమైన పెట్టుబడి ఎంపికగా యూనిట్‌కు 400 నుంచి 600 ఆర్ఎంబీ మధ్య ధర కలిగిన ఒక గ్రాము బరువున్న "గోల్డ్ బీన్స్" చిన్న బంగారు ఉత్పత్తులను ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. ఈ ట్రెండ్ ముఖ్యంగా చైనా జనరేషన్ జెడ్‌లో జనాదరణ పొందింది. ప్రతి నెలా బంగారు గింజలను కొనుగోలు చేసే కొత్త ట్రెండ్‌కు దారితీసింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు ప్రత్యేకించి విబో యువ చైనీస్లో బంగారంపై ఇష్టాన్ని పెంచడంలో ముఖ్యమైన పాత్ర పోషించాయి. "వై ఆర్ యూత్ బయ్యింగ్ గోల్డ్?" వంటి హ్యాష్ ట్యాగ్లు మిలియన్ల కొద్దీ హిట్లను పొందాయి. ఈ నేపథ్యంలో బంగారానికి సంబంధించిన శాశ్వత విలువ గురించి సజీవ చర్చలకు దారితీసింది. సోషల్ మీడియాలో పోస్ట్‌లు తరచుగా బంగారం కొనడం స్థిరత్వాన్ని తెస్తుంది. అలాగే అత్యవసర సమయాల్లో ఇబ్బందులను దూరం చేస్తుందని చైనా యువత నమ్ముతున్నట్లు పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బంగారు బీన్స్ గురించి వివరాలను తెలుసుకుందాం. సంప్రదాయ బంగారు పెట్టుబడి ఎంపికలలో నాణేలు, బిస్కెట్లు లేదా ఇటుకలు ఉంటాయి. చైనాలో బంగారు బీన్స్‌కు సంబంధించి ప్రజాదరణ పెరుగుతోంది. 450 నుంచి 600 యువాన్ల మధ్య ధర కలిగిన ట్యాబ్లెట్ లాంటి బంగారు ఉత్పత్తులు ముఖ్యంగా 25 నుండి 35 సంవత్సరాల వయస్సు ఉన్న వ్యక్తులకు మరింత అందుబాటులో ఉండే పెట్టుబడి అవకాశాన్ని అందిస్తాయి. వారి సౌలభ్యం ఉన్నప్పటికీ కొంత మంది ఆర్థిక నిపుణులు గోల్డ్ బీన్స్ పెట్టుబడి పెట్టకుండా హెచ్చరిస్తున్నారు. చిన్న మొత్తంలో పెట్టుబడి పెట్టే వారు గోల్డ్ ఎక్స్ఛేంజ్-ట్రేడెడ్ ఫండ్స్ లాంటి పథకాల్లో పెట్టుబడి పెట్టాలని సూచిస్తున్నారు. ఈటీఎఫ్ లు భౌతిక బంగారం కొనుగోళ్లకు సంబంధించిన ప్రీమియంలు లేకుండా బంగారంలో పెట్టుబడి పెట్టడానికి మరింత ఖర్చుతో కూడుకున్న మరియు సమర్థవంతమైన మార్గాన్ని అందిస్తాయని చెబుతున్నారు. గోల్డ్ బీన్స్ 10-20శాతం ఖరీదైనవి కానీ యువ పెట్టుబడిదారులలో బంగారం ఆకర్షణ గట్టి ఉండడంతో చాలా మంది దీనిని తక్కువ-రిస్క్ పెట్టుబడి ఎంపికగా చూస్తున్నారు. డిసెంబర్ 2023లో బంగారం, వెండి ఆభరణాల అమ్మకాలు ఆరేళ్ల గరిష్ఠ స్థాయికి చేరుకోవడంతో బంగారం పెట్టుబడులపై ఉన్న ధోరణి ప్రభుత్వ డేటాలో ప్రతిబింబిస్తుంది. ఈ పెరుగుదల ఏడాది ప్రాతిపదికన 29.4 శాతం పెరుగుదలను సూచిస్తుంది. డిసెంబరు నుండి అత్యధికంగా బంగారం పెట్టుబడి చైనాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న వినియోగదారు మార్కెట్స్‌లో ఒకటిగా మారింది.

## ఆడి నుంచి కొత్త ఎలక్ట్రిక్ కారు.. ఒక్కసారి ఛార్జింగ్‌తో 625 కిలోమీటర్లు

ఆడి కొత్త ఎలక్ట్రిక్ కారును మార్కెట్‌లోకి తీసుకువస్తోంది. ఆడి కొత్త ఎట్రాన్ ఎస్‌యూవీని మార్కెట్లో లాంఛ్ చేసింది కంపెనీ. ఈ ఎలక్ట్రిక్ కారు ప్రీమియం ప్లాట్‌ఫాం ఎలక్ట్రిక్ ఆర్కిటెక్చర్‌పై తయారు చేసింది కంపెనీ. ఇది 800-వోల్ట్ సిస్టమ్‌కు నిలుస్తుంది. ఈ ఎలక్ట్రిక్ వెహికల్ ధర, ఫీచర్స్ వివరాలు తెలుసుకుందాం. ఆడి కొత్త ఎలక్ట్రిక్ కారు రెండు వేరియంట్లలో విడుదల కానుంది. వాటిలో ఒకటి 6 ఇ-ట్రాన్, మరొకటి 6 ఇ-ట్రాన్ మోడల్. ఈ రెండు మోడళ్లు కూడా100 బ్యాటరీ ప్యాక్‌తో రానున్నాయి. ఒకసారి పూర్తిగా ఛార్జ్ చేస్తే 625 కి.మీల దూరం ప్రయాణించవచ్చు. రెండు మోడళ్ల పవర్ అవుట్‌పుట్ 382 6 ఇ-ట్రాన్ పొడవు 4771 వెడల్పు 1993 ఎత్తు 1648 మరియు వీల్‌బేస్ 2899 ముందు భాగంలో, ఫాక్స్ డిఫ్యూజర్, పెద్ద ఎయిర్ ఇన్‌టేక్‌లు కారుకు చక్కని రూపాన్ని అందిస్తాయి. కారులో ఎల్‌ఈడీ లైట్ క్లస్టర్, వెనుక భాగంలో ఎల్‌ఈడీ లైట్ బార్ ఉన్నాయి. ఈ లగ్జరీ ఎలక్ట్రిక్ కారులో 11.9-అంగుళాల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, 14.5-అంగుళాల టచ్‌స్క్రీన్ ఉన్నాయి. ఇది కాకుండా ఫ్రంట్ ప్యాసింజర్ కోసం ప్రత్యేక 10.9-అంగుళాల డిస్ప్లే అందుబాటులో ఉంది. ఈ కారులో హెడ్-అప్ డిస్‌ప్లే, కనెక్ట్ చేయబడిన టెక్నాలజీ, రీసైకిల్ మెటీరియల్స్‌తో తయారీతో పెద్ద క్యాబిన్, 22-స్పీకర్ ఆడియో సిస్టమ్ ఉన్నాయి. క్యూ6 ఇ-ట్రాన్ ఎలక్ట్రిక్ కారు స్టాండర్డ్ మోడ్‌లో కేవలం 5.9 సెకన్లలో 0 నుండి 100 కిమీ వేగాన్ని అందుకోగలదని ఆడి పేర్కొంది.6 వేరియంట్ కేవలం 4.2 సెకన్లలో 0-100 కిమీ/గం నుండి వేగాన్ని అందుకోగలదు.

## ట్యాక్స్ పేయర్స్‌కు అలెర్ట్.. ఆ ఐదు తప్పులు చేశారో..? మీ సొమ్ము ఫసక్

భారతదేశంలో పన్ను చెల్లింపులు తరచుగా ఆర్థిక భారంగా పరిగణిస్తారు. అయితే పన్ను ప్రణాళికకు సంబంధించి చెల్లింపుదారులకు అవగాహన లేకపోవడమే మరింత ఒత్తిడిని కలిగిస్తుంది. ఆర్థిక ప్రణాళికల్లో పన్ను పొదుపు వ్యూహాలను పొందుపరిచేటప్పుడు ఈ ప్రక్రియను మరింత కష్టతరంగా ఉంటుంది. ఆర్థిక సంవత్సరం ముగింపు సమీపిస్తున్నందున మీ పన్ను ప్రణాళికను రూపొందించడానికి ఇది చాలా మంచి సమయమని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. మార్చి 31గడువులోపు పన్ను ఆదా పెట్టుబడులకు సంబంధించి బాగా సమాచారంతో నిర్ణయాలు తీసుకోవడం కూడా చాలా ముఖ్యమని పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో పన్ను చెల్లింపుదారులు చేసే కొన్ని తప్పులు ఆర్థిక భారాన్ని కలుగజేస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. పన్ను ఆదా చేసే ఇన్వెస్ట్‌మెంట్‌లు చేసేటప్పుడు నివారించాల్సిన తప్పులను ఓ సారి తెలుసుకుందాం. తక్కువ పెట్టుబడి పాత పన్ను విధానంలో సెక్షన్ 80 సీ కింద కనీసం రూ. 1.5 లక్షల తగ్గింపును, సెక్షన్ 80సీసీడీ(1బి) కింద ఎన్‌పీఎస్ కంట్రిబ్యూషన్‌లకు అదనంగా రూ. 50,000 తగ్గింపును పొందవచ్చు. వైద్య బీమా, విద్య, గృహ రుణాలపై చెల్లించే ప్రీమియం/వడ్డీ వంటి ఇతర ఖర్చులకు కూడా తగ్గింపులు ఉన్నాయి. అయినప్పటికీ ప్రతి ఒక్కరికీ మొత్తం మినహాయింపు గురించి తెలియదు.




దీంతో వారు చేయాల్సిన దానికంటే తక్కువ పెట్టుబడులు పెడతారు. ఇలా చేయడం వల్ల పన్ను ఆదా చేసే అవకాశం కోల్పోవాల్సి వస్తుంది. ఎక్కువ పెట్టుబడి అవసరమైన మొత్తం కంటే ఎక్కువ పెట్టుబడి పెట్టడం కూడా తప్పనిసరిగా నివారించాలని నిపుణులు చెబుతున్నారు. ఉదాహరణకు ఒక వ్యక్తి స్వయం ఆక్రమిత ఇంటి గృహ రుణాన్ని తిరిగి చెల్లిస్తుంటే వడ్డీ సెక్షన్ 24 ప్రకారం మినహాయిస్తారు. అయితే ఈఎంఐకు సంబంధించిన ప్రధాన భాగం సెక్షన్ 80సీ కింద మినహాయింపునిస్తారు. ఎన్ఎస్‌సీల వడ్డీపై క్లెయిమ్ చేసిన వడ్డీని కూడా మినహాయింపుగా క్లెయిమ్ చేయవచ్చు. వీటన్నింటిని కలిపితే చాలా మంది పన్ను చెల్లింపుదారులు సెక్షన్ 80 సీ కింద రూ. 1.5 లక్షల పరిమితిని దాటేస్తుంది. పరిమితి దాటడం వల్ల నష్టమేమి లేకపోయినా 3 నుంచి 5 సంవత్సరాల వరకు మూలధనాన్ని లాక్ చేసే అవకాశం ఉంటుంది. ప్రణాళికలుజి పెట్టుబడి పెట్టేటప్పుడు సరైన ప్రణాళికలు వేయడం కూడా ముఖ్యం. ఆర్థిక ఉత్పత్తులపై పెట్టుబడి పెట్టే ముందు వాటి ప్రయోజనాన్ని జాగ్రత్తగా అంచనా వేయాలి. ఉదాహరణకు మీ ఇన్వెస్ట్‌మెంట్ పూల్‌కు ఈక్విటీ ఎక్స్‌పోజర్ అవసరమైతే మీరు ఈఎల్ఎస్ఎస్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టాలి. మీకు లైఫ్ కవర్ అవసరమైతే బీమా పాలసీలో పెట్టుబడి పెట్టాలి. మీకు రిటైర్మెంట్ ప్లాన్‌లు కావాలంటే ఎన్‌పీఎస్‌కు సహకరించాలి. మీకు దీర్ఘకాలిక స్థిరత్వం అవసరమైతే పీపీఎఫ్‌కు సహకరించాలి. అందువల్ల మీ పన్ను-పొదుపు పెట్టుబడి మీ దీర్ఘకాలిక, స్వల్పకాలిక పెట్టుబడి లక్ష్యాలతో సమకాలీకరించాలి. పాలసీల అంచనా ఆర్థిక ప్రణాళికలో వాటిని చేర్చే ముందు పాలసీలను అర్థం చేసుకోవడం, వాటిని అంచనా వేయడం చాలా ముఖ్యం. ఉదాహరణకు జీవిత బీమా పాలసీలు దీర్ఘకాలిక నిబద్ధత అవసరమయ్యే అలాంటి ఉత్పత్తుల్లో ఒకటి. అయితే పాలసీని ముందస్తుగా మూసివేయడం పెద్ద నష్టాలకు దారి తీస్తుంది. అందువల్ల మీరు జీవిత బీమా కవరేజ్ కోసం మీ అవసరాన్ని అంచనా వేయాలి. పూర్తి కాలానికి ప్రీమియంను అందించే సామర్థ్యాన్ని, కొనుగోలు చేయడానికి ముందు 5-6 శాతం రాబడిని అంగీకరించడానికి మీ సుముఖతను అంచనా వేయాలి. పెట్టుబడి సమయంలో జాగ్రత్తలు మార్కెట్‌లోని హెచ్చుతగ్గుల కారణంగా నష్టానికి దారితీసే ప్రమాదం ఉన్నందున పెద్ద మొత్తంలో డబ్బును ప్రమాదకర ఆస్తుల్లో ఉంచడం తప్పనిసరిగా నివారించాలి. ఈక్విటీ మార్కెట్‌లో ఈఎల్ఎస్ఎస్ ఫండ్స్‌కు దోహదపడుతున్న బూయస్సీని పరిగణనలోకి తీసుకోవాలి. ఒకేసారి ఎక్కువ మొత్తంలో పెట్టుబడి పెట్టవద్దని సూచించారు. బదులుగా ఒకరు పాక్షిక మొత్తాన్ని ఈఎల్ఎస్ఎస్‌లో ఉంచవచ్చు. మిగిలిన మొత్తాన్ని పీపీఎఫ్, ఎన్ఎస్‌సీలు లేదా పన్ను ఆదా చేసే ఎఫ్‌డీల వంటి ఇతర ఎంపికల్లో పెట్టుబడి పెట్టవచ్చు.

## ఈవీ వాహనాలతో సమస్యల తంటా.. ఆ ఒక్క పనితో సమస్యలన్నీ దూరం

ఇటీవల కాలంలో ఈవీ వాహనాల వాడకం విపరీతంగా పెరిగింది. ఈవీ వాహనాల వల్ల లాభాలు ఎన్ని ఉన్నా వాటితో వచ్చే సమస్యలపై యజమానులను ఓ భయం వెంటాడుతూ ఉంటుంది. అధిక ప్రెజర్ వల్ల చాలా సార్లు ఈవీ వాహనాలు దగ్ధమవడం మనం చూశాం. అలాగే అధిక వేడి వల్ల కూడా బ్యాటరీలు పేలిపోయిన ఘటనలు కూడా గమనించాం. ఈ నేపథ్యంలో రానున్న వేసవిలో ఈవీ వాహనాల యజమానులు వాటి వినియోగంపై అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే అంతర్గత దహన యంత్రం (ఐసీఈ) ఉన్న ప్రతి వాహనంలా ఎలక్ట్రిక్ వాహనాలకు కూడా కాలానుగుణ నిర్వహణ అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ఎలక్ట్రిక్ వాహనానికి సంబంధించిన సాధారణ నిర్వహణ ఐసీఈ వాహనాన్ని నిర్వహించడం లాగానే ఉంటుంది కానీ కొన్ని మార్గాల్లో ఇది భిన్నంగా ఉంటుంది. సాధారణంగా వాహనాల్లో కొన్ని భాగాలు త్వరగా అరిగిపోతాయి. కొన్నింటికి చాలా తక్కువ తరచుగా భర్తీ అవసరం. ఐసీఈ వాహనాల్లో క్రమం తప్పకుండా సర్వీస్ చేసే కొన్ని భాగాలు ఎలక్ట్రిక్ వాహనాలలో కూడా లేవు. ఈవీలకు సాధారణ ద్రవ మార్పులు లేదా మెకానికల్ భాగాల భర్తీ అవసరం లేదు. ఎలక్ట్రిక్ వాహనాలు వాటి ఐసీఈ కౌంటర్ పార్టీతో పోలిస్తే నిర్వహించడానికి చౌకగా ఉంటాయి. ఈ నేపథ్యంలో వేసవిలో ఈవీ వాహన నిర్వహణ గురించి వివరాలను తెలుసుకుందాం. బ్యాటరీ ప్యాక్ ఎలక్ట్రిక్ వాహనంలో అత్యంత కీలకమైన భాగం బ్యాటరీ ప్యాక్. ఇది ఈవీని నడపడానికి అవసరమైన పవర్‌ను అందిస్తుంది. బ్యాటరీ ప్యాక్ చాలా కాలం ఉపయోగం తర్వాత కూడా దాని అసలు ఉపయోగించే సామర్థ్యంలో గణనీయమైన




భాగాన్ని కలిగి ఉండాలి. అయినప్పటికీ బ్యాటరీ ప్యాక్‌కు సంబంధించిన వాస్తవ నిర్వహణకు శీతలకరణి బయటకు రాకుండా లేదా ఆవిరైపోకుండా, సరైన స్థాయిలో ఉండేలా చూసుకోవాలి. బ్యాటరీ చాలా కాలం పాటు మంచి ఆరోగ్యంతో ఉండేలా చూసుకోవడానికి మీరు కొన్ని ప్రాథమిక చిట్కాలను అనుసరించాలి. బ్యాటరీ ప్యాక్‌ను తరచుగా ఛార్జ్ చేయవద్దు. ఈవీని డ్రైవింగ్ చేసిన వచ్చిన వెంటనే బ్యాటరీని ఛార్జ్ చేయకూడదు. ప్రత్యక్ష సూర్యకాంతి కింద బ్యాటరీని ఛార్జ్ చేయడం మానుకోవాలి. ఫాస్ట్ ఛార్జింగ్‌ను వీలైనంత వరకు నివారించాలి. విద్యుత్ మోటారు ఎలక్ట్రిక్ వాహనాల్లో మరొక కీలకమైన భాగం ఎలక్ట్రిక్ మోటారు. ఇది బ్యాటరీ ప్యాక్‌తో ఏకంగా ప్రొపల్షన్ శక్తిని అందిస్తుంది. బ్యాటరీ ప్యాక్ లాగానే ఈవీ మోటార్లకు తక్కువ లేదా సాధారణ నిర్వహణ అవసరం లేదు. మ్యాగ్నెట్ క్షేత్రం లోపల తిరిగే రోటర్ మాత్రమే కదిలే భాగం కాబట్టి తప్పు జరిగే అవకాశం చాలా తక్కువ. కాలక్రమేణా గేర్, బెల్ట్‌లు లేదా గొలుసుల వంటి భాగాలు అరిగిపోయే అవకాశం ఉంది. ఎలక్ట్రిక్ మోటారు ఐసీఈ కంటే చాలా మన్నికైంది. మోటారుకు అవసరమైన ఏకైక నిర్వహణ యంత్ర భాగాలను విడదీయడం, శుభ్రపరచడం మంచిది. అయితే ఈ చర్య అనేది మనం వాడే ఈవీ వాహనానికి అనుగుణంగా ఉంటుంది. ఈవీలు ట్రాన్స్ మిషన్ డ్యూరీ కోసం సింగిల్ స్పీడ్ రిడక్షన్ గేర్ మెకానిజంతో వస్తాయనే విషయం గమనించాలి. లిక్విడ్స్‌జి లిక్విడ్స్ అనేవి విద్యుత్, ఐసీఈ శక్తితో నడిచే వాహనాలు ఒకేలా ఉండే ఒక విభాగం. రెండు రకాల వాహనాలకు లూబ్రికేషన్, శీతలీకరణ అవసరం. ఇది ద్రవాల ద్వారా జరుగుతుంది. ఎలక్ట్రిక్ వాహనాల్లో లూబ్రికేటింగ్ ఆయిల్ మార్చాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఇది పెట్రోల్ లేదా డీజిల్ వాహనంలో లాగా కాలక్రమేణా లూబ్రికేషన్ లక్షణాలను కోల్పోదు. ఈవీ ఓనర్లు ఆయిల్‌లో కొంత లీక్ అయితే లేదా సిఫార్సు చేసిన స్థాయి కంటే తక్కువగా ఉంటే మాత్రమే దానిని టిప్ అప్ చేయాలి. ఎలక్ట్రిక్ వాహనాలు కూడా అనేక ఐసీఈ వాహనాల మాదిరిగా గ్లైకాల్ ఆధారిత శీతలకరణిని ఉపయోగిస్తాయి. అయినప్పటికీ ఈవీలోని శీతలకరణ ఐసీఈ వాహనంతో పోలిస్తే ఎక్కువ కాలం ఉంటుంది. కాబట్టి దీనికి మార్పు అవసరం లేదు. అయితే ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి భర్తీ చేయడం మంచిది. బ్రేకులుజి ఎలక్ట్రిక్ వాహనాలు బ్రేకింగ్ కోసం ప్రధానంగా ఎలక్ట్రిక్ మోటార్లపై ఆధారపడతాయి. వాహనంలో బ్రేక్‌ను మార్చడం అనేది వాహనం ఎలా ఉపయోగించారనే అంశంపై ఆధారపడి ఉంటుంది. ఎలక్ట్రిక్ వాహనాల్లో బ్రేక్లు త్వరగా అరిగిపోతాయని చాలా మంది చెబుతున్నా అది రీజెన్ ఫంక్షన్ ఎంత ఉపయోగిస్తున్నారనే అంశంపై ఆధారపడి ఉంటుంది. మీరు మీ ఎలక్ట్రిక్ వాహనంలో ఘర్షణ బ్రేకింగ్ పై ఆధారపడితే బ్రేక్ ప్యాడ్లు ఐసీఈ వాహనం కంటే వేగంగా అరిగిపోవచ్చు. ఎందుకంటే ఈవీకు సంబంధించిన అదనపు బరువు ఘర్షణ బ్రేక్ ప్యాడ్స్‌పై అదనపు ఒత్తిడిని కలిగిస్తుంది. అయితే మీరు ఈవీని వన్-పెడల్ డ్రైవింగ్ మోడ్‌లో డ్రైవ్ చేసి రీజెన్ బ్రేకింగ్ పై ఆధారపడితే బ్రేక్ ప్యాడ్లు చాలా కాలం పాటు ఉంటాయి. టైర్లుజి ఎలక్ట్రిక్ వాహనాలు అధిక బ్యాటరీ ప్యాక్‌ను కలిగి ఉన్నందున వాటి ఐసీఈ కౌంటర్ పార్టీ కంటే బరువుగా ఉంటాయి. ఈ అదనపు బరువు వల్ల టైర్లు వేగంగా అరిగిపోతాయి. 10,000 కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత టైర్లను ఈవీ వాహనాల టైర్లను మార్చడం మంచిది. ఈవీ టైర్ ధరించడం శిలాజ ఇంధన వాహనం కంటే 20-50 శాతం మధ్య వేగంగా ఉంటుంది. ఈవీ వాహన ఎంత బరువు ఎక్కువ ఉంటే అంత త్వరగా టైర్ రీప్లేస్మెంట్ అవసరం. అలాగే ఆల్-వీల్ డ్రైవ్ ఎలక్ట్రిక్ వాహనాలు వేగంగా టైర్లు అరిగిపోతాయి.


## ఎఫ్‌డీ పెట్టుబడిదారులకు గుడ్ న్యూస్.. ఆ బ్యాంకులో 8.5 శాతం వడ్డీ ఆఫర్



ఫిక్స్‌డ్ డిపాజిట్లు (ఎఫ్‌డీ) ఫైనాన్స్‌లో అత్యంత సురక్షితమైన పొదుపు విధానాలలో ఒకటిగా పరిగణిస్తున్నారు. ఇది నిర్దిష్ట కాల వ్యవధిలో హామీ ఇచ్చిన రాబడిని కూడా అందిస్తుంది. ఇటీవల అనేక స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌లు (ఎస్ఎఫ్‌బీలు) సాధారణ పౌరులు, సీనియర్ సిటిజన్‌ల అవసరాలకు అనుగుణంగా ఎఫ్‌డీలపై తమ వడ్డీ రేట్లను సవరించాయి. అలాంటి అనేక ఎస్ఎఫ్‌బీల్లో ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ కూడా తమ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై (ఎఫ్‌డీ) వడ్డీ రేట్లలో గణనీయమైన సవరణలు చేసింది. వడ్డీ రేట్ల సవరణ తర్వాత ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఇప్పుడు సాధారణ కస్టమర్లకు 3.75 శాతం నుండి 8.50 శాతం మధ్య వడ్డీ రేటును అందిస్తోంది. ఈ తాజా పెంపు గురించి వివరాలను తెలుసుకుందాం. ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ 15 నెలల కాలవ్యవధిలో అత్యధిక రేటు 8.50 శాతంగా ఉంది. సీనియర్ సిటిజన్లకు అదే పదవీకాలంపై అత్యధిక వడ్డీ రేటు 9 శాతం అందిస్తుంది. సవరించిన నోటిఫికేషన్ ప్రకారం కొత్త వడ్డీ రేట్లు మార్చి 7 నుండి అమలులోకి వచ్చాయి. సవరించిన రేట్ల ప్రకారం బ్యాంక్ ఇప్పుడు 15 నెలల్లో మెచ్యూర్ అయ్యే రూ. 2 కోట్ల లోపు టర్మ్ డిపాజిట్లపై 8.50 శాతం ఇస్తుండగా 15 నెలల్లో మెచ్యూర్ అయ్యే వాటిపై 8.25 శాతం, 1 రోజు నుంచి 560 వరకు బ్యాంక్ ఆఫర్ చేస్తుంది. అంతే కాకుండా, 991 రోజుల నుంచి 60 నెలల వరకు చెల్లించాల్సిన డిపాజిట్లపై వడ్డీ రేటు ఇప్పుడు 7.20 శాతంగా అందిస్తుంది. అయితే 60 నెలలు, 1 రోజు నుంచి 120 నెలల వరకు మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై వడ్డీ రేటు ఇప్పుడు 6.50 శాతంగా ఉంటుంది. 60 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వ్యక్తులు బ్యాంక్ నుంచి అదనపు ప్రయోజనాలను కూడా పొందుతారు. బ్యాంకుకు సంబంధించిన ఆన్‌లైన్ ఎఫ్‌డీని ఉపయోగించే సీనియర్ సిటిజన్‌లకు అదనంగా 0.50 శాతం వడ్డీ రేటు లభిస్తుంది. ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ బహుళ వడ్డీ చెల్లింపు ఎంపికను కూడా కలిగి ఉంది. బ్యాంక్ ప్రకారం రూ. 1 కోటి కంటే ఎక్కువ నుంచి రూ. 2 కోట్ల కంటే తక్కువ డిపాజిట్లు ప్లాటినా ఎఫ్‌డీ అందించే 0.20 శాతం అదనపు వడ్డీ రేటుకు మాత్రమే అర్హులు. ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌లో అందుబాటులో ఉన్న వడ్డీ చెల్లింపు ఎంపికలు నెలవారీ, త్రైమాసిక, మెచ్యూరిటీ ప్రాతిపదికన ఉంటాయి. అంతేకాకుండా ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ మరో రెండు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు, శివాలిక్ బ్యాంక్, సూర్యోదయ్ బ్యాంక్ కూడా ఇటీవలే ఎఫ్‌డీపై వడ్డీ రేట్లను సవరించాయి.


## వాటర్ స్ప్రింక్లర్ ఫ్యాన్..వంటి చల్లటి గాలి కావాలంటే వెంటనే ఆర్డర్ చేసేయండి

మండుతున్న వేడి వల్ల అందరూ ఇబ్బంది పడతారు. ఈ రోజుల్లో అడపాదడపా వర్షాలు కురుస్తున్నప్పటికీ తేమతో కూడిన వేడి ప్రజలను చాలా ఇబ్బంది పెడుతోంది. తీవ్రమైన వేడి నుండి తప్పించుకునేందుకు ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలను ఆశ్రయిస్తుంటారు ప్రజలు. కానీ, ఇవన్నీ



కరెంటు బిల్లుతో షాకిచ్చేవే. అలాగే సామాన్య ప్రజలు ఏసీలను కొనుగోలు చేయలేని పరిస్థితి.. మీరు కూడా వేడి, ఉక్కపోత కారణంగా ఇబ్బంది పడుతున్నట్టయితే, మీకు వంటి చల్లటి గాలిని అందించగల ప్రత్యేక ఫ్యాన్ గురించి మీకు చెప్పబోతున్నాము. అది కూడా చాలా తక్కువ విద్యుత్ ఖర్చుతో ఇది మీకు అందుబాటులోకి వస్తుంది. కాబట్టి దీని గురించి తెలుసుకుందాం. ఈ మందు వేసవిలో ఫ్యాన్ మూడు, నాలుగు, ఐదులో వేసినా చల్లగాలి రావడం లేదని కొందరు వాపోతున్నారు. అందువల్ల, కూలర్, ఏసీ కొనుగోలు గురించి ఆలోచిస్తున్నప్పుడు బడ్జెట్ పెద్ద సమస్యగా మారుతుంది. వీటన్నింటి నుండి ఉపశమనం పొందడానికి వాటర్ స్ప్రింక్లర్ ఫ్యాన్ చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ ప్రత్యేక ఫ్యాన్ చల్లటి నీటిని స్ప్రే చేస్తుంది. దాని కారణంగా దాని ముందు కూర్చున్న వ్యక్తికి ఎయిర్ కండీషనర్ నడుస్తున్నట్లు లేదా ఎవరైనా ఫ్రిజ్ తెరిచి ఉంచిన అనుభూతిని కలిగించేలా ఈ ఫ్యాన్ ఏసీ వంటి చల్లటి గాలిని అందిస్తుంది. వాటర్ స్ప్రింక్లర్ ఫ్యాన్ అంటే ఏమిటి..? తక్కువ బడ్జెట్‌లో లభించే వంటి గాలిని అందించగల సాధారణ టేబుల్ ఫ్యాన్ లేదా సీలింగ్ ఫ్యాన్ నుండి కొద్దిగా భిన్నంగా ఈ ఫ్యాన్ వాటర్ స్ప్రేతో చల్లని గాలిని అందిస్తుంది. దీనిని ఐస్ ఫ్యాన్ అని కూడా అంటారు. మార్కెట్లో అనేక రకాల వాటర్ స్ప్రింక్లర్ ఫ్యాన్లు అందుబాటులో ఉన్నాయి. ఇది నీటి బిందువులతో కలిసిన గాలిని అందిస్తుంది. ఇది వేడి గాలిని కూడా చల్లబరుస్తుంది. వాటర్ స్ప్రింక్లర్ ఫ్యాన్..సాధారణ ఫ్యాన్ బ్లేడ్‌లను కలిగి ఉండటమే కాకుండా నీటి కుళాయికి కనెక్ట్ చేయబడి ఉంటుంది. ఇది నీటి షవర్ వంటి చిన్న చిన్న రంధ్రాలను కలిగి ఉంటుంది. వాటర్ ట్యాప్ ఆన్ చేసి, ఫ్యాన్‌ను ఆన్ చేస్తే, ఫ్యాన్ గాలితో పాటు చల్లటి నీరు పారుతుంది. స్ప్రింక్లర్ల సంఖ్యను మీ అవసరానికి అనుగుణంగా సర్దుబాటు చేయవచ్చు. కాబట్టి మీకు కావలసినంత చల్లటి గాలిని పొందవచ్చు. లభ్యత: ఈ వాటర్ స్ప్రింక్లర్ ఫ్యాన్ ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి ఈ.కామర్స్ వెబ్‌సైట్‌లలో మీకు అందుబాటులో ఉన్నాయి. వీటి ధరలు కూడా మీకు అందుబాటులోనే ఉన్నాయి. సుమారు రూ.2 నుంచి రూ.3 వేల లోపుగానే ఇలాంటి వాటర్ స్ప్రింక్లర్ ఫ్యాన్‌ను మీ ఇంటికి తెచ్చుకోవచ్చు.

# ఎండు కొబ్బరి ముక్క తింటే ఎన్ని లాభాలో తెలుసా..?



## నరాల సమస్యతో బాధపడే వారికి వరంలాంటిది..!

మన దేశంలో ఎండు కొబ్బరిని అందరి ఇళ్లలో వాడుతుంటారు. పూజ నుండి వంట వరకు అన్నింటిలో కొబ్బరిని ఉపయోగిస్తుంటారు. ఎండు కొబ్బరిని అనేక వంటకాల తయారీలో కూడా వాడుతుంటారు. ఇది తినడానికి చాలా రుచిగా కూడా ఉంటాయి. ఎండు కొబ్బరిని ఉపయోగించడం వల్ల ఆహారం రుచి పెరగడమే కాకుండా, దాని వినియోగం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం అంటున్నారు నిపుణులు. ఎండుకొబ్బరిలో ప్రొటీన్లు, విటమిన్లు, ఐరన్, కాల్షియం, మాంగనీస్, సెలీనియం, కాపర్, ఫాస్పరస్, పొటాషియం, మెగ్నీషియం వంటి మూలకాలు ఉంటాయి. అంతే కాకుండా ఎండు కొబ్బరిలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు కూడా ఉన్నాయి. అయితే ఎండు కొబ్బరి తినడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ, కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. కాబట్టి ఎండు కొబ్బరి వల్ల కలిగే లాభనష్టాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. రుచి కోసం ఎండు కొబ్బరి తినడం వల్ల మనకు అనేక ప్రయోజనాలు లభిస్తుండగా, ఏదైనా తీపి లేదా కూరగాయలలో ఎండు కొబ్బరిని కలుపుకుంటే, దాని రుచి మరింత పెరుగుతుంది. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల రోగనిరోధక వ్యవస్థ బలపడుతుంది. అనేక ఇతర వ్యాధులు కూడా నయమవుతాయి. ఇందులో ఉండే గుణాలు దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఉపశమనం కలిగించడమే కాకుండా శరీరంలోని కొలెస్ట్రాల్ ను కూడా సులభంగా తగ్గిస్తాయి. కాబట్టి తరచుగా అనారోగ్య సమస్యలతో బాధపడేవారు తప్పకుండా ఎండుకొబ్బరిని ఆహారంలో తీసుకోవాలి. ఎండు కొబ్బరి తినడం వల్ల మన మెదడుకు పదును పెట్టడంతోపాటు జ్ఞాపకశక్తి పెరుగుతుంది. అదే సమయంలో మన హృదయాన్ని బలపరుస్తుంది. కొబ్బరిని పొడి లేదా తడి రూపంలో తినడం వల్ల మన జుట్టుకు చాలా మేలు జరుగుతుంది. ఎండు కొబ్బరిని తినడం వల్ల మన జుట్టు రాలడం ఆగిపోతుంది. క్రమంగా కొత్త జుట్టు పెరిగేలా చేస్తుంది. పైగా మీ కేశాలు నల్లటి రంగులో నిగనిగలాడుతుంది. అంతేకాదు.. ఎముకలకు కూడా మేలు చేస్తుంది. ఎండు కొబ్బరి తినడం వల్ల మన ఎముకలకు బలం చేకూరడంతో పాటు వాటిలోని పగుళ్ల శబ్దం కూడా ఆగుతుంది. ఎండు కొబ్బరి తినడం తలనొప్పితో బాధపడేవారికి చాలా మేలు చేస్తుంది. ఎండు కొబ్బరి తింటే మన శరీరానికి బలం చేకూరుతుంది. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల రక్తహీనత సమస్య నుండి ఉపశమనం లభిస్తుంది. ఎందుకంటే ఎండు కొబ్బరిలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. అందువల్ల, మీరు ఎండు కొబ్బరిని తీసుకుంటే, అది శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచుతుంది. దీని వల్ల రక్తం లేకపోవడం పోతుంది. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఎందుకంటే ఎండు కొబ్బరిలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. అందువల్ల, మీరు ఎండు కొబ్బరిని తీసుకుంటే, అది మీ రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. దీని వల్ల మీరు ఎలాంటి వైరల్ ఇన్ఫెక్షన్‌ను చాలా వరకు నివారించవచ్చు. ఎండిన కొబ్బరిని తీసుకోవడం గుండెకు చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఎండు కొబ్బరిని రోజూ తీసుకుంటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే, ఎండు కొబ్బరి శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగ్గా ఉంచడంలో సహాయపడుతుంది. ఎందుకంటే ఇందులో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఎండు కొబ్బరిని ఎక్కువ పరిమాణంలో తీసుకోవడం వల్ల బరువు పెరుగుతారు. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు కొబ్బరిని ఎక్కువ మోతాదులో తినకూడదు. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎందుకంటే ఎండు కొబ్బరిలో చాలా పోషకాలు ఉంటాయి. అందువల్ల, మీరు దీనిని తీసుకుంటే, ఇది రొమ్ము క్యాన్సర్ మరియు ప్రోస్టేట్ క్యాన్సర్ కణాలు ఏర్పడకుండా నిరోధించవచ్చు. ఎండు కొబ్బరిని ఎక్కువ పరిమాణంలో తీసుకోవడం వల్ల కడుపు సంబంధిత సమస్యలు వస్తాయి. మీరు దానిని ఎక్కువగా తీసుకుంటే, వాంతులు, కడుపు నొప్పికి కారణం కావచ్చు. ఎండిన కొబ్బరిని అధికంగా తీసుకోవడం మధుమేహ రోగులకు మంచికాదంటున్నారు. ఎందుకంటే కొబ్బరిలో చాలా చక్కెర ఉంటుంది. కాబట్టి దీన్ని తీసుకోవడం వల్ల షుగర్ లెవల్స్ పెరుగుతాయి.



# కొవ్వే కదా అని లైట్ తీసుకోకండి.. తేడా కొడితే మీ పని అంతేనట.. బీకేర్‌ఫుల్..



కొలెస్ట్రాల్ సమస్య ఇప్పుడు ప్రతీ ఇంట్లో కూడా పట్టిపీడిస్తోంది. అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు ఈ సమస్యకు ప్రధాన కారణం.. బయటి ఆహారం ఎంత ఎక్కువగా తీసుకుంటే అంత చెడ్డ కొలెస్ట్రాల్ ఉంటుంది. ప్రతీరోజూ వ్యాయామం చేయకపోతే ప్రమాదం ఎక్కువ అవుతుంది. అయితే, మీ జీవక్రియ బాగా ఉంటే, కొలెస్ట్రాల్ స్థాయిల గురించి పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కానీ చెడు కొలెస్ట్రాల్ లెవెల్స్ ఒక్కసారిగా పెరిగితే ప్రమాదం కొనితెచ్చున్నట్లే.. చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరిగినప్పుడు, అది రక్తనాళాల్లో పేరుకుపోతుంది. దీని వల్ల రక్తనాళాలు ఇరుకుగా మారి రక్తప్రసరణకు ఆటంకం ఏర్పడుతుంది. ఇది రక్తపోటు, గుండె జబ్బులు ప్రమాదాన్ని పెంచుతుంది. అధిక కొలెస్ట్రాల్ గుండె జబ్బుల ప్రమాదాన్ని రెట్టింపు చేస్తుంది. చెడు కొలెస్ట్రాల్ అధిక స్థాయిలు ఏ సమయంలోనైనా గుండె సమస్యలకు దారితీస్తుంది. కానీ చాలా తక్కువ మందికి అధిక కొలెస్ట్రాల్, దాని ప్రభావాల గురించి తెలుసు.. అందుకే గుండెపోటు, పక్షవాతం లాంటి ప్రమాదకర వ్యాధులకు దూరంగా ఉండాలంటే.. కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గించుకోవాలి. అధిక కొలెస్ట్రాల్ లక్షణాలు: కొలెస్ట్రాల్ స్థాయి పెరిగినప్పుడు, హృదయ స్పందన రేటు పెరుగుతుంది. కొంచెం గట్టిగా నడిచినా, మెట్లు ఎక్కినా ఊపిరి పీల్చుకునేందుకు ఆయాసంతో ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఇలాంటి సమయంలో చాలా మందికి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. కళ్ల కింద ఉబ్బడం కొలెస్ట్రాల్ లక్షణం. కొన్నిసార్లు పసుపు రంగు మచ్చల్లాంటివి కళ్ళపై కనిపిస్తాయి. ఇది హై కొలెస్ట్రాల్ లక్షణం కూడా కొలెస్ట్రాల్ స్థాయి పెరిగితే శరీరంలో రక్త ప్రసరణకు ఆటంకం ఏర్పడుతుంది. ఒక్కసారిగా నరాలు మొద్దుబారిపోతాయి. ఆ సమయంలో కాళ్లకు చలనం కూడా అనిపించదు.. ఛాతీ నొప్పి, ఛాతీలో ఒత్తిడి, అసౌకర్యం కొలెస్ట్రాల్ పెరిగిన లక్షణాలు. ధమనులలో కొలెస్ట్రాల్ పేరుకుపోవడం వల్ల అడ్డంకులు ఏర్పడతాయి. దీనివల్ల గుండె జబ్బులు పెరుగుతాయి. కొలెస్ట్రాల్ వల్ల కూడా అధిక రక్తపోటు రావచ్చు. అధిక రక్త కొలెస్ట్రాల్ స్థాయిలు ధమనులపై ఒత్తిడిని కలిగిస్తాయి. దీని కారణంగా, రక్త ప్రసరణ చెదిరిపోతుంది.. రక్తపోటు పెరుగుతుంది. కొలెస్ట్రాల్ వల్ల దృష్టి మసకబారుతుంది. కళ్లు దెబ్బతింటాయి. అందుకే.. ఇలాంటి పరిస్థితిని తెచ్చుకోవద్దంటున్నారు ఆరోగ్య నిపుణులు.. కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుకునే మార్గాలు.. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి తినడం, మద్యం త్రాగటం నియంత్రించాలి. వీధి ఆహారాన్ని తరచుగా తినవద్దు. నూనె, కొవ్వు రహిత ఆహారానికి దూరంగా ఉండాలి. కూరగాయలు, ధాన్యాలు, గింజలు, పండ్లు, చేపలు మొదలైన వాటిని ఎక్కువగా తినండి. తినడం, త్రాగడంతో పాటు, క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. తగినంత నిద్ర పొందండి, ఒత్తిడిని తగ్గించుకోండి. ప్రతి 3 నెలలకు రక్త పరీక్ష చేయడం ద్వారా కొలెస్ట్రాల్ స్థాయిలను తనిఖీ చేయండి. ఇవన్నీ కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచుతాయి..

## ఇంత చిన్న వెల్లుల్లి ఏం చేస్తుందనుకుంటే పొరపాటే..! ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఇలా తింటే..

# ఎన్నో రోగాలకు దివ్యౌషధం..!!

అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలిగించే ఆహార పదార్థాలలో వెల్లుల్లి ఒకటి. వెల్లుల్లిలో విటమిన్లు సి, కె, ఫోలేట్, మాంగనీస్, సెలీనియం, ఫైబర్, ఐరన్, కాల్షియం, ఫాస్పరస్, కాపర్, పొటాషియం వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. విటమిన్ సి, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే వెల్లుల్లి రసాన్ని ఉదయాన్నే పరగడుపున తాగితే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో వెల్లుల్లి రసం తాగితే ఎన్నో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చునని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. జీర్ణ సమస్యలు రాకుండా ఉండాలంటే వెల్లుల్లిని ఆహారంలో చేర్చుకోవడం మంచిది. వెల్లుల్లి రసం తాగడం వల్ల పొట్టలోని ఇన్ఫెక్షన్లు, గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు రాకుండా కాపాడుతుంది. జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది. ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలకు చెక్ పెడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో వెల్లుల్లి రసం తాగడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ కూడా అదుపులో ఉంటుంది. వెల్లుల్లిలోని అల్లిసిన్ దీనికి సహాయపడుతుంది. అధిక కొలెస్ట్రాల్ తో బాధపడేవారు ఉదయాన్నే బ్రేక్ ఫాస్ట్ సమయంలో వెల్లుల్లి రసం తాగాలి. ఇది చెడు కొలెస్ట్రాల్‌తో పోరాడి టాక్సిన్స్ ను బయటకు పంపిస్తుంది. వెల్లుల్లి రసం తాగడం వల్ల గుండె ఆరోగ్యానికి మంచిది. రోజూ వెల్లుల్లి రసం తీసుకుంటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె సంబంధిత వ్యాధులు దూరం అవుతాయి. ఇవి రక్తపోటును తగ్గించడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. వెల్లుల్లి శ్వాసకోశసమస్యలనుండికూడాఉపశమనంకలిగిస్తుంది.వెల్లుల్లిలోఉండే యాంటీబ్యాక్టీరియల్ భాగాలు దీనికి సహాయపడతాయి. ఉదయాన్నే వెల్లుల్లి రసాన్ని తాగడం వల్ల ఇన్ఫెక్షన్లు, వ్యాధులు దూరం అవుతాయి. ఇమ్యూనిటీ పెరుగుతుంది. వెల్లుల్లి కాలేయ ఆరోగ్యానికి కూడా మంచిది. కాలేయం, మూత్రపిండాలు, రక్తప్రవాహానికి అద్భుతమై డిటాక్స్ ఫైయర్ గా పనిచేస్తుంది. మెదడు పనితీరును రక్షిస్తుంది. జ్ఞాపకశక్తి, దృష్టి మెరుగుపరుస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే వెల్లుల్లిని తినడం వల్ల కొన్ని రకాల క్యాన్సర్‌ల రిస్క్ తగ్గుతుంది. బరువు తగ్గడానికి వెల్లుల్లి రసాన్ని కూడా ఆహారంలో చేర్చుకోవచ్చు. శరీరంలోని అనవసరమైన క్యాలరీలను కరిగించడంలో ఇవి మేలు చేస్తాయి. వెల్లుల్లి రసం బరువును తగ్గించడంలో సహాయపడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు ఉండే వెల్లుల్లి రసం తాగడం వల్ల మెదడు ఆరోగ్యానికి కూడా మంచిది. విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే వెల్లుల్లి రసం తాగడం వల్ల చర్మ ఆరోగ్యానికి కూడా మంచిది. చర్మ ఆరోగ్యానికి కూడా వెల్లుల్లి తోడ్పడుతుంది. మొటిమలను, మంటను తగ్గిస్తుంది.



# ఫ్రిజ్‌లో ఉంచిన ఆహారాన్ని ఎన్ని గంటల తర్వాత తినకూడదు?



బిజీగా ఉన్న నగర జీవితంలో ఆకలితో ఉన్నప్పుడు తాజా ఆహారాన్ని తయారు చేయడం సాధ్యం కాదు. అయితే ఆహారం త్వరగా చెడిపోకుండా ఉండేందుకు, ఎక్కువ సేపు పాడైపోకుండా ఉండేందుకు ఆహారాన్ని తయారు చేసి ఫ్రిజ్‌లో పెట్టే వారు చాలా మందే ఉన్నారు. సమయాన్ని ఆదా చేయడానికి రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేస్తారు. రిఫ్రిజిరేటర్‌లో మిగిలిపోయిన వాటిని నిల్వ చేయడం ఉద్దేశ్యం ఆహారం వృధా కాకుండా నిరోధించడం లేదా సమయాన్ని ఆదా చేయడం. ఫ్రిజ్‌లో ఉంచిన ఆహారం పాడైపోకుండా కాపాడుతుంది. గడ్డకట్టడం ఉద్దేశ్యం ఏమిటంటే, కూరగాయలు, పండ్లు పాడవకుండా నిరోధించడం ద్వారా ఎక్కువ కాలం తాజాగా ఉంచడం. కానీ అన్ని ఆహారాలు ఎక్కువ కాలం ఉండవు. అందుకే రిఫ్రిజిరేటర్‌లో ఉంచిన ఆహారం, పండ్లు, కూరగాయలు ఎంత సమయం తర్వాత తినకూడదో తెలుసుకుందాం. రిఫ్రిజిరేటర్‌లో ఉంచిన వండిన అన్నం 1 రోజులోపు తినాలి. మీరు వండిన ఆహారాన్ని రిఫ్రిజిరేటర్‌లో ఉంచినట్లయితే అది తక్కువ సమయంలో దాని పోషక విలువలను కోల్పోతుంది. అయితే ఆయుర్వేదం ప్రకారం, అన్ని వండిన ఆహారం కేవలం 6 గంటల పాటు పోషకాహారాన్ని అందిస్తుంది. ఆ తర్వాత దానిలోని పోషకాలు కోల్పోతాయి. మీరు గోధుమ రోటీని రిఫ్రిజిరేటర్‌లో ఉంచినట్లయితే, అది రోటీని తయారు చేసిన 12 నుండి 14 గంటలలోపు తినాలి. అలా చేయకపోతే, అందులో ఉన్న పోషకాలు పోతాయి. ఎక్కువసేపు ఫ్రిజ్‌లో ఉంచిన బ్రెడ్‌ను తిన్నట్లయితే మీకు కడుపు నొప్పిని కూడా వస్తుంది మీరు మీ భోజనంలో మిగిలిపోయిన పప్పును చెడిపోకుండా ఉండటానికి మీరు ఫ్రిజ్‌లో ఉంచినట్లయితే, దానిని 2 రోజులలోపు తినండి. రిఫ్రిజిరేటర్‌లో నిల్వ ఉంచిన పప్పును 2 రోజుల తర్వాత తింటే, కడుపులో గ్యాస్ ఉత్పత్తి ప్రారంభమవుతుంది. చాలా సార్లు మనం ఫ్రిజ్‌లో ఒక వారం పాటు పండ్లు, కూరగాయలను నిల్వ చేస్తాము. అయితే ఎక్కువ కాలం పాటు ఫ్రిజ్‌లో ఉంచిన కూరగాయలు, పండ్లు వాటి పోషక విలువలను కోల్పోతాయి. వాటిని తినడం వల్ల మీకు మంచి కంటే హాని ఎక్కువ. కూరగాయలు, పండ్లు కోయకుండా 3 నుండి 4 రోజులు ఉంచవచ్చు. అంతకంటే ఎక్కువ రోజులు ఉంచకూడదని నిపుణులు సూచిస్తున్నారు. మీరు తరిగిన పండ్లను శీతలీకరించినట్లయితే, అది 6 గంటలలోపు తినాలి. లేకుంటే అది మీ అనారోగ్యానికి కారణమవుతుంది. బియ్యం, పప్పు, రోటీ లేదా రోటీ పిండి వంటి ఏదైనా రిఫ్రిజిరేటర్‌లో ఉంచిన తర్వాత అన్ని వస్తువులను పూర్తిగా పాత్రతో కప్పి, వండిన ఆహారాన్ని 24 గంటల్లోపు తినాలి.

# ఈ గింజాలు ఆరోగ్యానికి వరం కంటే ఎక్కువ..! రోజూ తింటే రోగాలు మాయం.. మెరిసే, అందమైన చర్మం మీ సొంతం..!!



జాక్‌ఫ్రూట్ లాగానే జాక్‌ఫ్రూట్ విత్తనాలను తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. జాక్‌ఫ్రూట్ గింజల్లో ఐరన్, కాల్షియం, కాపర్, పొటాషియం వంటి అంశాలు ఉంటాయి. ఇవి అనేక వ్యాధులను నయం చేయడంలో సహాయపడతాయి. జాక్‌ఫ్రూట్ గింజలలో రిబోఫ్లావిన్, థయామిన్ కూడా ఉన్నాయి. ఇవి కళ్ళు, చర్మం, జుట్టుకు మేలు చేస్తాయి. అనేక పోషకాలు పుష్కలంగా ఉన్న పనస గింజలు జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో సహాయపడతాయి. రక్తహీనతను అధిగమించడంలో జాక్‌ఫ్రూట్ గింజలు కూడా ప్రయోజనకరంగా పరిగణించబడతాయి. కావున, జాక్‌ఫ్రూట్ విత్తనాలను ఖచ్చితంగా తినండి. రక్తహీనతను అధిగమించడానికి జాక్‌ఫ్రూట్ విత్తనాలను తీసుకోవడం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే జాక్‌ఫ్రూట్ గింజలు ఇనుముకు మంచి మూలం. జాక్‌ఫ్రూట్ గింజలను తీసుకోవడం వల్ల శరీరంలో ఐరన్ పరిమాణం పెరుగుతుంది. ఇది రక్తహీనతను దూరం చేస్తుంది. జాక్‌ఫ్రూట్ గింజల్లో మంచి మొత్తంలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. జాక్‌ఫ్రూట్ గింజలను తీసుకోవడం కళ్ళకు చాలా ప్రయోజనకరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఎందుకంటే జాక్‌ఫ్రూట్ గింజల్లో విటమిన్ ఎ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అందువల్ల, కంటి చూపును మెరుగుపరచడానికి, మీరు తప్పనిసరిగా జాక్‌ఫ్రూట్ గింజలను తినాలి. రోగ నిరోధక శక్తిని పెంచడంలో జాక్‌ఫ్రూట్ విత్తనాలను తీసుకోవడం చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే జాక్‌ఫ్రూట్ సీడ్స్‌లో యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేసే విటమిన్ సి గుణాలు ఉంటాయి. దీని కారణంగా రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. బూస్ట్ జాక్‌ఫ్రూట్ గింజల్లో కార్బోహైడ్రేట్లు మరియు విటమిన్ బి కాంప్లెక్స్ ఉంటాయి. ఇవి మీ ఆహారాన్ని శక్తిగా మార్చడంలో మరియు ఆరోగ్యకరమైన జీవక్రియను పెంచడంలో సహాయపడతాయి. జాక్‌ఫ్రూట్ గింజలను తీసుకోవడం జీర్ణవ్యవస్థకు చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే జాక్‌ఫ్రూట్ గింజల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. జాక్‌ఫ్రూట్ గింజలను తీసుకోవడం ద్వారా మలబద్ధకం, కడుపు సంబంధిత సమస్యలు నయమవుతాయి.

# మధుమేహుల ఆరోగ్యంపై సబ్జా గింజల మ్యాజిక్..లాభాలు మామూలుగా లేవుగా!!

జీవనశైలి సరిగ్గా లేకపోతే, శరీరంలో అనేక వ్యాధులు రావడం ప్రారంభమవుతాయి. అలసట, అనారోగ్యం ఒక వ్యక్తిని ఒత్తిడికి గురి చేస్తుంది. చెడు ఆహారపు అలవాట్లు, అస్తవ్యస్థమైన జీవనశైలి కారణంగా అనేక రోగాలు ప్రజలను వెంటాడుతున్నాయి. ప్రస్తుతం చాలా మంది ప్రజలు మధుమేహం, మలబద్ధకం వంటి ఆరోగ్య సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారు. మధుమేహం రావడం సర్వసాధారణం. నీరు, ఫైబర్ లేకపోవడం వల్ల మలబద్ధకం సమస్య ఏర్పడుతుంది. ఇటువంటి సమస్యలను తగ్గించడానికి లేదా ఉపశమనం పొందడానికి ఇంటి నివారణలు చక్కటి ఫలితాలను ఇస్తాయి. ఆయుర్వేదంలో చాలా ప్రయోజనకరంగా భావించే సబ్జా గింజలతో మధుమేహం, మలబద్ధకాన్ని ఎలా నివారించవచ్చో తెలుసుకుందాం.. మధుమేహం నయం కాదు. అయితే, కొన్ని ఇంటి చిట్కాలు, ఆయుర్వేద ఔషధాలు తీసుకోవడం వల్ల బ్లడ్ షుగర్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. సబ్జా విత్తనాల్లో ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉన్నాయి. మీరు తరచుగా మలబద్ధకంతో బాధపడుతుంటే, ప్రతిరోజూ సబ్జా గింజలను తినండి. ఇందులో పీచు పుష్కలంగా ఉండి మలబద్ధకాన్ని దూరం చేస్తుంది. మధుమేహంతో బాధపడేవారు సబ్జా గింజలను తీసుకోవచ్చు. వీటిని మీరు తాగే నీళ్లలో నానబెట్టుకుని తాగటం ఉత్తమం. ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగటం వల్ల ఫలితం ఉంటుంది. శరీరంలోని బ్లడ్ షుగర్ లెవెల్‌ను కంట్రోల్‌లో ఉంచడంలో సహాయపడుతుంది. తక్కువ నీరు త్రాగడం, సరైన జీవనశైలి కారణంగా యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ వస్తుంది. సబ్జా గింజలు వీలైనంత ఎక్కువ నీరు త్రాగడమే కాకుండా మూత్రనాళ ఇన్ఫెక్షన్లను కూడా నయం చేస్తాయి.

# స్పోర్ట్స్

# కంగారుల పని పట్టాలి..

అప్పుడే బుమ్రా సేన కు పెర్త్ లో బలం దక్కేది ఇంకొన్ని గంటలు గడిస్తే చాలు.. ఆస్ట్రేలియా వేదికగా ప్రతిష్టాత్మకమైన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ మొదలవుతుంది. పెర్త్ వేదికగా భారత కాలమానం ప్రకారం శుక్రవారం ఉదయం ఏడు గంటల 30 నిమిషాల నుంచి తొలి టెస్ట్ ఆరంభమవుతుంది.రోహిత్ శర్మ వ్యక్తిగత కారణాలవల్ల గైర్హాజరు కావడంతో.. తొలి టెస్ట్ నాయకత్వ బాధ్యత బుమ్రా కు అప్పజెప్పింది టీమిండియా మేనేజ్మెంట్. దీంతో అతని సారథ్యంపై చర్చలు మొదలయ్యాయి. 2022లో బుమ్రా టీమిండియా కు నాయకత్వం వహించాడు. ఇంగ్లాండ్ జట్టుపై జరిగిన ఆ మ్యాచ్లో భారత్ ఓడిపోయింది.. ఇక ప్రస్తుతం పెర్త్ టెస్ట్ పై టీమ్ ఇండియా అభిమానులకు భారీ అంచనాలు లేవు. ఎందుకంటే స్వదేశంలో జరిగిన మూడు టెస్టుల సిరీస్ ను న్యూజిలాండ్ చేతిలో భారత్ కోల్పోయింది.. టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా వైట్ వాష్ కు గురైంది.. భారత జట్టుకు అత్యంత బలమైన బ్యాటింగ్ కొంతకాలంగా బలహీనంగా కనిపిస్తోంది. న్యూజిలాండ్ జట్టుతో జరిగిన సిరీస్లో అది ప్రధానంగా కనిపించింది. దీంతో బౌలర్ల పైనే అభిమానులకు కాస్త ఆశలు ఉన్నాయి.. అయితే పెర్త్ వేదికగా జరిగే టెస్టుల్లో బౌలర్లు సత్తా చాటాల్సి ఉంది. కంగారు బ్యాటర్లకు ముకుతాడు వేయాల్సి ఉంది. అప్పుడే ఈ సిరీస్ లో అభిమానులు ఆశించినట్టు భారత్ ముందడుగు వేయగలుగుతుంది. 2018 -19 సీజన్లో విరాట్ ఆధ్వర్యంలో భారత్ జట్టు ఆస్ట్రేలియాలో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ గెలిచి సరికొత్త చరిత్ర సృష్టించింది.. రెండు సంవత్సరాల తర్వాత మళ్లీ అదే మ్యాజిక్ రిపీట్ చేసింది. ఈ రెండు సీజన్లలో భారత జట్టును గెలిపించింది బుమ్రా అనడంలో సందేహం లేదు.. తన అద్భుతమైన బంతులతో ఆస్ట్రేలియా బ్యాటర్లకు బుమ్రా చుక్కలు చూపించాడు. మైదానం కాస్త అనుకూలంగా ఉంటే చాలు అతడు ఆస్ట్రేలియా బౌలర్ల కంటే రెట్టించిన



ఉత్సాహంతో రెచ్చిపోతాడు.. అందువల్లే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ జరిగే మైదానాలను పేస్ కు అనుకూలంగా ఆస్ట్రేలియా రూపొందించలేకపోతుందని కథనాలు వినిపిస్తున్నాయి. ఆస్ట్రేలియాతో బుమ్రా 7 మ్యాచ్ లు ఆడాడు.. 21.25 సగటుతో 34 వికెట్లు సొంతం చేసుకున్నాడు.. మెల్బోర్న్ వేదికగా 2018లో భారత్ ఆస్ట్రేలియా పై ఘనవిజయం సాధించింది. ఈ విజయంలో బుమ్రా కీలకపాత్ర పోషించాడు. ఆరు వికెట్లు పడగొట్టి ఆస్ట్రేలియా కు పీడ కలను మిగిల్చాడు. ఇక మిగతా మ్యాచ్లలో అతడు అదరగొట్టాడు. ఇటీవల న్యూజిలాండ్ సిరీస్ లో గొప్పగా వికెట్లను సాధించలేక పోయినప్పటికీ.. ఆస్ట్రేలియా ఆటగాళ్లను వణికించగల సత్తా బుమ్రా కు వందనడంలో ఎటువంటి సందేహం లేదు. ప్రారంభంలో అతడు గనుక వికెట్లను పడగొడితే.. మిగతా పని ఇతర బౌలర్లైన జడేజా, అశ్విన్, వాషింగ్టన్ సుందర్ వంటి వారు చూసుకుంటారు. మహమ్మద్ సిరాజ్ ఇటీవల కాలంలో గొప్ప గణాంకాలను నమోదు చేయలేకపోయినప్పటికీ.. గత రికార్డు చూసుకుంటే.. అతడు రాణించే అవకాశం కనిపిస్తోంది. ఆస్ట్రేలియాపై మూడు మ్యాచ్ లు ఆడిన సిరాజ్.. 29.53 సగటుతో ఏకంగా 13 వికెట్లు సొంతం చేసుకున్నాడు. ఇక తొలి టెస్ట్ జరిగే పెర్త్ స్పిన్ బౌలర్లకు అంతగా అనుకూలించకపోయినప్పటికీ.. మ్యాచ్ మొదలైన మూడో రోజు నుంచి మైదానం పూర్తిగా మారుతుందని క్యూరేటర్ చెబుతున్నారు. సో ఈ లెక్కన భారత బౌలర్లు రెట్టించిన ఉత్సాహంతో రాణించాల్సిన అవసరం ఉంది. ఆస్ట్రేలియాను త్వరగా అవుట్ చేసి.. ఆ తర్వాత బ్యాటర్లు తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తే పెర్త్ మన సొంతం అవడం పెద్ద విషయం కాదని క్రికెట్ విశ్లేషకులు చెబుతున్నారు.

# తెలుగు టైటాన్ ప్లే ఆఫ్ ఆశలు సజీవం!

ప్రో కబడ్డీ 11వ సీజన్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. అన్ని మ్యాచ్‌లు కబడ్డీ అభిమానులను అలరిస్తున్నాయి. ప్రో కబడ్డీ 11వ సీజన్‌లో భాగంగా బుధవారం గుజరాత్ జెయింట్స్, దబాంగ్ ఢిల్లీ మధ్య మ్యాచ్ నోయిడా ఇండోర్ స్టేడియంలో జరిగింది. ఈ మ్యాచ్‌లో 39%-%39తో డ్రాగా ముగిసింది. ఢిల్లీ తరఫున మరో సూపర్ 10ని కైవసం చేసుకున్న అషు మాలిక్ నుంచి బలమైన ప్రదర్శన ఉన్నప్పటికీ, బెంచ్ వెలుపల పార్తీక్ దహియా యొక్క ప్రభావవంతమైన ప్రదర్శన, 20 పాయింట్లతో, గుజరాత్ జెయింట్స్‌ను చివరి వరకు వేటలో ఉంచింది. సాయంత్రం తర్వాత మరో ఉత్కంఠభరితమైన పోటీని అందించింది. తెలుగు టైటాన్స్ యూ ముంబాపై 31%-%29తో విజయం సాధించింది. నోయిడా ఇండోర్ స్టేడియంలో జరిగిన ఉత్కంఠ పోరులో యు ముంబాను అధిగమించిన టైటాన్స్ నిశ్చయమైన రక్షణాత్మక ప్రయత్నం, ఆశిష్ నర్వాల్ నుండి 8 పాయింట్ల కీలక సహకారంతో టైటాన్స్ కష్టపడి విజయం సాధించింది.ప్రో కబడ్డీ లీగ్ 11 వ సీజన్ పాయింట్ల పట్టిక ఈరోజు దగ్గరి పోటీ జరిగిన మ్యాచ్‌ల తర్వాత కొన్ని ఆసక్తికరమైన మార్పులను చూసింది. దబాంగ్ ఢిల్లీ కేసీ, గుజరాత్ జెయింట్స్ 29%-%29తో డ్రాగా ఆడాయి, ప్రతీ జట్టుకు కీలక పాయింట్ లభించింది. అదే సమయంలో, తెలుగు టైటాన్స్ యూ ముంబాపై 31%-%29 తేడాతో స్వల్ప విజయం సాధించి, తమ ప్లేఆఫ్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. ఈ ఫలితాలు ఎలా ఉన్నప్పటికీ, హర్యానా స్టీలర్స్



11 మ్యాచ్‌లలో 41 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. యూ ముంబా, వారి ఓడిపోయినప్పటికీ, రెండవ స్థానంలో కొనసాగుతోంది, కానీ ఇప్పుడు 12 మ్యాచ్‌ల నుండి 40 పాయింట్లతో స్టీలర్స్‌కు అద్భుతమైన దూరంలో ఉంది. బెంగళూరు బుల్స్‌పై పాట్నా పైరేట్స్ అద్భుత విజయం (54%-%31)తో 37 పాయింట్లతో నాలుగో స్థానానికి పడిపోయిన పుణెరి పల్టన్‌ను అధిగమించి 38 పాయింట్లతో మూడో స్థానానికి ఎగబాకింది. తెలుగు టైటాన్స్ కష్టపడి విజయం సాధించి 37 పాయింట్లతో ఐదో స్థానానికి ఎగబాకింది, జైపూర్ పింక్ పాంథర్స్, ఒక మ్యాచ్ తక్కువ ఆడి, ఇప్పుడు 35 పాయింట్లతో ఆరో స్థానంలో ఉంది, దబాంగ్ ఢిల్లీ కేసీతో సమంగా ఉంది. ఇక తమిళ్ తలైవాస్, యూపీ యోధాస్ ఎనిమిదో స్థానం కోసం టైలో కొనసాగుతున్నాయి, రెండూ 28 పాయింట్లతో ఉన్నాయి. ఇక బెంగాల్ వారియర్జ్ గట్టి పోటీ ఇస్తున్నా.. విజయాలు సాధించడం లేదు. దీంతో 23 పాయింట్లతో 10వ స్థానంలో కొనసాగుతోంది. గుజరాత్ జెయింట్స్ డ్రా 15 పాయింట్ల వరకు చేరుకోవడానికి సహాయపడుతుంది, కానీ వారు స్టాండిరగ్‌లో 11వ స్థానంలో ఉన్నారు. బెంగళూరు బుల్స్ 12 మ్యాచ్‌లలో 14 పాయింట్లతో చివరి స్థానంలో కొనసాగుతూ, తమ ప్రచారాన్ని మలుపు తిప్పలేకపోయింది.

# ఆస్ట్రేలియా సిరీస్ పై గంభీర్ భవితవ్యాన్ని నిర్ణయించనుంది

హెడ్ కోచ్ గా నియమితులైన నాటి నుంచి గౌతమ్ గంభీర్ మారిపోయాడు. జట్టు ఆటగాళ్లతో కలిసిపోవడం మొదలుపెట్టాడు. అయితే ఫలితాలు మిశ్రమంగా వచ్చాయి. ఇప్పుడు త్వరలో జరగబోయే ఆస్ట్రేలియా సిరీస్ పై ఉత్కంఠ ఏర్పడిరది. ఆటగాళ్లు మాత్రమే కాకుండా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ భవితవ్యాన్ని కూడా నిర్ణయించనుంది. ఇటీవల న్యూజిలాండ్ జట్టుతో స్వదేశంలో జరిగిన టెస్ట్ సిరీస్లో భారత్ 0-3 తేడాతో ఓటమిపాలైంది. దీంతో గౌతమ్ గంభీర్ పై తీవ్ర ఒత్తిడి నెలకొంది.. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా గడ్డపై జరిగే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత జట్టు గనుక గెలిస్తే గౌతమ్ గంభీర్ పై ఉన్న అపప్రద తొలగిపోతుంది. న్యూజిలాండ్ జట్టుతో జరిగిన సీరియస్ లో భారత ఆటగాళ్లు స్పిన్ ట్రాక్ లపై తేలిపోవడం గౌతమ్ గంభీర్ ను ఇబ్బందికి గురిచేసింది. పదేపదే శిక్షణ ఇచ్చినప్పటికీ ఆటగాళ్లు అలా ఔట్ కావడం గౌతమ్ గంభీర్ ను మాత్రమే కాదు సగటు భారతీయ క్రికెట్ అభిమానిని కూడా ఆవేదనకు గురి చేసింది. ఆస్ట్రేలియా మైదానాలు పేస్ తో పాటు స్పిన్ ట్రాక్ లుగా ఉంటాయి. అలాంటప్పుడు ఈ మైదానాలపై భారత ఆటగాళ్లు ఎలా నిలదొక్కుకుంటారనేది ఆసక్తి కరం.. ఈ సమస్యను అధిగమించడానికి గౌతమ్ గంభీర్ ఎలాంటి పరిష్కార మార్గాన్ని చూపించబోతాడో సర్వత్రా ఆసక్తి నెలకొంది. తొలి టెస్ట్ కు రోహిత్ దూరమయ్యాడు. అడిలైడ్ టెస్ట్ ద్వారా అతడు జట్టులో చేరుతాడు. అయితే న్యూజిలాండ్ సిరీస్ లో రోహిత్ దారుణంగా విఫలమయ్యాడు. విరాట్ పూర్తిగా నిరాశపరచాడు. వీరిద్దరూ 35ం వయసులో ఉన్నారు కాబట్టి తదుపరి బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ఆడేది అనుమానమే. అలాంటప్పుడు ఈ సిరీస్లో వారు సత్తా చాటాల్సి ఉంది. మరి వీరి విషయంలో గౌతమ్ గంభీర్ ఎలాంటి ప్రణాళిక రూపొందించాడనేది తెలియాల్సి ఉంది. వీరిద్దరూ ఆడితేనే జట్టుకు కొండంత బలం.. మరోవైపు జట్టులో యువ ఆటగాళ్లకు గౌతమ్ గంభీర్ విశేషమైన ప్రాధాన్యం ఇచ్చాడు. తెలుగు కుర్రాడు నితీష్ కుమార్ రెడ్డి పై పూర్తిస్థాయిలో నమ్మకం ఉంచాడు. అతడిని ఆల్ రౌండర్ గా బరిలోకి దింపుతున్నాడు.. న్యూజిలాండ్ సిరీస్ లో మెరుగ్గా ఆడని ఆటగాళ్లకు కూడా అవకాశాలు ఇచ్చాడు గౌతమ్. కానీ ఈసారి ఆ విధానాన్ని కొనసాగించడం లేదు. కచ్చితంగా ప్రదర్శన చూపిన ఆటగాళ్లకు మాత్రమే అవకాశాలు ఇస్తున్నాడని తెలుస్తోంది. ఒకప్పుడు రవి శాస్త్రి కూడా ఇదే విధానాన్ని అనుసరించాడు. అందువల్లే భారత జట్టు విదేశీ గడ్డపై ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. రవి శాస్త్రి కోచ్ గా ఉన్నప్పుడు విరాట్ కోహ్లీ కెప్టెన్ గా ఉన్నాడు. అప్పుడు ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా జట్లపై టెస్ట్ సిరీస్ గెలిచింది. రాహుల్ ద్రావిడ్ కోచ్ గా ఉన్నప్పుడు కూడా భారత జట్టు ఆస్ట్రేలియాపై మరోసారి గెలుపు సొంతం చేసుకుంది. అయితే ఇదే వారసత్వాన్ని కొనసాగించేందుకు గౌతమ్ గంభీర్ జట్టులో యువ ఆటగాళ్లకు అవకాశాలు ఇచ్చినట్టు తెలుస్తోంది.. ఇక ఈ సిరీస్ తో పాటు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్, ఛాంపియన్స్ ట్రోఫీ 2025, టి20 ప్రపంచ కప్ 2026, వన్డే ప్రపంచ కప్ 2027 వంటి మెగాటోర్నీలు ఉన్నాయి. వాటన్నింటిలో భారత్ సత్తా చాటాలంటే ముందు గౌతమ్ గంభీర్ ఆస్ట్రేలియా గండం నుంచి గట్టెక్కించాలి. అది జట్టును మాత్రమే కాదు, గౌతమ్ గంభీర్ బాధ్యతను కూడా కాపాడుతుంది.

## ఆకాశమే హద్దుగా ఆలీ హసన్ చెలరేగాడు

కసి కొద్ది కొట్టాడు. బలంగా కొట్టాడు. దృఢంగా కొట్టాడు. గట్టిగా కొట్టాడు. ఇష్టానుసారంగా కొట్టాడు. వీర విహారంగా కొట్టాడు. ఆకాశమే హద్దుగా చెలరేగాడు. బంతి మీద కోపం ఉన్నట్టు.. దీర్ఘకాల శత్రుత్వం ఉన్నట్టు కొట్టాడు. పై ఉపమానాలు కూడా సరిపోవు.. ఎందుకంటే అతని బ్యాటింగ్ అలా ఉంది కాబట్టి.. విరోచితమైన ఇన్నింగ్స్ అంటాం కదా.. అతడు ఆడిన ఇన్నింగ్స్ అంతకంటే గొప్పది. బంతి పడటమే ఆలస్యం బౌండరీ లక్ష్యంగా ఆడాడు. బౌండరీ లైన్ చిన్నబోయేలాగా ఆడాడు. బౌలర్ చిన్నబుచ్చుకునేలా ఆడాడు. బంతిని కొట్టుడు కొడితే ఎక్కడో గాల్లో లేచింది. ఇలా ఒకటి కాదు, రెండు కాదు.. ఏకంగా 8సార్లు గాలిలో గింగిరాలు కొట్టింది. స్పెయిన్ వేదికగా టీ 10 మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ లో యునైటెడ్ సీసీ గిరోనా, పాక్ బార్సిలోనా జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్లో ముందుగా పాక్ బార్సిలోనా బ్యాటింగ్ చేసింది. ఆ జట్టు ఆటగాడు ఆలీ హసన్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. 8 బంతుల్లో 8 సిక్సర్లు కొట్టాడు. ముఖ్యంగా ఏడవ ఓవర్లో చివరి ఐదు బంతుల్లో ఐదు సిక్స్ లు కొట్టాడు. ఇక ఎనిమిదో ఓవర్లో వరుసగా మూడు బంతుల్లో మూడు సిక్సర్లు బాదాడు. అతడు బ్యాటింగ్ జోరుకు బార్సిలోనా స్కోర్ బోర్డు రాకెట్ వేగంతో పరుగులు పెట్టింది. మైదానంలో ప్రేక్షకులు ఈ అద్భుతమైన బ్యాటింగ్ చూస్తూ కేరింతలు కొట్టారు. ప్రత్యర్థి సి సి టీం బౌలర్లు ప్రేక్షక పాత్రకు పరిమితమయ్యారు. హసన్ మొత్తంగా 16 బంతులు ఎదుర్కొని 55 పరుగులు చేశాడు. ఇందులో 8 సిక్స్ లు ఉండగా, ఒకే ఒక్క బౌండరీ ఉంది. దీంతో ఆ జట్టు 10 ఓవర్లలో నాలుగు వికెట్లు నష్టానికి 194 పరుగులు చేసింది. ఓవర్ కు 19.4 పరుగుల చొప్పున ఆ జట్టు స్కోర్ చేసింది. టీ -10 చరిత్రలో ఏజట్టుకైనా ఇదే అత్యధిక స్కోర్ కావడం విశేషం. బార్సిలోనా విధించిన 195 పరుగుల విజయ లక్ష్యాన్ని ఛేదించడానికి సీసీ జట్టు రంగంలోకి దిగింది. అయితే ఏ దశలోనూ ఆ టార్గెట్ చేజ్ చేసేటట్టు కనిపించలేదు. ఆటగాళ్లు ధాటిగా ఆడే క్రమంలో వెంటవెంటనే అవుట్ అయ్యారు. ఫలితంగా 9.4 ఓవరలో 95 పరుగులకే ఆల్ అవుట్ అయ్యారు. దీంతో పాక్ బార్సిలోనా జట్టు ఏకంగా 99 పరుగుల తేడాతో విజయం సాధించింది. అయితే ఇది కౌంటి మ్యాచ్ కావడంతో రికార్డుల్లోకి ఎక్కలేదు.. అయితే 8 బంతుల్లో 8 సిక్స్ లు కొట్టిన హసన్ ఓవర్ నైట్ స్టార్ అయిపోయాడు. ఇతడికి కనక పాకిస్తాన్ జాతీయ జట్టులో అవకాశం కల్పిస్తే సంచలనాలు సృష్టిస్తాడని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు..” పాకిస్తాన్ జట్టు క్రికెట్ ఇబ్బందికర పరిస్థితిలో ఉంది. ఇలాంటప్పుడు ఈ తరహా ఆటగాళ్లకు అవకాశాలు కల్పిస్తే బాగుంటుంది. జట్టు ఒక్కసారిగా గాడిలో పడుతుంది. ఇలాంటి ఆటగాళ్లకు అవకాశాలు ఇవ్వాల్సిన బాధ్యత పాకిస్తాన్ క్రికెట్ బోర్డుపై ఉందని” పాక్ క్రికెట్ అభిమానులు సామాజిక మాధ్యమాల వేదికగా వ్యాఖ్యానిస్తున్నారు.

## భారీ ఓటమిని టీమిండియా భరించే పరిస్థితిలో లేదు

### ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్



బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీ ప్రారంభ మవుతున్న నేపథ్యంలో, భారత్ - ఆస్ట్రేలియా జట్లపై ఒత్తిడి పెరిగింది. భారతదేశం గత నాలుగు సిరీస్‌లను గెలుచుకుంది, కానీ ఆస్ట్రేలియా ఆధిపత్యాన్ని తిరిగి సాధించాలను కుంటోంది. రెండు జట్లూ భారీ ఒత్తిడితో సిరీస్‌ను ప్రారంభిస్తుండగా, క్రికెట్ అభిమానులకు మరపురాని క్షణాలను అందించడం ఖాయం. బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీ ప్రారంభమ వుతుండగా, భారత్, ఆస్ట్రేలియా జట్లపై అంచనాలు, ఒత్తిడి చర్చకు కారణమయ్యాయి. పెర్త్‌లోని ఆప్టస్ స్టేడియంలో ప్రారంభమవుతున్న ఐదు టెస్టుల సిరీస్ కోసం క్రికెట్ ప్రపంచం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది. భారత్ తన గత నాలుగు బోర్డర్-గవాస్కర్ సిరీస్‌లను విజయవంతంగా గెలుచుకుంది, అందులో రెండు విజయాలు ఆస్ట్రేలియాలోనే సాధించింది. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా జట్టు ఈ సిరీస్‌ను గెలిచి గతంలో వారి ఆధిపత్యాన్ని తిరిగి కైవసం చేసుకోవాలని చూస్తోంది. ఈ క్రమంలో, మాజీ క్రికెటర్లు వసీం జాఫర్, మైఖేల్ వాన్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి.బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి ముందు టీమ్ ఇండియా స్వదేశంలో తమ చరిత్రలోనే అత్యంత దారుణమైన ఓటమిని ఎదుర్కొన్నప్పటికీ, మాజీ క్రికెటర్ వసీం జాఫర్ టీమిండియా కంటే ఆస్ట్రేలియా పైనే ఒత్తిడి ఉంటుందన్నారు. టెస్టుల్లో ఇండియా ఆస్ట్రేలియాపై మంచి రికార్డ్‌ను కొనసాగిస్తోంది. ఆస్ట్రేలియాపై భారత్ కంటే ఎక్కువ ఒత్తిడి ఉంది. 10 సంవత్సరాలలో వారు భారత్‌ను ఓడిరచలేదు. స్వదేశంలో వరుసగా పరాజయాలను ఎదుర్కొన్నారు. ఆసీస్ మరొక పరాజయం గనక చవిచూస్తే ఆస్ట్రేలియన్లకు నిద్రపట్టదని వసీం జాఫర్ అని జాఫర్ ట్వీట్ చేశాడు. జాఫర్ వ్యాఖ్యలపై ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ తనదైన శైలిలో ప్రతిస్పందించాడు. భారత్ కూడా గణనీయమైన ఒత్తిడిని ఎదుర్కొంటోంది. న్యూజిలాండ్‌తో 0-3 వైట్‌వాష్ తర్వాత వారు మరో భారీ ఓటమిని టీమిండియా భరించే పరిస్థితిలో లేదని వాన్ ట్వీట్ చేశాడు. సిరీస్ తొలి టెస్టులో టీమ్ ఇండియా రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ సేవలను కోల్పోనుంది. అతని స్థానంలో జస్ప్రీత్ బుమ్రా నాయకత్వం వహిస్తున్నాడు. అయితే, మిగతా మ్యాచ్‌లకు రోహిత్ తిరిగి వచ్చే అవకాశం ఉంది. ఈ సిరీస్‌లో రెండు జట్లూ ఒత్తిడితో ముందుకు సాగుతున్నాయి. భారత్ తమ విజయ పరంపరను కొనసాగించాలనుకుంటే, ఆస్ట్రేలియా తమ గౌరవాన్ని నిలబెట్టుకోవాలని తహతహలాడుతోంది. ఈ పోరు రెండు మేటి జట్ల మధ్య జరగనుండటంతో అభిమానులకు మర్చిపోలేని క్షణాలను అందిస్తుందనడంలో సందేహం లేదు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ మరోసారి క్రికెట్ ప్రపంచాన్ని ఊపేయడం ఖాయం.

## బాబాజీ కి జై హో. మీ భవిష్యత్తు కోసం కొంత జ్ఞానం ఆదా చేసుకోండి

### మంజ్రేకర్ ని ఉద్దేశించి షమీ వ్యంగ్యంగా స్పందిస్తూ పోస్టు

టీమిండియా పేసర్ షమీ పై కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. గాయాల చరిత్ర కారణంగా మెగా వేలంలో షమీ ధర తగ్గుతుందని మంజ్రేకర్ భావించగా, షమీ ఇన్‌స్టాగ్రామ్‌లో వ్యంగ్యంగా స్పందించాడు. గాయం నుండి కోలుకుని, రంజీ ట్రోఫీలో పునరాగమనం చేసిన షమీ, ఐపీఎల్ వేలంలో కూడా మంచి ఫామ్ కొనసాగిస్తారని అభిమానులు ఆశిస్తున్నారు. భారత పేసర్ మహ్మద్ షమీపై మాజీ క్రికెటర్, కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ చేసిన వ్యాఖ్యలు ఐపీఎల్ 2025 వేలానికి ముందు హాట్ టాపిక్‌గా మారాయి. షమీ గాయాల చరిత్ర అతని వేలం విలువను తగ్గించవచ్చని అభిప్రాయపడ్డారు. అయితే మంజ్రేకర్ ని ఉద్దేశించి షమీ కూడా షమీ వ్యంగ్యంగా స్పందిస్తూ పోస్టు చేశాడు మంజ్రేకర్‌ను “బాబాజీ” అంటూ సోషల్ మీడియాలో పరోక్షంగా వెక్కిరించారు.షమీ గాయాల చరిత్ర ఐపీఎల్ జట్లకు ఆందోళనగా మారొచ్చు. గతంలో కూడా అతడు గాయాల బారిన పడిన కారణంగా.. ఫ్రాంచైజీలు షమిని భారీ ధరకు తీసుకోవడంలో వెనుకడుగు వేస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. షమీ తన ప్రత్యేక శైలిలో ఈ వ్యాఖ్యలపై స్పందించారు. సోషల్ మీడియా ద్వారా, “బాబాజీకి జై హో. మీ భవిష్యత్తు కోసం కొంత జ్ఞానం ఆదా చేసుకోండి,” అంటూ షమీ కౌంటర్ ఇచ్చాడు. కాగా ఇటీవలి రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో షమీ తన ఫిట్‌నెస్‌ను మరోసారి నిరూపించుకున్నాడు. బెంగాల్ తరఫున ఆడుతూ, మధ్యప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఏడువికెట్లుతీసి తనఫిట్‌నెస్‌పైఉన్నఅనుమానాలను తొలగించారు. 2025 వేలంలో రూ. 2 కోట్ల బేస్ ప్రైస్‌తో నమోదు అయిన షమీ, 2022లో గుజరాత్ టైటాన్స్ ద్వారా రూ. 6.25 కోట్లకు కొనుగోలు చేయబడ్డాడు. మంజ్రేకర్ అభిప్రాయం ప్రకారం, ఈసారి అతని గాయాల చరిత్రపై ఫ్రాంచైజీలు ఆలోచించవచ్చు. అయితే, షమీ తన ఫిట్‌నెస్, ప్రదర్శనతో విమర్శకులకు సమాధానం చెప్పాలని చూస్తున్నాడు. ఈ వివాదం షమీని ఐపీఎల్ 2025లో మరింత దృఢంగా రాణించేందుకు ప్రేరేపిస్తుందా? లేక ఫ్రాంచైజీలు నిజంగానే మంజ్రేకర్ మాటల్ని పరిగణనలోకి తీసుకుంటాయా? తెలియాలంటే మెగా వేలం వరకు వేచి చూడాల్సిందే.



# రామ్ సరసన మిస్టర్ బచ్చన్ హీరోయిన్

నటుడు రామ్ పోతినేని హీరోగా కొత్త సినిమా పట్టాలెక్కింది. 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' విజయాన్ని అందుకున్న మహేశ్ ఈ చిత్రానికి దర్శకత్వం చేయనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై ఇది నిర్మితం కానుంది. తాజాగా ఈ సినిమా పూజా కార్యక్రమం హైదరాబాద్‌లో వేడుకగా జరిగింది. ఇందులో చిత్రబృందం పాల్గొన్నారు. దర్శకులు హను రాఘవపూడి, గోపీచంద్ మలినేని, శివ నిర్వాణతోపాటు సినీ ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొని టీమ్‌కు అభినందనలు తెలిపారు. ముహూర్తపు షాట్‌కు హను రాఘవపూడి క్లాప్ కొట్టారు. దీనికి సంబంధించిన పలు ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. 'డబుల్ ఇస్మార్ట్' తర్వాత రామ్ నటిస్తోన్న చిత్రమిదే. రామ్ 22వ సినిమాగా ఇది సిద్ధమవుతోంది. ఖీజూనీ 22గా ప్రచారంలో ఉంది. హై ఎనర్జీతో న్యూ ఏజ్ స్టోరీగా దీనిని తీర్చిదిద్దనున్నట్లు సమాచారం. రామ్ విభిన్నమైన లుక్‌లో కనిపిస్తారని వార్తలు వస్తున్నాయి. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా కనిపించనున్నారు. నవీన్ యెర్నేని, రవిశంకర్‌లు దీన్ని నిర్మిస్తున్నారు. 'మిస్టర్ బచ్చన్'తో భాగ్యశ్రీ హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే.



# తెలుగులో కన్నా మళయాలమే బెటర్

## సంయుక్త మీనన్

తెలుగు చిత్రసీమలోకి వచ్చిన కొంత కాలంలోనే విజయాలతో స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు సంయుక్త. ప్రస్తుతం తెలుగుతోపాటు మలయాళ భాషల్లో వరుస సినిమాలతో అలరించేందుకు సిద్ధమయ్యారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ టాలీవుడ్‌లో నటించాలంటే కష్టమన్నారు. 'మలయాళంతో పోలిస్తే తెలుగు సినిమాల్లో నటించాలంటే చాలా కష్టం. భాష రాకపోవడం ఒక కారణమైతే.. మేకప్ మరో కారణం. వినడానికి వింతగా ఉన్నా.. నా వరకు అది చాలా పెద్ద విషయం. మలయాళ సినిమాల్లో చేసేటప్పుడు మేకప్ వేసుకోవడం వెంటనే అయిపోతుంది. చాలా లైట్‌గా, సహజంగా వేస్తారు. యాక్టింగ్ చేసేటప్పుడు కూడా పూర్తి స్వేచ్ఛ ఉన్నట్లు అనిపిస్తుంది. కానీ, టాలీవుడ్‌లో స్వీయ జాగ్రత్తలు చాలా తీసుకోవాలి. తెరపై ఎలా కనిపిస్తామా.. అని ఎప్పుడూ చూసుకుంటూ ఉండాలి. ఎక్కువ మేకప్ వేస్తారు. షాట్ చేస్తున్నప్పుడు కూడా మేకప్‌ను చెక్ చేసుకోవాలి. ఇది సౌకర్యానికి పూర్తి విరుద్ధం. చర్మం, ముఖంపై ఏదో ఉన్నట్లు అనిపిస్తుంటుంది' అని చెప్పారు. ప్రస్తుతం ఆమె తెలుగులో నిఖిల్ 'స్వయంభూ'లో నటిస్తున్నారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో ఇది రానుంది. సోషియో ఫాంటసీ చిత్రంగా అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందుతోంది. దీనితో పాటు శర్వానంద్‌తోనూ ఓ చిత్రంలో నటిస్తున్నారు. తాజాగా బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా మూన్ష్‌న్ పిక్చర్స్ పతాకంపై రానున్న సినిమాలోనూ ఈమెను ఓకే చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనుల్లో ఉన్న ఈ సినిమా చిత్రీకరణ జూన్‌లో ప్రారంభం కానుంది.

# బాలీవుడ్ గుర్తించడం లేదన్న జ్యోతిక

తాజాగా 'శ్రీకాంత్' సినిమాతో ప్రేక్షకుల ముందుకువచ్చి ఆకట్టుకున్నారు జ్యోతిక. తెలుగు, తమిళ భాషల్లో వరుస చిత్రాల్లో నటించిన ఆమె బాలీవుడ్‌లో మాత్రం 27 ఏళ్ల తర్వాత నటించారు. 1997లో జ్యోతిక నటించిన హిందీ చిత్రం విడుదలైంది. మళ్లీ ఇన్నేళ్ల తర్వాత 'సైతాన్' అనే సినిమాతో ఈ ఏడాది బీటౌన్ ప్రేక్షకులను పలకరించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ లాంగ్ గ్యాప్ రావడానికి గల కారణాన్ని వివరించారు. 'తొలి చిత్రం ఫలితంపైనే మన కెరీర్ ఆధారపడి ఉంటుందని బలంగా నమ్ముతాను. నేను నటించిన మొదటి హిందీ సినిమా అనుకున్నంత స్థాయిలో ప్రేక్షకులను అలరించలేక పోయింది. దీంతో నాకు అక్కడ అవకాశాలు రాలేదు. దక్షిణాదిలో నేను నటించిన ఎన్నో సినిమాలు సూపర్ హిట్ అయ్యాయి. స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు పొందాను. అయినా.. బాలీవుడ్ నుంచి ఒక్క ఆఫర్ కూడా రాలేదు. ప్రేక్షకులు నన్ను దక్షిణాది నటిగానే గుర్తుంచుకున్నారు. అందుకే నాకూ బాలీవుడ్ చిత్రాల్లో నటించాలని ఆసక్తి లేదు' అని చెప్పారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, బొల్లాంట్ ఇండస్ట్రీస్ వ్యవస్థాపకుడు శ్రీకాంత్ బొల్లా జీవితం ఆధారంగా తెరకెక్కిన 'శ్రీకాంత్'లో జ్యోతిక టీచర్ పాత్రలో కనిపించారు. సూర్య హీరోగా తెరకెక్కనున్న ఓ సినిమాలో జ్యోతిక నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. 'బెంగుళూరు డేస్' ఫేమ్ అంజలి మేనన్ ఆ చిత్రానికి దర్శకత్వం వహించనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల జ్యోతిక దీనిగురించి మాట్లాడుతూ సరైన స్క్రిప్ట్ కోసం చర్చలు జరుపుతున్నామన్నారు. మంచి కథ ఉంటే సూర్యతో కచ్చితంగా కలిసి నటిస్తానని స్పష్టంచేశారు.



# అమరన్ అసురన్ మూవీలో సెల్ నంబర్

## నిర్మతకు విద్యార్థి లీగల్ నోటీసులు

అపరిచితుల నుండి ఫోన్‌కాల్స్ వస్తుండటంతో చెన్నైకి చెందిన వి.వి వాగీశన్ అనే ఇంజినీరింగ్ విద్యార్థి అమరన్ నిర్మాతలకు లీగల్ నోటీసులు పంపాడు. దీనిక్కారణం సినిమాలోని ఓ సీన్ కావడం గమనార్హం. ఇంతకీ విషయమేంటంటే అమరన్‌లో కొన్ని సెకన్ల పాటు సాగే సన్నివేశంలో సాయి పల్లవి తన ఫోన్ నంబర్ వ్రాసిన నలిగిన కాగితాన్ని విసురుతుంది. అయితే ఈ సీన్‌తోనే విద్యార్థికి కష్టాలు మొదల య్యాయి. ఆ ఫోన్ నంబర్‌లో ఒక అంకె స్పష్టంగా కనిపించకపోయినప్పటికీ.. ఆ నంబర్ మాత్రం సదరు విద్యార్థి ఫోన్ నంబర్‌గా సిల్వర్ స్క్రీన్‌పై కనిపిస్తుంది. దీంతో చాలా మంది సాయిపల్లవితో మాట్లాడొచ్చనే ప్రయత్నంలో ఆ నంబర్‌కు ఫోన్ చేశారు. అయితే రిపీటెడ్‌గా కాల్స్ వస్తుండటంతో వాగీశన్ తన ఫోన్‌ను మ్యూట్ చేశాడు. ఆ తర్వాత కొన్ని వాయిస్ మెసేజ్‌లు విన్న తర్వాత తన మొబైల్ నంబర్ అమరన్ స్క్రీన్‌పై చూపించినట్టు నిర్ధారణకు వచ్చాడు. ఫోన్ కాల్స్ తనకు తీరని కష్టాలు తెచ్చిపెట్టడమే కాకుండా మానసిక వేదనకు గురి చేస్తుండటంతో.. దీనికి పరిష్కారం చూపించాలని కోరుతూ వాగీశన్ డైరెక్టర్ రాజ్ కుమార్ పెరియస్వామి, హీరో శివకార్తికేయన్ సోషల్ మీడియాలో ట్యాగ్ చేశాడు. అయితే దీనిపై ఎలాంటి స్పందన లేకపోవడంతో తనకు రూ. 1 కోటి నష్టపరిహారంగా ఇవ్వాలని పరువు నష్టం దావా వేశాడు. తన ఆధార్, బ్యాంక్ కార్డ్స్‌తో ఇతర అకడమిక్ ఎ÷-లాట్‌ఫామ్స్‌తో ఫోన్ నంబర్ లింక్ అయి ఉన్న నేపథ్యంలో.. తన ఫోన్ నంబర్ మార్చబోనని వాగీశన్ చెబుతున్నాడు. మరి వాగీశన్ దావాపై అమరన్ టీం ఎలా స్పందిస్తుందో చూడాలి.



# పగ..ప్రతీకారం..కృష్ణమ్మ మూవీ

జయాపజయాలతో సంబంధం లేకుండా వైవిధ్యభరితమైన కథలతో ప్రేక్షకుల్ని అలరించే ప్రయత్నం చేస్తున్నారు సత్యదేవ్. కానీ, కొన్నాళ్లుగా ఆయన నుంచి వచ్చిన ఏ సినిమా హిట్టు మాట వినిపించలేకపోయింది. దీంతో ఈసారి విజయమే లక్ష్యంగా 'కృష్ణమ్మ'తో బాక్సాఫీస్ బరిలో అడుగు పెట్టారు. దీనికి ప్రముఖ దర్శకుడు కొరటాల శివ సమర్పకుడిగా వ్యవహరిస్తుండటం.. పాటలు, ప్రచార చిత్రాలు ఆకట్టుకునేలా ఉండటంతో ప్రేక్షకుల చూపు ఈ సినిమాపై పడింది. అనాథలైన భద్ర (సత్యదేవ్), శివ (కృష్ణ బూరుగుల), కోటి (లక్ష్మణ్ మీసాల) చిన్నప్పటి నుంచి ప్రాణ స్నేహితులు. చిన్నతనంలోనే జైలు జీవితం గడిపిన శివ బయటకొచ్చాక ప్రింటింగ్ ప్రెస్ పెట్టుకుని జీవనం సాగిస్తుంటాడు. భద్ర, కోటి మాత్రం గంజాయి స్మగ్లింగ్ చేసి పొట్ట నింపుకొంటుంటారు. వీళ్లంతా తమకంటూ ఓ కుటుంబం ఉండాలని ఆశ పడతారు. ఈ క్రమంలోనే మీనా తో శివ ప్రేమలో పడతాడు. ఆమె భద్రకు రాఖీ కట్టడంతో తనూ ఆమెను సొంత చెల్లిగా చూడటం మొదలు పెడతాడు. ఆ తర్వాత స్మగ్లింగ్ వంటి తప్పుడు పనులు మానేసి ఆటో నడుపుతూ సొంత కాళ్లపై నిలబడే ప్రయత్నం చేస్తాడు భద్ర. అయితే ఓసారి మీనా తల్లి ఆపరేషన్‌కు రూ. 2లక్షలు అవసరమైతే.. ఆ డబ్బు సంపాదించడం కోసం భద్ర, శివ, కోటి తప్పనిసరి పరిస్థితుల్లో గంజాయి స్మగ్లింగ్ చేయడానికి సిద్ధపడతారు. సరిగ్గా అప్పుడే వాళ్లు అనుకోకుండా ఓ యువతి హత్యాచారం కేసులోనూ ఇరుక్కుంటారు. మరి ఆ తర్వాత ఏమైంది? ఆ హత్యాచారానికి గురైన అమ్మాయి ఎవరు? ఈ కేసు ఏమిటన్నది తెలియకుండానే దాన్ని భద్ర, కోటి, శివ తమపై వేసుకోవడానికి కారణమేంటి? కేసు గురించి తెలిశాక ఈ ముగ్గురు ఏం చేశారు? శివని పెళ్లి చేసుకోవాలని ఎదురు చూస్తున్న మీనా ఏమైంది? అన్నది సినిమా చూసి తెలుసుకోవాలి. స్నేహంతో ముడిపడి ఉన్న ప్రతీకార కథ ఇది. బలమైన భావోద్వేగాలతో రా రస్టిక్ కోణంలో సాగుతుంది. అయితే ఈ అసలు కథలోకి ప్రేక్షకుల్ని తీసుకెళ్లడానికి దర్శకుడు చాలా సమయమే తీసుకున్నాడు. ఈ మధ్యలో హీరోకి ఓ చిన్న లవ్‌ట్రాక్ తగిలించే ప్రయత్నం చేశారు దర్శకుడు. కానీ, అదీ ఏమాత్రం మెప్పించదు. విరామానికి ముందు భద్ర తన మిత్రులతో కలిసి గంజాయి స్మగ్లింగ్‌కు సిద్ధమవడం.. దాన్ని తీసుకొచ్చే క్రమంలో పోలీసులకు దొరికిపోవడం.. అదే సమయంలో అనుకోకుండా ఓ హత్యాచారం కేసును తమపై వేసుకోవడంతో అసలు కథ మొదలవుతుంది. ఇక్కడి నుంచి ద్వితీయార్ధమంతా సీరియస్ టోన్‌లో సాగిపోతుంది. హత్యాచా రానికి గురైన యువతి ఎవరన్నది తెలిశాక భద్ర, కోటి, శివ పోలీసులపై తిరగబడే సన్నివేశాలు ఆసక్తిరేకెత్తిస్తాయి. పోలీసులు వాళ్లని చిత్రహింసలకు గురి చేసి బలవంతంగా ఆ కేసును ఒప్పించే సీక్వెన్స్ 'జైభీమ్', 'విచారణ' చిత్రాల్ని గుర్తు చేస్తుంది. భద్ర, కోటి జైలు నుంచి బయటకు వచ్చాక చేసే వరుస హత్యలు థ్రిల్లింగ్‌గా ఉంటాయి. ముగింపు ఊహలకు తగ్గట్లుగా ఉన్నా.. పతాక సన్నివేశాలు భావోద్వేగభరితంగా అనిపిస్తాయి.




Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com